మండలంలోని అమలాపురం శివారు పాటిమీద కాంద్రకోట నూకాలమ్మ పండగను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం పండుగ సందర్భంగా ఆలయ కమిటీ అమ్మవారిని పూలతో అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆయనతోపాటు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మణిరాజు, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, వైకాపా సీనియర్ నాయకులు శ్రీపతి రాజు, యువ నాయకుడు రోకల శ్రీను, సర్పంచ్ పెదపూడి శంకర్రావులతో పాటు పలువురు దర్శించుకున్న వారిలో ఉన్నారు. అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## సిపిఎం పోలవరం పోరుకేకకు ప్రజల నుండి అపూర్వ స్పందన

### - సాదరంగా స్వాగతించి విరాళాలు అందిస్తున్న చిరు వ్యాపారులు



వి.ఆర్.పురం, జూన్ 18, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్మాణంతో, నిరాశ్రులవుతున్న నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు నిర్లక్షం చేయటాన్ని నిరసిస్తూ, సిపిఎం 20వ తేది నుండి జూలై 5వ తేది వరకు నిర్వహించ తలపెట్టిన పోలవరం పోరుకేకకు అన్ని వర్గాల ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యాకర్తలు ప్రచారం నిర్వహిస్తూ విరాళాల సేకరణ చేశారు. విరాళాల సేకరణకు వెళ్ళిన పోరుకేక బృందానికి సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు సాదరంగా ఆహ్వానించి, తమ స్తోమతకు తగిన విరాళాలను అందించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబులు మాట్లాడారు. మహా పాదయాత్ర, పోరుయాత్రకు సహాయ సహకారాలు అందిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్ర 20న నెల్లిపాకలో ప్రారభమై 15 రోజులపాటు ముంపు ప్రాంతాల గుంటా 400 కిలోమీటర్ల మేర సాగి జూలై 5న విజయవాడ చేరనుందన్నారు. పోలవరం పోరుకేక, మహా పాదయాత్ర కు విరాళాలు అందించటమే కాకుండా, పాదయాత్రలోను ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రభుత్వాల మెడలు వంచెందుకు కదిలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గూటాల శ్రీనివాస్ రావు, పంకు సత్తిబాబు, నాళ్ళారపు ప్రకాష్ రావు, వీర్ల నాగేశ్వరరావు, ముంజపు చంద్రం, ముత్యాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు పురస్కారాలందిస్తాం

భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



తెలుకుల బంధువుల కుటుంబాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిస్తే మరిన్ని పురస్కారాలు అందిస్తామని విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్, అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు ఆదివారం తగరపువలసలో జిల్లా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండలాల వారీగా గుర్తించి జిల్లాస్థాయిలో పురస్కారాలను అందజేశారు పదో తరగతిలో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన తగరపువలస ప్రాంతానికి చెందిన మొల్లేటి నికిత ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన రైల్వే న్యూ కాలనీ ప్రాంతానికి చెందిన మట్ట ఫణిశ్రీని ఘనంగా సత్కరించి ఐదు వేల రూపాయల నగదుతోపాటు సాలువాను కప్పి మెమొంటోను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దాడి సత్యనారాయణ మాట్లాడారు. తెలుకుల కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తున్నామ న్నారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కల్లేపల్లి కూర్మనాథ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జనాభా గణనద్వారా అన్ని తెలుకులకుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్నిటి తాతారావు ప్రధాన కార్యదర్శి బోయిదాపు రామారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపిల్లి వెంకటరావు కోశాధికారి ఎన్నేటి సన్యాసిరావు దేవ తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీరవల్లి పెదబాబు జిల్లా సంఘం నాయకులు జామి అప్పలరాజు పిఎస్ఎన్ మూర్తి తెల్లహరిలు పాల్గొన్నారు.

## కోటవురట్ల ఎంఈఓ-2గా జోషి నియామకం



కోటవురట్ల, జూన్ 18, ప్రభాతవార్త

కోటవురట్ల విద్యాధికారి-2గా జోషి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం విశాఖలో జరిగిన జోషిని అధికారులు ఎంఈఓ-2గా నియమించారు. ఈయన ఇటీవల ఇదే మండలానికి చెందిన కే.వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్నారు. ఇటీవలే విశాఖ నుంచి బదిలీపై వెంకటాపురం వచ్చారు. ఎంఈఓ 2గా నియమితులైన జోషికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిత్య అన్నదానానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అన్నార్తులకు పలు సేవ కార్యక్రమాలు

పద్మనాభం, జూన్ 18, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఆర్.జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఐదు గ్రామపంచాయితీలో ఉన్న 84 మంది నిరుపేద కుటుంబాలకు ఆకలి తీర్చేందుకు చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 84 కుటుంబాల గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబానికి ఆహారం తినే ప్లేట్లతోపాటు స్వీట్లు పళ్ళు క్యారేజ్ బాక్సులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి జగదీష్ బాబు మాట్లాడుతూ అన్నార్తులకు ఆకలి తీర్చే అవకాశం భగవంతుడు కల్పించాలని అందుకు అనుగుణంగా నిధులు సమకూరాలని జగదీష్ బాబు ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేస్తున్న రెడ్డిపల్లి జగదీష్ బాబుకు సర్వదా కృతజ్ఞతలు అని పలువురు గ్రామ పెద్దలు ప్రజానీకం వారి హర్షాన్ని వ్యక్తం చేశారు. లబ్ధిదారుల్లో ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ చాలామందికి మాలో రెండు కాళ్లుపై నిలబడే స్థితి లేకపోయినాను తమను బంధుమిత్రులు పట్టించుకోకపోయినా జగదీష్ బాబు ఆదరించి ఆకలి తీరుస్తున్నారని అన్నం పెట్టినవారు కలకాలం చల్లగా ఉండాలని ఈ కార్యక్రమం మండలమంతా వ్యాపించాలని మాలాంటి వాళ్ళు ఎంతోమందికి సహాయ సహకారాలు అందించాలంటే రెడ్డిపల్లి జగదీష్ బాబు తప్ప ఎవరూ చేయలేరని ఈ సందర్భంగా తెలిపారు.

## 20 నుండి పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్ర : సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స

పాడేరు, జూన్18, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యపై మహాపాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పల నర్స పిలుపునిచ్చారు. పాడేరు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి.అప్పల నర్స మాట్లాడుతూ ఈ నెల 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం నుండి ప్రారంభమవుతుంది. వందలాది మందితో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు విలీన మండలాలను కలుపుతూ జరిగే ఈ యాత్ర ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుకునూరు మండలాల్లో ప్రవేశించి జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, జంగారెడ్డి గూడెం మండలాల మీదుగా ఏలూరు, హనుమాన్ జంక్షన్, గన్నవరంల మీదుగా విజయవాడ వరకు కొనసాగుతుంది. విజయవాడలో జూలై 4న మహాధర్నాతో ముగుస్తుంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించుటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపించడం లేదు. నిర్వాసితుల సమస్యలు తీవ్రంగాను, దయనీయంగాను ఉన్నాయి. గత సంవత్సరం వచ్చిన వరదలలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు మండలాలు, ఏలూరు జిల్లాలోని రెండు మండలాలు వంద రోజులపాటు వరదలో ఉన్నాయి. వేలాది కుటుంబాలు నిరాశ్రయుల్కై నానా అగచాట్లు పడ్డాయి. ప్రభుత్వం సహాయక చర్యలు చేయలేదు. కుటుంబానికి రు.2వేలు చొప్పున సహాయం తప్ప నిత్యావసర వస్తువులు, నష్టపరిహారం అందించలేదు. ఈ సంవత్సరం జూన్, జూలై ఆగస్టు నెలల్లో మరలా వరద వచ్చే ప్రమాదం ఉందని ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 చట్టం సమగ్రంగా అమలు జరిపి పరిహారం, పునరావాసం కల్పించాలని, వరద ప్రాంత మండలాలలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని, గతంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని, కాంటూరు లెక్కలను శాస్త్రీయంగా రూపొందించాలని తదితర కోర్కెల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ మహా పాదయాత్ర గురించి తమరి దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చొరవ చూపించాలని, సకాలంలో పరిష్కారం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.సి.ఎచ్ పడాల్, పాడేరు మండలం కార్యదర్శి ఎల్.సుందర్ రావు, ఎ.దారకుండా ఎంపిటిసి ఏ.బుజ్జి బాబుతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా అమలు చేసే వరకు గ్రామాలు ఖాళీ చేయించరాదని, పునరావాసం పూర్తయ్యే వరకూ ముంపు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధా విధిగా కొనసాగించాలని, 1986, 2022 నాటి వరద ముంపు ఆధారంగా ముంపు గ్రామాల రీసర్వే చేయాలని, పునరావాసం దశల వారీగా కాకుండా ఏక కాలంలో అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని మండలాన్ని యూనిట్‌గా తీసుకొని ఆర్ అండ్ ఆర్ పరిహారం అర్హులందరికీ ఇవ్వాలని ముంపు మండలాల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రతి ఎకరాకు 20 లక్షలు చెల్లించాలని ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా 10.50 లక్షల పరిహారం ఇవ్వాలి. జివో.నెం. 224 అమలుపర్చాలని గ్రామాలు ఖాళీ చేయించే నాటికి 18సం.లు పూర్తయిన యువతీ, యువకులు అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని పెండ్లి అయిన ఆడపిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలని, సర్వం కోల్పోతున్న ప్రతి నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ముంపు ప్రాంతాల ఉద్యోగులందరిని యధాతథంగా తరలించే ప్రాంతాల్లో కొనసాగించాలని నిర్వాసితుల కాలనీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, ముంపు మండలాల్లో మునిగిపోతున్న పాఠశాలలు, కళాశాలలను పునరావాస కాలనీల్లో నిర్మించేందుకు సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని నిర్వాసితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రతీ డివిజన్ కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా ఏబీవీపీ నూతన వివిధ బాగ్ (జోన్) కన్వీనర్‌లుగా నియామకం



పాడేరు, జూన్18, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) విశాఖ విభాగ్ కార్యాలయం ఎండాడలో జరిగిన విశాఖపట్నం విభాగ్ ముఖ్యమైన కార్యకర్తల సమీక్ష యోజన సమావేశంలో ముఖ్య అతిధిలుగా ఏబీవీపీ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి సుబ్బరాజు, ఏబీవీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్. పాత్రుడు పాల్గొని అల్లూరి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థి నాయకులకు నూతన భాగ్ కన్వీనర్ బాధ్యతలు ప్రకటించారు. అల్లూరి జిల్లాకు పాడేరు, అరకు, చింతపల్లి, భాగ్ కన్వీనర్‌లుగా పాంగి మోహన్ (పాడేరు జోన్) సిదరి వంశీ కృష్ణ (చింతపల్లి జోన్) కొర్ర రాంబాబు (అరకు జోన్) కన్వీనర్‌లుగా నూతన బాధ్యతలు ప్రకటించినట్టు ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఉన్న విద్య రంగ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తామని, ముఖ్యంగా పాఠశాలలో కళాశాలలో అధ్యాపక, ఉపాధ్యాయ కొరతపై పోరాటం చేస్తామని వారు తెలిపారు. వీరికి ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్‌బాబు, పూజారి ఉపేంద్ర, జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, పాడేరు నగర అధ్యక్షులు చింతసంజీవ్‌రావు, సత్తిబాబు, నాగార్జున ఏబీవీపీ నాయకులు అభినందించారు.

## యోగ దినోత్సవం విజయవంతం చేయాలి.. ప్రధాని మోదీ పిలుపు

### కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ కేంద్రం కొత్త పాడేరు శక్తి కేంద్రంలో నరేంద్రమోదీ మాన్‌కీ బాత్ (మనుసలో మాట) 102వ ఎపిసోడ్ కార్యక్రమం 280, 281వ బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు, దూరు గంగాధర్ ఆధ్వర్యంలో మోదీ మనసులో మాట చెప్పిన విషయాలు ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు సమక్షంలో 20 మంది కార్యకర్తలతో వీక్షించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ మోదీ ఏక భారత్-స్వస్థ భారత్, యువ సమ్మేళనం, ఈ నెల 21వ యోగ దినోత్సవం జయప్రదం చేసి మోదీ చెప్పినట్లు యాగ ప్రతి రోజు మన దినసరి కావాలని, అలవాటుగా అలమర్చుకోవాలని కోరడమైం దని తెలిపారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వర రావు, ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, పాడేరు మాజీ ఉప సర్పంచ్ కురుసా పెద్దమ్మి, పాడేరు మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సూర్యరావు, 280, 281వ బూతు అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు, దూరు గంగాధరం, చినమ్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో మెడికల్ క్యాంపు



భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 62వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో 102మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాధరావు, టిజె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కేఎస్ఎన్ మూర్తి, కె.చంద్ర శేఖర్, కేవి భానోజిరావు, కే.శ్రీనివాస రావు, ఫౌండేషన్ సభ్యులు, వి.లక్ష్మణరావు, ఎం.శంకర్, గంధ రాము, ఎస్.సాయి, దివ్య పాల్గొన్నారు.

## సమాజ సేవకు కేరాఫ్ అడ్రస్ వెంపాడ : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

విద్య, సామాజిక సేవలో అనునిత్యం మమేకమై సహకారం అందించడంలో వుయ్ కేర్ యు సంస్థ అధినేత వెంపాడ శ్రీనివాసరెడ్డి ఎప్పుడూ ముందుంటారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. వెంపాడ శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులకు హిందీ పరిచయ్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు హిందీ ప్రత్యేకంగా నేర్చుకోవాలన్న కుతూహలం ఉన్నా వారికున్న ఆర్థిక ఇబ్బందులు కారణంగా ముందుకు రాలేకపోతున్నారని అన్నారు. దేశంలో హిందీ ఆవశ్యకత ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రాంతీయ భాషాలు మాట్లాడే రాష్ట్రాల్లో కేవలం ఆ రాష్ట్ర భాషకే విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, దీనికారణంగా ఇతర రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలకు యువత దూరంగా ఉండటం జరుగుతుందని అన్నారు. ఇది గమనించి కెఎస్ఆర్ కృష్ణారావు మాస్టర్ భీమిలిలో ఆదర్శ్ హిందీ ప్రేమిమండలిని స్థాపించి విద్యార్థులకు ఫీజులు, పుస్తకాలు ఉచితంగా అందిస్తూ వివిధ రకాల పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నారని అన్నారు. నేటికి కొన్ని వేలమందికి హిందీలో ప్రావీణ్యం పొందేవిధంగా కృషి చేశారని అన్నారు. ఆ విధంగా కృష్ణారావు మాస్టర్ చేస్తున్న కృషికి ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు వారికి తోచిన సాయం చేస్తున్నారని అన్నారు. నేడు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీకి సహకరించిన వెంపాడ శ్రీనివాసరెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు అని గంటా నూకరాజు అన్నారు.

## బాధితులకు వైఎస్సార్ బీమా పథకం



భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, రేఖవాణిపాలెం గ్రామ పంచాయితీ నందు సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేఖవాణి పాలెం గ్రామ పంచాయితీ, రాయపాలెం గ్రామంలో ఆకాలంగా సహజ మరణం చెందిన సమ్మిడి గురుమూర్తి కుటుంబం వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా లక్ష రూపాయలు బీమా వర్తించగా తక్షణ సహాయం క్రింద రూ.10వేలు పంచాయితీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సర్పంచ్ చేతులు మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎం.మహేష్ వర్మ, వాలంటీర్ ఎం.నూకరత్నం పాల్గొన్నారు.

## టీం జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచార సభ్యులకు సన్మానం



భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

టీం జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నవరత్నాలు పథకాలు ప్రజల్లోకి ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ, వాట్సప్‌లో నిత్యం ప్రచారం చేస్తున్నందుకు ఆదివారం భీమిలి నియోజకవర్గంలో టాప్ ఫైవ్ మెంబెర్స్‌కి మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రగడ చంటి, కోరాడ అప్పలస్వామి నాయుడు, నడిగట్ల ఆనంద్, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, అవనాపు శ్రీనులను టీం జగనన్న సర్టిఫికేట్, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ టీమ్ జగనన్న ఆప్‌ను డౌన్లోడ్ చేసుకొని, జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నవరత్నాలు పథకాలను ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకు వెళ్లాలని, ఈ సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ అలాగే ప్రతి పక్షాల కుట్రలను బలంగా తిప్పి కొట్టాలని, మళ్లీ జగన్ అన్న ప్రజా ప్రభుత్వం రావడానికి నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చేయా లని పిలుపునిచ్చారు. భీమిలి నాయకులు, భీమిలి ఇంఛార్జి ముత్తంశెట్టి మహేశ్, జిల్లా యూత్ రీజనల్ కో-ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందిష్, దాట్ల పెదబాబు, గాడు వెంకటప్పడు, గాడు శ్రీను, ఎలమంచిలి సూర్యనారాయణ, బోని బంగారు నాయుడు, గాడు తాతినాయుడు, వార్డ్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాటితూరు ఆణిముత్యాలకు క్యాష్ అవార్డ్స్

భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



తాటితూరు పాఠశాలలో చదువుతూ 2023, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలల్లో ప్రథమ స్థానం కొణతాల గోపికశ్రీ 560 మార్కులు, ద్వితీయ స్థానం డీష్మ 510 మార్కులు, తృతీయ స్థానం పొట్నూరు శ్రీరామ్ 507 మార్కులు సాధించారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు తెలిపారు. వీరికి ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా తమ పాఠశాల పిల్లలు జగనన్న ఆణిముత్యాలు అవార్డుల్లో భాగంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.3వేలు, రూ.2వేలు, రూ.వేయి క్యాష్ అవార్డ్స్, మెడల్స్, సర్టిఫికెట్స్, పొందినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి టి.ఎస్.వి. ప్రసాదరావు మాట్లాడుతూ తమ పాఠశాల పిల్లలు జగనన్న ఆణిముత్యాలు అవార్డ్స్ పొందటం ఎంతో ఆనందంగా ఉందని ఇది భవిష్యత్ తరాలకు ఎంతో ప్రోత్సాకరంగా ఉంటుందని తెలిపారు. పాఠశాల తరపున అవార్డ్స్ పొందిన పిల్లలను సర్పంచ్ సిరిగుడి సంతోషి ఈశ్వరరావు, ఎంపీటీసీ ఉండబట్ల ఆదిలక్ష్మి, గ్రామ పెద్దలు ఉండబట్ల చిన్నా, దుంపల ప్రభాకర్, శ్యామ్, నాగమణి, చైర్మన్ సరగడ రవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను అభినందించారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జివిఎంసి 4వ వార్డు పరిధిలో కొత్తవలస గ్రామంలో జనసేన నాయకులు అక్కరమాని దివాకర్ సహకారంతో గ్రామానికి చెందిన మన్యాల పాపమ్మ, నల్ల సింహాచలం, చలపాకి వరహాలు కుటుంబాలకు నెలకి సరిపడా నిత్యావసర సరకులను అందచేయడం జరిగింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, సందీప్ పంచకర్ల చొరవతో ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి తృప్తి పొందుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు జనసేన నాయకులు బాలు, గురు మూర్తి, రామకృష్ణ, చంటి, రాజేష్, బంగార్రాజు, జనసైనికులు (కేవీఎల్ యూత్) పాల్గొన్నారు.

## ఆరిలోవ రోడ్డు విస్తరణకు పూర్తి అనుమతులు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూన్18, ప్రభాతవార్త



గొలుగొండ మండలం ఆరిలోవ అటవీ ప్రాంతంలో 3.40 కిలో మీటర్ల రోడ్డు వెడల్పుకు పూర్తి అనుమతులు వచ్చాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. 27.4.3 రూ.45 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌అండ్ శాఖకు బదిలీ చేసిందన్నారు. ప్రస్తుతం రోడ్డు వెడల్పుకు పూర్తి స్థాయి ఆర్డర్లు వచ్చాయన్నారు. ఆరిలోవ రోడ్డు అనుమతులకు సుమారు 30 నెలల సమయం పట్టిందన్నారు. 40సం.గా రాజకీయాల్లో ఉన్నానని చెప్పుకునే అయ్యన్నపాత్రుడు ఆర్లాండ్, అటవీ, పంచాయతీశాఖ మంత్రిగా ఉండి కూడా ఈ రోడ్డు విస్తరణ చేయలేకపోయారన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టినందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ నెల 22 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గడపగడపలో సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : విప్ ధర్మశ్రీ



చోడవరం, జూన్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం చోడవరం నియోజకవర్గం పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం చిట్టయ్య పాలెం, చిన్న మదిన గ్రామాలలో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరి న్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. గడప గడపలో సమస్యలు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. బుచ్చయ్యపేట జడ్పీటిసి దొండ రాంబాబు పార్టీ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

సోమవారం, 19 జూన్, 2023








# ఆంధ్రప్రదేశ్‌కు 4 జాతీయ అవార్డులు

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో అద్భుతాలు సృష్టిస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు వెల్లడించారు. జలసంరక్షణ నిర్వహణలో దేశంలో తృతీయ స్థానంలో నిలిచిందని ఉత్తమ స్కూల్ విభాగంలో చాగలమర్రి కేజీబీవీ 2వ స్థానంలో నిలిచిందని, పరిశ్రమల విభాగంలో తిరుపతిలోని సీసీఎల్‌కు 3వ స్థానం లభించిందని సంస్థల విభాగంలో ప్రత్యేక ప్రోత్సాహక అవార్డు లభించిందని అన్నారు.

**పాఠశాల విద్యలో స్మార్ట్ విప్లవం**

పాఠశాల విద్యలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ విప్లవం తీసుకొచ్చిందని విద్యార్థుల తలరాతలు మార్చడంలో మరో ముందడుగు వేసి 2డీ 3డీ డిజిటల్ చిత్రాలతో డిజిటల్ పాఠాలు భోదించే విధంగా చర్యలు చేపట్టిందని అన్నారు. ఈమేరకు స్మార్ట్ టీవీలు ప్లాట్ ప్యానెళ్లతో ఆధునిక మిగతా 11లో

# అభివృద్ధికి హద్దులు లేవు

- సత్వరమే మౌళిక సదుపాయాలు కల్పన

: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి


11లో

# లక్షలాది మందికి ఉపాధినిచ్చే నిర్మాణరంగాన్ని కాపాడుకోవాలి

## ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



11లో

# పేదల శ్రేయస్సు కోరే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అంటున్న ముత్తంశెట్టి

భీమిలి నియోజకవర్గం ఎన్‌జీజీ కాలనీ 1, సచివాలయం 56-కోడ్


11లో



# రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల ప్రజల మైత్రికి చిహ్నం

-భారత ప్రధాని అమెరికా అధికారి పర్యటన : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



ప్రపంచంలో ప్రజాతంత్ర పంథాలో పయనిస్తున్న రెండు అతిపెద్ద దేశాలు ఇండియా అమెరికా మైత్రి నేడు రోజురోజుకు బలపడుతోంది. ఈనెల 21-23 మధ్య జరిగే భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా అధికార పర్యటనకు విశేష ప్రాధాన్యం ఉంది అనేక చారిత్రక కారణాలు పరిస్థితుల వల్ల 1947 నుంచి 1990 ఆరంభం వరకూ భారత అమెరికా ప్రజల మధ్య సుహృద్భావ సంబంధాలు ఉన్నంతగా ఈరెండు దేశాల ప్రభుత్వాలు ఒకదానితో ఒకటి అంత దగ్గరగా లేవనే అభిప్రాయం నెలకొని ఉండేది అప్పటి రెండు అగ్రరాజ్యాల మధ్య కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధం ప్రభావం రెండు ప్రజాస్వామ్య దేశాల పాలకులపై ఉండేదని రాజకీయ నిపుణులు బెబుతారు. ప్రపంచీకరణ సమాచార సాంకేతిక (ఐటీ) విప్లవం ఆధునిక ప్రపంచాన్ని కుగ్రామొంగా మార్చే ప్రక్రియ మొదలైన 20వ శాతాబ్ధం చివరిలో మిగతా 11లో

# ఏళ్ళ తరబడి వాళ్ళ ఆధీనంలోనే...!

- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ప్రభుత్వ భూమి - సర్వే నెంబర్ 292లో క్రమబద్దీకరణ పేరిట మాయాజాలం - పేదల పేరుతో వాణిజ్య దుకాణాలకు పట్టాలు - అద్దెల రూపంలో రూ. లక్షలు సంపాదిస్తున్న అక్రమణదారులు - రైతుబజార్ ఆదాయానికి గండి కొడుతున్న వైనం - అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్న రెవెన్యూ అధికారుల జాడేది..? - భూ మాయాజాలంపై కలెక్టర్ దృష్టి సారించాల్సిందే


10లో

# సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు



11లో

# ఇఎంసిఎస్ ఉపకార వేతనాలు పంపిణీ

## వైస్ ప్రెసిడెంట్ ఐ.హెచ్.ఫరూఖీ


11లో



# మృగశిరలోనూ మంటలే

## నిప్పులు చెరుగుతున్న సూరీడు
## వడగాడ్పులతో జనం ఉక్కిరిబిక్కిరి


9లో

# మహిళలకు రక్షణ కల్పించండి

- గంజాయి మాఫియా నుంచి యువతకు కాపాడుకుందాం
- భూకబ్జాదారుల నుంచి సామాన్యుల భూములను కాపాడుకుందాం

విశాఖ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు


10లో

# రౌడీషీటర్లపై పీడీ యాక్ట్, నగర బహిష్కరణ ప్రతిపాదనలు

- ఎల్లవేళలా రౌడీషీటర్ల కదలికలపై దృష్టి పెట్టండి : విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ


10లో

# 20 నుంచి శ్రీజగన్నాథస్వామి వారి కళ్యాణం, రథయాత్ర మహోత్సవాలు



జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త

శ్రీజగన్నాథస్వామి వారి కళ్యాణం, రథయాత్ర మహోత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీ రాత్రి వరకు నిర్వహించే సందర్భంను పురస్కరించుకుని దీనికి సంబంధించిన వివరాలను తెలియచేసేందుకు టౌన్ కొత్తరోడ్డులో గల శ్రీజగన్నాథస్వామి ఆలయంలో 19వ తేదీ ఉదయం 9 గంటలకు విలేకరుల సమావేశంను నిర్వహిస్తున్నట్టు ఆలయ ఇఒ టి.ఆర్.రెడ్డి తెలిపారు.

# 24 వరకు ఒంటిపూట బడులు పొడిగింపు

## పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్

10లో

# రాంగ్ రూట్‌లో రైట్...రైట్...



నక్కపల్లి పారిశ్రామికం, జూన్ 18 (ప్రభాతవార్త)

జాతీయ రహదారి ప్రమాదాలతో రక్తసిక్తమవుతోంది. జాతీయరహదారి విస్తరణలో పలు లోపాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. జాతీరహదారిపై ముఖ్యమైన జంక్షన్‌లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రాంగ్‌రూట్ ప్రయాణాలతో నిండుప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాదాల్లో గాయపడినవాళ్లు నెలలతరబడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ జీవిత కాలం వికలాంగులుగా మిగిలిపోతున్నారు. ప్రమాదాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాధలవుతున్నారు. ముఖ్యంగా జాతీయరహదారిపై ప్రమాదాలకు నేషనల్ హైవే అథారిటీ వైఫల్యాలేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారిపై ముఖ్యమైన జంక్షన్‌లలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రిళ్లు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. జాతీయరహదారిని ఆనుకునిఉన్న గ్రామాల ప్రజలు రోడ్డుపైకి రావడానికి హడలెత్తుతున్నారు. ఈ గ్రామాల్లో సర్వీస్‌రోడ్లు లేకపోవడంతో వాహనచోదకులు, పాదచారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణించవలసివస్తోంది. ఇక ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద వాహనాల రద్దీ సమయంలో పోలీసుల కాపలాలేకపోవడంతో త్రుటిలో తప్పుతున్న ప్రమాదాలు కూడా ఎక్కువే. పాయకరావుపేట నుంచి యలమంచిలి వరకు జాతీయరహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనమిది.



**రాంగ్‌రూట్ ప్రమాదాలు ఎక్కువే...**

జాతీయరహదారిపై రాంగ్ రూట్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తక్కువ సమయంలో గమ్యం చేరుకోవడానికి వాహనచోదకులు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నారు. ద్విచక్రవాహనాలతోపాటు ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, కార్లు రాంగ్‌రూట్‌లోనే వెళ్తున్నాయి. ముఖ్యంగా జాతీయరహదారిని ఆనుకుని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేకపోవడంతో ఒక కారణంకాగా ఎన్‌హెచ్ఎఐ పలు జంక్షన్‌లలో ట్రాఫిక్‌ను పరిగణలోకి తీసుకోకుండా రోడ్డు మార్గాలను ఏర్పాటుచేయడమేనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నక్కపల్లి మండలంలో హెట్రోడ్రగ్ పరిశ్రమ జాతీయరహదారినుంచి రోడ్డు నిర్మించుకుంది. గతంలో నక్కపల్లి ఉప్మాక రోడ్డునుంచి హెట్రో డ్రగ్స్ పరిశ్రమకు వాహనాలు, సిబ్బంది రాకపోకలు జరిగేవి. ఈ రోడ్డు రద్దీగా ఉండడమే కాకుండా భారీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండడంతో ప్రత్యామ్నాయంగా హెట్రో డ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం సారిపల్లిపాలెం గ్రామం సమీపంలో పరిశ్రమకు రోడ్డును నిర్మించుకుంది. అయితే ఈ రోడ్డునుంచి పరిశ్రమకు వెళ్లాలంటే రాజమండ్రి, కాకినాడ, హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాలనుంచి వాహనాలు నక్కపల్లి తహశీల్దారు కార్యాలయంలో నుంచి హెట్రో డ్రగ్స్ రోడ్డు వరకు రాంగ్‌రూట్‌లో వెళ్తున్నాయి. వాస్తవానికి ఈ వాహనాలను హెట్రో డ్రగ్స్ రోడ్డుకు కిలోమీటరు దూరంలో ఉన్న పెట్రోల్ బంకువద్దకు వెళ్లి అక్కడనుంచి మళ్లీ వెనుకకు రావలసిఉంది. దీంతో వాహనచోదకులు రాంగ్‌రూట్‌అయినప్పటికీ నక్కపల్లి తహశీల్దారు కార్యాలయం నుంచి వాహనాలనుంచి రాంగ్‌రూట్‌లోకి మళ్లిస్తున్నారు. ఈ రోడ్డు ఇటీవల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో అప్పుడప్పుడు ట్రాఫిక్ పోలీసుల కాపలాఏర్పాటుచేస్తున్నారు. వాస్తవానికి హెట్రో డ్రగ్స్ పరిశ్రమ నుంచి జాతీయరహదారికి రోడ్డును నిర్మించిన యాజమాన్యం జాతీయరహదారిపై రెండు వైపులా వాహనాలు రాకపోకలకు ఏర్పాట్లు చేసుకోవలసివుంది. అటు యజమాన్యం, ఎన్‌హెచ్ఎఐ నిర్లక్ష్యంకారణంగా ఈ జంక్షన్ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఇరుకు మదుములు....**

జాతీయ రహదారిపై ఇరుకు మదుముల వద్ద ప్రమాదాలు పొంచివుంటున్నాయి. ఎస్‌రాయవరం మండలం, గెడ్డపాలెం నక్కపల్లి మండలం, ఉద్దండపురంలవద్ద ఇరుకుమదుములను వాహనాలు ఢీకొంటున్నాయి. వాస్తవానికి జాతీయరహదారి విస్తరణలో ఈ మదుములను పునర్మించవలసిఉంది. అయితే ఎన్‌హచ్ఎఐ మాత్రం అప్పటికే ఉన్న మదుములను విస్తరించకుండా యధాస్థితిలో ఉంచడంలో రోడ్డు వెడల్పుకంటే మదుము ప్రాంతంలో రోడ్డు తక్కువ వెడల్పు ఉంది. దీంతో జాతీయరహదారిపై అతివేగంతో వస్తున్న వస్తున్న వాహనాలు కుచించుకుపోయిన మదుములను ఢీకొంటున్నాయి. మదుముల వద్ద జరుగుతున్న ప్రమాదాలను ఎన్‌హెచ్ఎఐ సంస్థ ఏమాత్రం పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మదుముల డిజైన్ లోపం వల్లనే అధిక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఎన్‌హచ్ఎఐ అధికార యంత్రాంగం ఏళ్ల తరబడి చోద్యం చూస్తోంది. జాతీయరహదారి విస్తరణలో నిర్మించిన ఈ మదుములను వెడల్పు చేసినట్టయితే ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

**చీకట్లో ప్రమాదాలు...**

జాతీయరహదారిపై ముఖ్యమైన కూడళ్లవద్ద విద్యుత్ సౌకర్యంలేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జాతీయరహదాని ఆనుకుని గ్రామాల ప్రజలతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు జంక్షన్‌లవద్ద చీకటిగా ఉండడంతో రోడ్డు దాటే ప్రయత్నంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయరహదారిపై ముఖ్యమైన జంక్షన్‌లవద్ద విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్న ఆయా ప్రాంతాల ప్రజల విన్నపాలను ఎన్‌హెచ్ఎఐ ఏమాత్రం ఖాతరుచేయడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రిళ్లు బస్సుప్రయాణీలు, పలు పనులపై ఇతరప్రాంతాలకు వెళ్లే వాళ్లు జాతీయరహదారిపై వెలుతురు లేని జంక్షన్ వద్ద ఇబ్బందులు పడుతున్నారు.

**జంక్షన్‌ల వద్ద ప్రమాదాలు....**

జాతీయరహదారిపై ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఉదయం 7నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పాఠశాలలనుంచి పిల్లలు, పలు పరిశ్రమలనుంచి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగుల రాకపోకలు ఎక్కువగా ఉండడంతో రోడ్డు ఎక్కువ రద్దీగా ఉంటోంది. ఈ సమయంలో జంక్షన్‌లవద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనచోదకులు వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతుండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కనీసం ఈ సమయాల్లో ముఖ్యమైన కూడళ్ల వద్ద పోలీసులు కాపలా ఏర్పాటుచేసినట్టయితే ప్రమాదాలను కొంతవరకయినా నివారించవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇందూ ధర్మప్రచారం



నక్కపల్లి, జూన్ 18 ప్రభాతవార్త

ఆదివారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామంలో త్రైతసిద్ధాంతం ప్రభోదసేవాసమితి ఇందూజ్ఞానవేదిక రాజమండ్రి కమిటీ వారి ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంతం ఆదికర్త శ్రీశ్రీశ్రీఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులువారిన సంచలనాత్మక ఆధ్యాత్మిక గ్రంథాలు గొప్ప శక్తికలిగిన తెలిపారు. ఎందుకో కనువిప్పు కలిగించి యదార్థం తెలిపిని మనుషులను యోగులుగా తీర్చిదిద్దగలిగినట్లు తెలిపారు. గురువులచే భాష్యం వ్రాయబడిన త్రైతసిద్ధాంత భగవద్గీతలో ప్రతి శ్లోకమును వివరణ ఇంతవరకూ ఎవరూ ఇవ్వలేదనడం అతిశయోక్తి కాదన్నారు. నిజంగా ప్రతిమనిషి త్రైతసిద్ధాంత భగవద్గీత చదివి వాటన్నిను సార్థకం చేసుకోవాలని అన్నారు. అంతగొప్ప గ్రంథాలు అందించిన గురువర్యులకు ఏమి ఇచ్చినా మన రుణం తీరదన్నారు. సాంద్రసింధు వేదం సారాంశం దాత శ్రీశ్రీశ్రీఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైతగ్రంథాలను ప్రచారం చేసారు. జీవాత్మ ఆత్మ పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకోవడం వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మములన్నాయిన ప్రచారం జరుగుతుందన్నారు. అదే త్రైతసిద్ధాంతం యొక్క ముఖ్యోద్దేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రభోదసేవాసమితి ఇందూజ్ఞానవేదిక రాజమండ్రికమిటీ ఉపాధ్యక్షులు శంతారావు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ విశాఖ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం



నక్కపల్లి, జూన 18 ప్రభాతవార్త

యుటిఎఫ్ విశాఖ జిల్లా విస్తృత కార్యవర్గసమావేశం ఆదివారం అల్లూరిసీతారామరాజు భవనంలో నందు విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరినాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్రకార్యదర్శి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసే విధానాన్ని పాలకులు విడనాడాలని విద్యారంగాన్ని పరిరక్షించాలని జిఓ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి టిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ సిపిఎస్‌కి ప్రత్యామ్నాయం ఓపిఎస్ మాత్రమేనని దానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని 2023 బదిలీల్లో మైదాన ప్రాంతంలో పనిచేసే పోస్టులు రద్దుకావడం వలన ఏజెన్సీమారుమూల ప్రాంతాల్లో బదిలీ అయిన మహిళా ఉపాధ్యాయులు వరకైనా మైదాన ప్రాంతంలో బ్లాక్ చేసిన పోస్టులను ఓపెన్ చేసి పోస్టులను కేటాయించాలని సాంకేతిక సమస్యల వలన కానీ విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది తప్పిదం కారణంగా కానీ బదిలీ ఉత్తర్వులు పొందకుండా ఉన్నవారికి వారి ఎన్టైటిల్‌మెంట్ బదిలీ ఆధారంగా పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పూర్వజిల్లా ప్రధానకార్యదర్శి ప్రసాద్, తడాని అప్పారావు, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, సహాధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి కొండబాబు, జిల్లాకార్యదర్శులు సత్యనారాయణ, ఉప్పాడరాము, సామాజారులు, రియాజ్ అహ్మద్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పాయకరావుపేట రూరల్, జూన్ 18 ప్రభాతవార్త

18వ తేదీ ఆదివారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరచి ఉత్తమర్యాంకులు సాధించినట్లు శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ భానుమూర్తి తెలియచేసారు. సంస్థ విద్యార్థి ఎస్.సూర్యచరణ్ ఎస్సీ కేటగిరిలో 199వ ర్యాంక్, జనరల్ కేటగిరిలో ఎన్ అశోక్ 2366వ ర్యాంకు సాధించారని తెలిపారు. శ్రీప్రకాష్ సంస్థ కళాశాలనుండి ఎన్నడూ జేఈఈ అడ్వాన్స్‌డ్ స్పెషల్ కోచింగ్‌ద్వారా సంస్థ విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించారని తెలిపారు. ప్రతిభకనబరచిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం సిహెచ్ వికే నరసింహరావు, విద్యాసంస్థల సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

# ఇది ఆర్టీసీ కాంప్లెక్సుకాదు... బిచ్చగాళ్ళ కాంప్లెక్సు

**పేట ఆర్టీసి కాంప్లెక్సులో ప్రయాణికుల ఇబ్బందులు - బిచ్చగాళ్ళతో నిండిపోతున్న కాంప్లెక్సు - కూర్చునేందుకు చోటులేక ప్రయాణికుల అవస్థలు - రాత్రిఅయితే కాంప్లెక్సులో తాగుబోతుల హల్‌చల్**



పాయకరావుపేట, జూన్ 18 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ కాంప్లెక్సు బిచ్చగాళ్ళకు నిలయంగా మారింది. ఈ కాంప్లెక్సులో బిచ్చగాళ్ళు రాత్రి పగలూ తేడాలేకుండా కాంప్లెక్సులో ఉండిపోతున్నారు. ఉదయం సమయానికి బిక్షాటనకు వెళ్ళి మళ్ళీ మధ్యాహ్నం 11గంటల సమయానికల్లా కాంప్లెక్సుకు చేరుకుని అక్కడ కాంప్లెక్సులో ప్రయాణికుల సౌకర్యార్థం కట్టిన దిమ్మలమీద సేదతీర్చుకుంటున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయయానికి కొన్ని స్వచ్ఛందసంస్థలు వచ్చి బిచ్చగాళ్ళకు ఉచితంగా భోజనం పంపిణీ చేస్తున్నాయి. ఆ భోజనం బిచ్చగాళ్ళు అక్కడే తినేసి కాంప్లెక్సు ఆవరణలోనే తిన్న భోజనం ప్లేట్లు పడేసి కాంప్లెక్సును అపరిశుభ్రంగా తయారుచేస్తున్నారు.



కాంప్లెక్సు సగంకు పైగా బిచ్చగాళ్ళు ఆక్రమించుకుంటున్నారు. వెనకాలభాగం ఎండ తగలకుండా కాస్త చల్లగా ఉండటంతో ఆస్థలాన్ని ఎంచుకుని ఈ అక్కడ తిష్టవేస్తున్నారు. కొంతమంది బిచ్చగాళ్ళు హ్యాపీగా పడుకుంటున్నారు. మరికొంతమంది కూర్చుని కాంప్లెక్సులో రెస్టు తీసుకుంటున్నారు. డబ్బు ఖర్చుపెట్టి ప్రయాణంచేసే ప్రయాణికులు మాత్రం ముందుభాగంలో ఎండ తీవ్రంగా ఉండటంతో అక్కడ కూర్చోలేక వెను కూర్చుందామంటే బిచ్చగాళ్ళతో వెనుకభాగం ఖాళీలేక ప్రయాణికులు నానాఅవస్థలు పడుతున్నారు.



ఏఆర్టీసీకాంప్లెక్సులో లేని విధంగా ఇక్కడఆర్టీసి కాంప్లెక్సులో బిచ్చగాళ్ళు ఎక్కువైపోయారు. ఈ బిచ్చగాళ్ళు స్నానం చేయకపోవడం శుభ్రమైన దుస్తులు ధరించకపోవడం వల్ల కాంప్లెక్సు ఆవరణ అంతా భరింప శక్యంకాని విధంగా దుర్గందం వెదజల్లుతుంది. ఆర్టీసి కాంప్లెక్సులో ప్రయాణికులకు స్థలం లేక కూర్చో లేకపోవడం ఒక సమస్యఅయితే బిచ్చగాళ్ళనుండి వస్తున్న దుర్వాసన మరోసమస్యగా మారింది. మానవతాదృక్పదంతో ఆలోచిస్తే ఎవరూ పట్టించుకోకుండా వదిలేసిన ముదుసలివాళ్ళు మతిస్థిమితం లేనివాళ్లు కష్టపడలేక బిచ్చగాళ్ళలా మారిపోతారు. కొంతమంది కష్టపడిపనిచేసే ఓపిక ఉన్నప్పటికీ వాళ్ళు కష్టపడలేక బిచ్చగాళ్ళుగా అయిపోతున్నారు. మానవతా దృక్పదంతో ఆలోచిస్తే బిచ్చగాళ్ళమీద జాలిపుడుతోంది. కానీ జాలితో వీరిని ఇలాగ వదిలేస్తే అదే ఆర్టీసి కాంప్లెక్సులోనికి వచ్చే ప్రయాణికుల పరిస్థితి ఏంటి. ఈబిచ్చగాళ్ళ వల్ల జీవితాంతం ప్రయాణికులు కూర్చోనేందుకు చోటులేక ఇబ్బంది పడాల్సిందేనా. ఈవిషయాన్ని కూడా మానవతా దృక్పదంతో ప్రతిఒక్కరూ పరిగణలోనికి తీసుకోవాలికదా. ఒకరివల్ల మరొకరు ఇబ్బంది పడకూడదు. ఇక్కడ బిచ్చగాళ్ళ వల్ల ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. దీన్ని పరిగణలోనికి తీసుకుని బిచ్చగాళ్ళను కాంప్లెక్సునుండి తరిమికొట్టి వేరే ప్రాంతానికి వెళ్ళిపోవాలని ఆర్టీసి అధికారులు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరి ఆర్టీసి అధికారులు ఏదిశగా అడుగులు వేస్థారో వేచిచూద్దాం. ఇదిలా ఉండగా బిచ్చగాళ్ళలో కొంతమంది మద్యం, గంజాయి డ్రగ్సు సేవించి కాంప్లెక్సులో ఉంటున్నారు. ఇదేంటని అడిగితే అటువంటి వారిపై బిచ్చగాళ్ళు తిరగబడుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా రాత్రిసమయంలో ఆర్టీసీ బస్సులు తిరుగుతున్న సమయంలో కూడా కొంతమంది కాంప్లెక్సులో మద్యం సేవిస్తున్నారు. వీరికి కాంప్లెక్సులో ఉన్న పాన్‌షాపుయజమాని వాటర్ సోడాలను సప్లైచేస్తున్నట్లు తెలిసింది. మహిళా కండక్టర్లు ఈకాంప్లెక్సులో జరుగుతున్న తాగుడు తతంగం చూసి వీరికి వాటర్‌సప్లై చేస్తున్న పాన్‌షాపు యజమానిని చాలాసార్లు మందలించినట్లు తెలిసింది. పాన్‌షాపు యజమాని అతను ఉన్నంతసేపు మందుబాబులను బైటకు పొమ్మనకుండా వారికి కావలసిన వాటర్‌సప్లై చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసి కాంప్లెక్సులో ఉన్న రెండులైట్లలో కేవలం ఒక లైటు మాత్రమే వెలగడంతో వెలగని లైట్ క్రింద కూర్చుని రాత్రి సమయాలలో మందుబాబులు మద్యంసేవిస్తున్నట్లు పరిసరప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులకు సౌకర్యాలు అందించాల్సిన ఆర్టీసి అధికారులు పాయకరావుపేట ఆర్టీసి కాంప్లెక్సులో కూర్చునేందుకు కనీసం కుర్చీలు వేయలేదు సరికదా కూర్చోడానికి కట్టిన దిమ్మలపై బిచ్చగాళ్ళు కూర్చుని ప్రయాణికులకు చోటులేకుండా చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. తక్షణం ఆర్టీసి అధికారులు స్పందించి ఆర్టీసి కాంప్లెక్సులో సౌకర్యవంతంగా కూర్చునే అవకాశం కల్పించాలని అదేవిధంగా కాంప్లెక్సు ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే బారులు తీరారు. దీంతో భక్తులతో ఆలయం ప్రాంగణం అంతా కలకలాడింది. అమ్మవారిని దర్శించుకోవాడానికి వచ్చిన భక్తులకు వియ్యపు అప్పలరాజు కుటుంబ సభ్యులు వరలక్ష్మి, పద్మావతి, సురేష్, అరుణ, మహేష్, లలిత వర్షిట్, వందన పూర్ణిమా, చినతల్లి ఆటో సర్వీస్ వారు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, సభ్యులు కొట్టగుల్లి రామారావు, ప్రసాదకమిటీ అధ్యక్షులు ఉప్పలవెంకటరత్నం, అన్నదాన ట్రస్ట్ ప్రతినిధులు శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బొద్దు ముకుందరావు, సిద్ధినాతి కొండలరావు, దోమాదుల నరేష్, సత్యవరపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



# దివిటీదీపాలు.. లేకుంటే 'చీకటి' బతుకులు

**కనీససౌకర్యాలకు నోచుకోని 'సల్దిగెడ్డ' గిరిజనులు**



కొయ్యూరు, జూన్ 18, ప్రభాతవార్త

చేతిలో సెల్, ఇంట్లో కంప్యూటర్‌తో అంతా కంప్యూటర్‌యుగం, ఇంటర్‌నెట్‌మయం' అటువంటి ఈ రోజుల్లో కూడా కనీసం విద్యుత్‌సౌకర్యానికి నోచుకోక, దివిటీదీపాల వెలుగులో కాలంవెల్లదీస్తున్న సల్దిగెడ్డగిరిజనుల చీకటిబతుకులు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యంవేయక తప్పదు. మండలంలోని అతిమారుమూల బూదరాళ్ల పంచాయితీ, సల్దిగెడ్డ గ్రామానికి ఇప్పటికి సరైన రోడ్డుసదుపాయంలేదు. వీరంతా బాహ్యప్రపంచానికి రాకపోకలు సాగించడానికి కాలినడకపైనే ఆధారపడకతప్పదు. అత్యవసరసమయాల్లో గ్రామగిరిజనులంతా రోగులను, గర్భిణీలను ఆసుపత్రులకు తరలించడానికి డోలీమోతలపైనే ఆధారపడుతూ ఉంటారు. ఇదిలా ఉండగా కనీసం గ్రామానికి విద్యుత్‌సౌకర్యం కూడా లేక, అలాగని మార్కెట్‌లో కిరోసిన్ దొరకక వీరంతా రాత్రిపూట దివిటిదీపాలపైనే ఆధారపడి కాలంవెల్లదీస్తున్నారు. గ్రామంలోని విద్యార్థులు రాత్రి సమయాల్లో చదువుకోవాలంటే దివిటిదీపాలు లేక, టార్చ్‌లైట్లపై ఆధారపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు ఎన్నికలసమయాల్లో వస్తూ వరాలు కురిపిస్తూ, అటుపై కానరారంటూ గ్రామస్థులు వాపోతున్నారు. ప్రస్తుత సర్పంచ్, ఎంపిటిసిలవలన తమకు ఒరిగిందేమీలేదని ఆరోపిస్తున్నారు. జిల్లాకలెక్టర్, ఐటిడిఏపిఒ స్థాయి అధికారులు తమ గ్రామాన్ని సందర్శించి తమ చీకటిబతుకులను స్వయంగా చూడాలని, అప్పుడైనా తమ గ్రామానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు వస్తాయేమో? నంటూ సల్దిగెడ్డ గిరిజనులు ఆవేదన చెందుతున్నారు.

# అనకాపల్లి యోగా లైఫ్ సెంటర్లో ఆసనాల పోటీలు



కశింకోట, జూన్ 18 ప్రభాతవార్త

ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగాడేను పురస్కరించుకొని అనకాపల్లి యోగా లైఫ్ సెంటర్లో నియోజకవర్గస్థాయి అన్ని వర్గాల వయసు గల వారికి యోగాసనాల పోటీలు నిర్వహించారు. కర్ణం బాబురావు ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ప్రముఖ ఎముకుల వైద్య నిపుణులు డి.సింహాచలం నాయుడు, ప్రముఖ యోగులు ఎన్.శ్వామినాయుడు హాజరయ్యారు. వీరు యోగా యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే యోగా సరైన మార్గమని సూచించారు. ఈ సంధర్భంగా యోగాసనాల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు టి.మణికంఠ, కరణం రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి.2 యంఇఓగా సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, జూన్ 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాధికారి..2గా రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపికయ్యారు. వెబ్ ఆప్షన్‌లో భాగంగా ఆదివారం కాకినాడలో జరిగిన కౌన్సిలింగ్‌లో ఈఎంపిక జరిగింది. లాగరాయి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల రాజవొమ్మంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను తీసుకుని రోజులు వ్యవధిలోనే యంఇఓ.2 ఎంపిక కావడం జరిగింది. 19 తేదీన యంఇఓ.2 భాధ్యతలను తీసుకోనున్నట్లు తెలిసింది. మండలానికి మొదటి యంఇఓగా కె.తాతబ్బాయిదొర, యంఇఓ.2 సూరయ్యరెడ్డి కొనసాగనున్నారు.

# జగనన్న ఆణిముత్యాలు.. రావణాపల్లి 'ఆశ్రమ'విద్యార్థినులు

**జిల్లా కలెక్టర్, ఐటిడిఎపిఓ, ఎంపి, ఎమ్మెల్యేల సమక్షంలో అవార్డులు**

కొయ్యూరు, జూన్ 18, ప్రభాతవార్త





ఎంతో కృషి, పట్టుదలతో విద్యాభ్యాసంచేసి పదోతరగతి పరీక్షల్లో ఉత్తమమార్కులు సాధించి ఉన్నఊరికి, కన్నతల్లిదండ్రులకు మాత్రమేకాక, విద్యాభ్యాసంచేసిన పాఠశాలకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచిపేరు తీసుకువచ్చి ఆ విద్యార్థినులు ఆణిముత్యాలుగా నిలిచారు. పాడేరులో జరిగిన జిల్లాస్థాయి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో జిల్లాస్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థాయి అవార్డులను కూడా మండలంలోని రావణాపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు గాందివ్య (ప్రథమ-548), లోచలదీపిక (ద్వితీయ-537), బురిటి ఉమా (తృతీయ-536) సాధించారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన గాందివ్య కు రూ.50వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన లోచలదీపిక కు రూ.30వేలు, తృతీయస్థానంలో నిలిచిన బురిటి ఉమాకు రూ.15వేలు చొప్పున నగదు బహుమతులతోపాటు అవార్డులను, జ్ఞాపికలను జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటిడిఎపిఒ అభిషేక్, అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే శెట్టిపాల్గుణ తదితర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతులమీదుగా విద్యార్థినులు అందుకున్నారు. అలాగే పాఠశాలస్థాయిలో గాందివ్య రూ.3వేలు, లోచలదీపిక రూ.2వేలు, బురిటిఉమా రూ.1వేలు చొప్పున నగదుబహుమతిలు అందుకున్నారు. ఒకే పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జిల్లాస్థాయిలో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను కైవసం చేసుకోవడంతో రావణాపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మృధుభాషిణి, ఇతర ఉపాధ్యాయులను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# గడప గడపకు ఆదరణ సంతృప్తిగా సాగింది

**అరిల్లోవ రోడ్డుకు తొలగిన అడ్డంకులు.. పార్టీలకు అతీతంగా సంక్షేమం,అభివృద్ధి**

**ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు గెలుపునకు కృషిచేయాలి.. ముగింపు సభలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్**



గొలుగొండ జూన్ 18, ప్రభాతవార్త

మండలంలో ఏడాదిగా నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంకు ప్రజల అందించిన అదరణ సంతృప్తిగా సాగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. కార్యక్రమం ముగింపు సమావేశం పాతమల్లంపేట పంచాయితీ ద్వారకానగరంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మందుగా ద్వారకానగరంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలు వేసి ఎమ్మెల్యే గణేష్ నివాళులు అర్పించి అనతరం ప్రజలకు కలిసారు. అక్కడ నుండి ర్యాలీగా ముగింపు సమావేశం వద్దకు చేరుకోని ప్రశంగించారు. బైకు ర్యాలీలో కాలుకు గాయం అయినప్పటికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇంతటి అదరణతో విజయవతంగా పూర్తిచేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాలు ఏన్ని కుట్రలు చేసినా 2024లో వై ఎస్ అర్ సి పి అధికాంలోకి రావడం ఖాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షమం, అబివృద్ధికి ప్రజలు అవదిస్తున్న అదరణ తనకు శ్రీరామరక్ష అని అన్నారు.



గడప గడపకులో ప్రతీ పల్లెలో అందించిన హారతులు, చిరునవ్వులు తనకు ఏంతో సంతోషాన్ని ఇచ్చాయన్నారు. అరిల్లోవ రోడ్డు వచ్చే గరువారం నుండి అదునీకరణ పలనులు ప్రారంభిస్లున్నట్లు ప్రకటించారు. రెండున్నర సంవత్సరాలుగా మండల ప్రజల అకాంక్షను నెరవేర్చేందకు తాను పడ్డా కష్టంకు ఫలితం రోడ్డు పనులు ప్రారంభమే అన్నారు. ప్రతి పక్షంలో ఉన్న మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితంలో చేయలేని పనులు తమ ప్రభుత్వంలో నాల్గు ఏళ్ళ కాలంలో చేసి చూపించామని అన్నారు. అన్ని అడ్డంకులు సృష్టిస్తు, ప్రతీ విషయాన్ని కోర్టుకి ఏక్కిస్తు వస్తున్న ప్రతి పక్షాలకు వచ్చే ఏన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. రాభోయే కాలం ఉన్నికల కాలంగా పరిగణించి ప్రతీ ఒక్క కార్యకర్త జగన్‌ను మరలా మఖ్యమంత్రిని చేసేలా పాటు పడాలన్నారు. నేటితోనే గెలుపు లక్ష్యంగా పనిచేయాలని నాయుకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పార్టీలకు అతీతంగా పధకాలు అందిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహన రెడ్డిదే అన్నారు. ఈ ఒక్క నినాదంతో ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వంకు మద్దత్తుగా నిలచేలా తెలియ జెప్పాలన్నారు. అనతరం జెడ్పిటీసి గిరిబాబు మాట్లాడుతూ మండంలో ఏగ్రామం వెళ్లినా సంక్షేమం అభివృద్ధి కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తాయన్నారు. ముగింపు సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన సత్కారంలో వైసిపి సర్పంచ్, ఎంపిటీసి, జెడ్పిటీసి, ఎంపిపి, వైస్ ఎం పి పి లను వివిద పదవుల్లో ఉన్న నాయుకులను కండువాలు, మెమెంటోలతో ఎమ్మెల్యే చేతులు మీదిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కర నాయుడు, జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, యిశంశెట్టి రామకృష్ణ, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ బొందల రాజు, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్య నారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనివాస రావు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, మఖ్య నాయుకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ట్రాన్స్‌జెండర్‌ను కొట్టి అసభ్యంగా ప్రవర్తించిన నలుగురు యువకులు

**కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు**



ఆరిలోవ, జూన్ 18, ప్రభాతవార్త

ట్రాన్స్ జెండర్ పై దాడికి దిగిన నలుగురు యువకులపై ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఆరిలోవ సీఐ సోమశేఖర్ తెలిపిన వివరాలు మేరకు ఈ నెల 9వ తేదిన సికెండ్ షో సినిమా చూసి వస్తూ హనుమంతవాక నుంచి పైనాపిల్‌కాలనీకి వెళ్తున్న ట్రాన్స్ జెండర్ పై అదే ఆటో లో వెళ్తున్న నలుగురు యువకులు కొట్టి అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై ఫిర్యాధి అందుకున్న ఆరిలోవ పోలీసులు సీసీ ఫుటేజి ఆధారంగా యువకుల్ని గుర్తించి కేసు నమోదు చేసి ధర్యాప్తు నిర్వహిస్తున్నామని సీ.ఐ. సోమశేఖర్ తెలిపారు. ప్రతి యువకులు సమాజం పట్ల బాధ్యతతో మెలగాలనిలేదంటే కఠిన చర్యల తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# 20న ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం

**లక్షలాదిగా పాల్గొననున్న భక్తులు - యంత్ర నిర్మితమైన 37 అడుగుల రథగోపురం**



జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త

జగన్నాథ రథాయాత్ర మహోత్సవాన్ని సంప్రదాయ పూరిజగన్నాథ రథయాత్ర పద్ధతితన పవిత్ర ఆషాఢ శుక్లద్వితీయ తిథి పర్వదినాన అనగా జూన్ 20వ తేదీ మంగళవారం విశాఖపట్నం నగరంలో వరుసగా 16వ సారి అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నామని ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీలు తెలిపారు. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా శ్రీశ్రీశ్రీ జగన్నాథ బలదేవ, సుభద్రాదేవిలు వేరువేరుగా మూడు రథాల్లో ఒకేసారి ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. వేరొక చిన్నరథంపై ఇస్కాన్ సంస్థాపకాచార్యులైన శ్రీలప్రభుపాదులవారి విగ్రహమూర్తి ఏర్పాటు చేశారు. ఈ రథయాత్ర అలంకరణ కోసం ఒడిశాలోని పిప్పిలి నుండిప్రత్యేక అలంకరణకోసం ఒడిసాలోని పిప్పిలి నుండి ప్రత్యేక అలంకరణ సామాగ్రి తీసుకురావడం జరిగింది. ఈ రథయాత్రలో ఉపయోగించే రథాలు ప్రతే ్యకంగా యంత్రినిర్మితమైన 37 అడుగుల రథగోపురాన్ని కలిగి ఉన్నాయి. ఎక్కడాలేని విధంగా రథగోపురం ఎత్తును ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా తగ్గించుకోవచ్చు, పెంచుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ రథాయాత్ర జూన్ 20వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పాతజైలు రోడ్డుప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎదురుగా గల పార్కింగ్ ఏరియా ఉండి బయలుదేరి ఎల్ఐసి భవనం, డాబాగార్డెన్స్, జగదాంబ కూడలి చేరుకుని అక్కడి నుంచి వాల్తేరు మెయిన్ రోడ్డు మీదుగా సిరిపురం వద్ద గల గురజాడ కళాక్షేత్రం వద్దరాత్రి 7 గంటలకు ముగుస్తుందన్నారు. దారి పొడవునా భక్తులందరికి కాజా, పులిమోర ప్రసాదవితరణ ఏర్పాటు చేశామని తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థులు ఈ దివ్య ఉత్సవంలో జగన్నాథునికిసేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి వర్యులు గుడివాడ అమర్‌నాథ్, ఎంపి ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్, మేయర్ గొలగాని హరివెంకటకుమారిప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 170 పట్టణాల్లో ఈ రథాయత్ర మహోత్సవం జరుగుతుందన్నారు.

## అతి కిరాతకంగా హత్య చేయబడిన ఉప్పాల అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి సత్వర న్యాయం చేయాలి




విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

కాన్వెంట్ కూడలిలో గల జిల్లా గౌడ సంఘం ఆఫీస్‌లో ఉత్తరాంధ్ర జిల్లా గౌడ్ సంఘ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల గౌడ్ సంఘం కన్వీనర్ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ కామన వెంకట సుబ్బారావు గౌడ్ కార్పొషన్ డైరెక్టర్ విజయ నగరం జిల్లా మన్యం జిల్లా, ఉత్తరాంధ్ర గౌడ్ మహిళా కోఆర్డినేటర్, యరకల భవాని గౌడ్, ఉత్తరాంధ్ర జిల్లా గౌరవ అధ్యక్షులు మార్గాన రామారావు గౌడ్ వీరి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం, రాజోలులో ఉప్పాల అమర్నాథ్‌గౌడ్ పై జరిగిన అతి కిరాతకంగా దాడి చేసిన పెట్రోలు పోసి కాల్చి చంపిన దోషులపై కటిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబానికి అన్ని విధాలా తగు న్యాయం చేయవలసిందిగా సీఎంకి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేయుచున్నాం. ఈ సమావేశంలో ఏకుల మధు గౌడ్ మార్గాన చినబాబు, దీవి సుందరరావు, గౌడ్ జర్రిపోతుల ప్రసాద్‌గౌడ్ మేరువు గణేష్‌గౌడ్ నిచ్చెన కోళ్ల వెంకటరావు గౌడ్ అత్తిలి రామచంద్ర ప్రసాద్ గౌడ్ నార్గాన రామకృష్ణ గౌడ్ వగైరా గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంగ్ల మాధ్యమ బోధన విధానంపై శిక్షణా తరగతుల ముగింపు



విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

నూతన జాతీయ విద్యా విధానంలో భాగాంగా ఏపీ కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నోడల్ రిసోర్స్ సెంటర్ అయినా డాక్టర్ వి ఎస్ కృష్ణ కాళశాల సంయక్త ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు కృష్ణ కళాశాలలో ఆరు రోజుల నుంచి జరుగుతున్న ఆంగ్ల మాధ్యమ బోధన విధానంపై శిక్షణా తరగతులు శనివారంతో ముగిస్తాయి ఈకార్యక్రమం ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ నేటీ పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఆంగ్లం తప్పనిసరి అయిందని విద్యార్థులలో ఆంగ్ల మాధ్యమ ప్రాముఖ్యతను తెలియజేసి ఆంగ్లంపై పట్టు సాధించేలా అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులకు ఆంగ్ల మాధ్యమ బోధన విధానము సమాచార నైపుణ్యాలు ఎఫెక్టివ్ లర్నింగ్ ఆధునిక సాంకేతిక విద్యా విధానంపై శిక్షణ తరగతులు లిజనింగ్ స్కిల్స్ ఒకబులరీ ప్రొఫిషియన్స్ మొదలగు వివిధ అంశాలపై తరగతులను నిర్వహించారు ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, నోటల్ రిసోర్సె సెంటర్ కోఆర్డినేటర్ డా. పిశ్రీవాణి, ఐ క్యూఏసి కోఆర్డినేటర్ డా.రవిబాబు, అకాడమి కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, మాస్టర ట్రైనర్స్ గుడిపాటి శ్రీనివాసరావు, నికిత, త్రివేణి పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయం నిర్మాణం చేయాలంటూ వినతి



గాజువాక, జూన్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. పెదగంట్యాడ గ్రంధాలయం పై పాత పడిపోయి ఉన్న భవనాన్ని పూర్తిగా తొలగించి కొత్త భవనాన్ని ఫౌండేషన్, కాలమ్స్ నిర్మించాలని గ్రంధాలయం చైర్మన్ 9 లక్షలు రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ నిధులు వినియోగించి కొత్త భవనాన్ని నిర్మాణం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంధాలయ నిర్మాణానికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి సత్యారావు, ములకపల్లి వెంకటేశ్, పిట్టారెడ్డి, కాకినాడ పెంటారావు, పెద్దిరెడ్డి, గెదెల మధుసూధన్‌రెడ్డి, గొందేశి నాగిరెడ్డి, గొందేశి కొంచరెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై టీడీపీ నాయకుల నిరసన



గాజువాక, జూన్ 17, ప్రభాతవార్త

ఇటీవల సుమారు నెల రోజులుగా ప్రజలు అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని అలాగే లోఓల్టేజ్ సమస్యల వలన తమ తమ విలువైన వస్తువులు పాడైపోయి ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని ఎన్ని సార్లు విన్నవించుకున్నా విద్యుత్ అధికారులు ఏదో ఒక సాకుతో తాత్సారం చేస్తున్నారని దీని పై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే మండల పరిధిలోని యువకులు, మహిళలతో విద్యుత్ కార్యాలయాలను ముట్టడించవలసి వస్తుందని విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. ఆదివారం పెదగంట్యాడ సబ్‌స్టేషన్ దగ్గర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి హెచ్చరిక జారీ చేశారు. సమస్యను ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు గోక్యాడ ముత్యాలు, నమ్మి అప్పారావు, దొమ్మెటి పెరుమాళ్, పెద్దాడ సోమునాయుడు, టేకేటి పెంటయ్య, శ్రీమునిరి శ్రీనివాస్‌రావు, ఎంఎన్ రాజు, మొల్లి రమణబాబు, బొంగు రాజు, పాము తాతారావు, ఉరుకూటి వెంకటరావు, అండిబోయిన రాము నాయుడు, బస అప్పలరెడ్డి, పెంటయ్య, ఈశ్వరరావు, అప్పారావు, పులి సురేష్‌రెడ్డి, రాజు, మురళీ, ఏళ్లంకి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మృగశిరలోనూ మంటలే

### నిప్పులు చెరుగుతున్న సూరీడు -వడగాడ్పులతో జనం ఉక్కిరిబిక్కిరి



నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

రోహిణీ కార్తెకు మించి మృగశిరలో ఎండలు మండిపోతున్నాయి. సూరీడు నిప్పులు కురిపి చేస్తున్నాడు. రికార్డు స్థాయిలో గడచిన పది రోజుల నుంచి



ఉష్ణోగ్రతలు నమోదవుతున్నయి. గత ఐదేళ్లలో ఎప్పుడూ లేని విధంగా వడగాడ్పులు వీస్తున్నాడు. అదివారంకూడా నక్కపల్లి మండలంలో 41 డిగ్రీల... ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రం 6 గంటల వరకూ ఎండతీవ్రత, వడగాడ్పులు వీచడంతో బయటకు రావడానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. మండల కేంద్రమైన నక్కపల్లి సహా పలు గ్రామాల్లో ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా కన్పిస్తూ కర్ఫ్యూ వాతావరణాన్ని తలపింపజేస్తున్నాయి. ప్రతీ రోజూ సాయంత్రమయ్యేసరికి వరుణుడు కరుణ కోసం ఆశగా ఎదురుచూసిన వారికి నిరాశే ఎదురవుతుంది.

## జగన్నాథ రథోత్సవం గోడపత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే



అగనంపూడి, జూన్ 18, ప్రభాతవార్త

అగనంపూడిలో కొలువై ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారి రథోత్సవ మహోత్సవం ఈనెల 20వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా గాజువాక శాసనసభ్యులు తిప్పలగ నాగిరెడ్డి శ్రీ జగన్నాథ స్వామివారి గోడపత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ జెర్రిపోతుల సోమనాయుడు, ధర్మకర్తలు గెద్దాడ సత్యవతి, వంతల దేవరాజు, పుచ్చ పైడితల్లి, గల్లాశ్రీనిబాబు, బోడెం సన్యాసమ్మ, ఆలయ ఇఒ జగన్నాథరావు, వైసిపి సీనియర్ నాయకుడు గురుమోహన్, మామిడిశ్రీను,గెద్దాడుసత్యనారాయణ మూర్తి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర భంగా గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి శ్రీజగన్నాథస్వామి వారిగోడపత్రికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జెర్రిపోతుల సోమనాయుడు, ధర్మకర్తలు గెద్దాడ సత్యవతి, వంతల దేవరాజు, పుచ్చ పైడితల్లి, గళ్ళాశ్రీనిబాబు, బోడెంసన్యాసమ్మ, ఆలయ ఇఒ జగన్నాథరావు, వైసిపి సీనియర్ నాయకులు గురుమోహన్, మామిడి శ్రీను, గెద్దాడు సత్యానారాయణమూర్తి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యావత్‌మంది పురజనులు రథయాత్ర కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## లంక భూముల్లో అక్రమ మట్టితవ్వకాలు ఆపాలని ధర్నా




జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త

మట్టిముసుగులో చించినాడ ఎస్సీలపై జగన్‌సర్కార్ యుద్ధం అని, దళితుల సాగులో ఉన్న లంక భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు ఆపాలని-కేసులు ఎత్తివేయాలని విదసం ఐక్యవేదిక ఎపిస్టేట్ కౌన్సిల్ నాయకులు డా.ఈతలపాక సుజాత, బూసి వెంకటరావులు డిమాండ్ చేసారు. సాగులో ఉన్న లంక భూముల్లో అక్రమ మట్టితవ్వకాలు ఆపాలని, లంక భూములకు తక్షణమే 'డి' పట్టాలు మంజూరు చేయాలని ఏర్పాటు చేసిన ధర్నాకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు విదసం నాయకులు, లంక దళితుల సాగు భూముల లబ్దిదారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులు, జెండాలు పట్టుకుని భారీ ర్యాలీని నిర్వహించారు.

## జగన్నాథ రథయాత్ర వార్షికోత్సవాల్లో బాలలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

### ఎపిఎస్సీఆర్‌పిసి మెంబర్ సీతారాం



జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త

జగన్నాథ రథాయాత్ర వార్షికోత్సవాల్లో బాలలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్‌సిఆర్‌సి) సభ్యుడు డా.గొండు సీతారాం పేర్కొన్నారు. ఆదివారం టర్నర్ చౌల్ట్రీ దేవదాయ శాఖ కార్యాలయ ఆవరణలో దేవదాయ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ లైన్ 1098, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జగన్నాథస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారిరాజగోపాల్‌రెడ్డి నుంచి ఉత్సవాలకు సంబంధించిన పలు విషయాలను చర్చించారు.గత ఏడాది జరిగన ఉత్సవాల్లో ఎంత మంది బాలలు ఈ యాత్రా దినాల్లో దర్శనాలు చేసుకున్నారు. అధికారిక లెక్కలు ఏమైనా కల్గి ఉన్నారా; ఈ ఏడాది బాలలు సుమారు ఎంత మంది దర్శించుకునే అవకాశం ఉంటుందని, వైద్య, ఆరోగ్య శాఖాధికారుల సహాయంతో ఎటువంటి ప్రాథమిక వైద్య సదుపాయాలు కల్పనలో ఉమ్మడిగా ప్రనాళికలు కల్గి ఉన్నారు. వైద్య కిట్లు, పారా మెడికల్ సిబ్బంది, చిన్నపిల్లల వైద్యులను ఏర్పాటు చేస్తున్నారా అడిగి తెల్సుకున్నారు. ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీఒ) సేవల వినియోగానికి పిలుపునిచ్చారా, స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే దివ్యాంగ బాలలకు ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ట్రైకిళ్ళుతో పాటు ప్రత్యేక దర్శన లైన్లు ఏరా ్పట్లుచేస్తున్నారా, చంటిపిల్లల తల్లులకు స్పష్టంగా అవగాహన కలిగేలా బోర్డులు ఏర్పాటు చేసి పాలు పట్టేందుకు ప్రత్యేక కేబిన్లు, వేడిపాలు, బిస్కెట్లు, పంపిణి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారా తదితర అంశాలపై ఇఒ రాజగోపాలరెడ్డితో చర్చించారు. డా.సీతారాం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తిచేయాలని సూచించారు.బాలల హక్కులను పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి అధికారి సిబ్బందిప ఉందన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ డేవిడ్‌రాజులు మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో దేవాదాయ శాఖ సమన్వయంతో తమ సిబ్బంది నిర్విరామ బాలల సేవలు అందిస్తామన్నారు. ఇఒ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో సుమారు 1.5 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, 15 నుంచి ఇరవైవేల మంది బాలలు హాజరయ్యే అవకాశాలున్నాయని అన్నారు. ఈ సమావేశంలో సమీక్షలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చైల్డ్‌డెవలప్‌మెంట్ ప్రోజెక్టు అధికారి రమణకుమారి, వార్డు వైసిపి నాయకుడు మాసిపోగురాజు, దేవస్థానప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు, వివిధ వార్డుల సచివాలయాల కార్యదర్శులు, వైద్య, ఆరోగ్యశాఖ, దేవదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం

### ఏఏఐఎంఎన్ఐ అధ్యక్షుడు చందోలా పిలుపు

### ఈనెల 15, 16 తేదీల్లో జాతీయ కార్యవర్గ సమావేశాలు

### ఏపీలో మీడియా అణచివేతపై ప్రస్తావించిన కోయిలాడ పరశురాం




గాజువాక, జూన్ 17, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోసం ప్రజల హక్కులను కాపాడడం కోసం జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ అవినీతి అక్రమాలపై వార్తలను నిర్భయంగా వెలుగెత్తి చాటే పత్రికా స్వేచ్ఛను హరించే ప్రభుత్వాలు తీరు గర్హనీయమని అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కె.డి.చందోలా విమర్శించారు. తమ హక్కులను పరిరక్షించుకునే బాధ్యత జర్నలిస్ట్ పైనే ఉందని ఆయన అన్నారు. ప్రత్యక్ష ప్రజా పోరాటాలతో ప్రభుత్వాల నిరంకుశ విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలలో మీడియాపై ప్రభుత్వాల తీరు తెన్నులపై చర్చ జరిగింది. ఏపీలో మీడియా అణిచివేతపై కొయిలాడ పరశురాం ప్రస్తావించారు. కార్యక్రమంలో కొండలరావు, మల్లి కమల్‌కుమార్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15రోజుల్లోగా ఫింఛన్లు పునరుద్దరించకుంటే మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటినిముట్టడిస్తాం

### -ఫించన్లపై మంత్రి అమర్నాథ్‌కు సెల్ఫి చాలెంజ్ విసిరిన 'మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్

అనకాపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



తనను ఓట్లువేసి గెలిపించిన అనకాపల్లి నియోజకవర్గ పేదలకు 3 వేల ఫింఛన్లను తొలగించి మంత్రి గుడివాడ అమర్నాథ్ కానుకగా ఇచ్చారని మాజీ శాశనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్య నారాయణ ఆరోపించారు. 3 వేల కుటుంబాల ఆకలికేకలు మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు కనిపించడం లేదని అన్నారు. ప్యాకేజిలపై ఉన్న శ్రద్ధ పేదల సంక్షేమంపై లేదని ఎద్దేవా చేసారు. 15 రోజుల్లోగా తొలగించిన ఫింఛన్లును పునరుద్దరించకుంటే మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటినిముట్టడిస్తామని హెచ్చరించారు. ఈరోజు అనకాపల్లి పట్టనం, నెయ్యిల వీధిలో పింఛన్లను తొలగించినవారిపై సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టిడిపి హయాంలో 13 వేల ఉండి 30 వేల ఫింఛన్లను ఇచ్చామని ఇప్పుడు వైకాపా ప్రభుత్వం ఒక్క అనకాపల్లి పట్టణంలోనే 950 మంది పేదల పింఛన్లను కక్షకట్టి తీసివేసారని ఆరోపించారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలపై మంత్రి గుడివాడ కక్షకట్టారని , అందుకే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. నెలకు 3 వేలు పింఛను ఇస్తామని చెప్పి రాష్ట్రంలోని ప్రజలను జగన్‌మోహన్ రెడ్డి మోసం చేస్తే ఏకంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ పేదల పింఛన్లు తొలగించేస్తున్నారన్నారు. అనకాపల్లి నియోజకవ్గంలో 3 వేల పింఛన్లనుతొలగిస్తే ఒక్క అనకాపల్లి పట్టనంలోనే 950 ఫింఛన్లను తీసేసారని అన్నారు. 2014 నుండి టిడిపిహయాంలో ఫింఛన్లను 250 రూపాయల నుండి రెండువేల రూపాయలు చేశామని, 13 వేల పింఛన్లను 30 వేలు చేసిన ఘనత నాఆచంద్రబాబునాయుడిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళసురేంద్ర, అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస్‌ఎంకె జోగినాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పొలరపూ త్రినాథ్, రాష్ట్రమహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, శ్రీకాకుళపు గణపతి, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని అతిఘోరంగా కాల్చేసిన వ్యక్తిని ఉరితీయాలి

జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త



రాష్ట్రంలో జరుగు తున్న అనేక హింసలు, హత్యలు, దోపిడీలు జరుగు తున్నాయని, అంతేకాకుండా అతి కిరాతకంగా వైఎస్సార్ నాయకుడిని నిలదీసి అడిగిన పదోక్లాసు బాలుడిని చంపిన దుర్మార్గుడిని పబ్లిక్‌గా ఉరితీయాలని భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ వ్యవస్థాపకుడు చింతాడ సూర్యం తెలిపారు.భారత్ సమాజ్ డెవలప్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఒక ్ౖరెస్‌మిల్లర్ ఒక సెక్యూరిటీగార్డు ఆపి మీ బిల్స్ చూపించమని కోరగా లారీ ఆపకుండా వెళ్ళిపోయిన లారీని బైకు పై వెళ్లి లారీని ఆపితే ఆపకుండా తొక్కించి చంపి వెళ్ళిపోయిన లారీ డ్రైవర్‌ని దానివెనుక ఉన్నవారిని గుర్తించి వెంటనే అరెస్టుచేసి డ్రైవర్‌ని వారి వెనుక ఉన్నవారిని కూడా ఉరితీయాలని డిమాండ్ చేసారు. అప్పుడు దుర్మార్గులకు బుద్ధి వస్తుందన్నారు.ప్రభుత్వం ఇటువంటి విషయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించాలని విజ్ఞప్తిచేసారు. ఆంధ్రరాష్ట్రంలో అనేక హత్యలు, మానభంగాలు, దళితుల హత్యలు జరుగుతున్నాయని గుర్తుచేసారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో భారత్ సమాజ్‌డెవలప్ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాంప్రదాయ కళలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

### ప్రముఖ నృత్య కళాకారిణి బాలకొండలరావు

జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త




సాంప్రదాయ కళలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రముఖ నృత్యకళాకారిణి ఎ.బి.బాలకొండలరావు పేర్కొన్నారు. ఆదివారం డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నాట్యపరిమళ మ్యూజికల్ డాన్స్ అకాడమి ఆధ్వర్యంలో సంగీతం, నృత్యంపై కార్యసాల నిర్వహించి నైపుణ్య శిక్షణలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందచేసారు. ముందుగా ప్రముఖ నృత్యకళాకారిణి ఎ.బి.బాలకొండలరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సాంప్రదాయ కళలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ మాట్లాడుతూ భారతీయ సనాతన సాంప్రదాయంలో భాగమైన కళలను ప్రోత్సహించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మాజీ శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ వంకాయల సన్యాసిరాజు మాట్లాడుతూ సంస్థ ద్వారా కళా రంగానికి సేవలు అందిస్తున్న కె.లిపికారెడ్డి, డాక్టర్ వై.బాలగణేష్‌లను అభినందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చెన్నా తిరుమలరావు, పి.శశిలతకృష్ణ పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాల, జ్ఞాపికలను అందచేసారు. ఈ కార్యక్రమంలో కె.లిపికారెడ్డి, డాక్టర్ వై.బాలగణేష్, కె.సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కళాభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తూర్పు ప్రాంతం విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

విశాఖ పట్టణం జిల్లాలో నివసిస్తున్న ప్రజలందరికీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపినీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ విశాఖ సవినయముగా తెలియ జేయునది ఏమనగా! కొంత మంది విద్యుత్ వినియోగ దారుల మొబైల్స్ కు రాత్రి వేళలో చెల్లించమని విద్యుత్ సరఫరాల నిలిపి వేస్తామని బ్యాంక్ ఖాతా నుంచి మరియు వేరు వేరు లింకులో బిల్లు చెల్లించమని బిలుల చెల్లించక పోతే ఫ్యూప్ తీసేస్తారని తప్పుడు సమాచారాలు వస్తున్నాయి. అలాంటి వదంతులు నమ్మొద్దు అని విద్యుత్ శాఖ తెలియ పరుస్తుంది విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పుడు సాయంత్రం 5 గంటలు తరువాత నుంచి ఉదయం 8గంటలు తెలియ పరుస్తుంది విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పుడు సాయంత్రం 5గంటలు తరువాత నుంచి ఉదయం 8గంటలు మద్యలో బిల్లు చెల్లించమని కారణముగా వినియోగ దారులకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయరు. రాత్రి వేళలో బిల్లు చెల్లించమని ఆడగరు. బిల్లులు చెల్లించుట కొరకు గూగుల్ పే స్టోర్ లో ఈస్ట్రన్ పావర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని మరియు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపిఈస్ట్రన్ పావర్.కమ్ వెబ్‌సైట్ ద్వారా పేబిల్ అనే ఆప్షన్ ద్వారా ఆనైన్‌లో బిల్లు చెల్లించగలరు వినియోగ దారులకు తమ యొక్క విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించుటకు మా సంస్థ (ఏపిఈపి డిసిఎల్) అనేక విధానాలను అందుబాటులోనికి తీసుకొని వచ్చింది. బిహెచ్‌ఐఎమ్ యాప్, 2. పేటిఎం 3.ఫోన్‌పే 4.గూగుల్ పే, 5.నెఫ్ట్ ఆర్‌టీజీఎస్, 6 టీఏ వాలెట్, 7. బిల్ డిస్క్, 8.పే యు వెబ్ మా సంస్థ సిబ్బంది (ఏపిఈపిడిసిఎల్) సాయంత్రం 5గంటలు తరువాత నుంచి ఉదయం 8గంటలు మధ్యలో బిల్లు చెల్లించని కారణంగా వినియోగ దారుల విద్యుత్ బిల్లులను చెల్లుంపులకై ఎవరికి ఎవరి బ్యాంక్ ఖాతా వివరములను పంపించదు మా సంస్థ సిబ్బంది, (ఏపిఈపిడిసిఎల్) విద్యుత్ బిల్లులను చెల్లుంపులకై ఎవరకి ఏ విధమైన చెల్లింపుల లింకు పంపిచదు మా సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఎల్లప్పుడు తమ విద్యుత్ బిల్లులను పైన తెలిపిన యాప్స్ ద్వారా మాత్రమే చెల్లించమని చెబుతుంది పర్యవేక్షక ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ ఎపి ఇ పి డి సి యల్ ఒక ప్రకటనలో తెలిపారు.



## జనసేన పోరాట ఫలితంగానే ఆరిలోవ అటవీ ప్రాంత రోడ్డు నిర్మాణంకు అనుమతులు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర



నర్సీపట్నం, జూన్18, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం ఆరిలోవ అటవీ ప్రాంత రోడ్డు నిర్మాణంకు అనుమతులు రావడానికి జనసేన పార్టీ పోరాట ఫలితమేనని.. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. అదిలోవ రోడ్డు నిర్మాణానికి అనుమతుల కోసం అనాడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరణ నిరాహారదీక్ష చేయడంతోనే ఆర్అండ్‌బి నుంచి అటవీశాఖకు రూ.46లక్షలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే. నర్సీపట్నం నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను గాలికొది లేశారన్నారు. ముఖ్యంగా నాతవరం తాండవ రోడ్డుకు మరమ్మత్తులు చేయించలేకపోయారన్నారు. ఆగ్నోక్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. నాతవరం మండలంలో మూడు వెటర్నరీ ఆసుపత్రులు ఉంటే ఒక్క డాక్టర్ కూడా లేని పరిస్థితి ఉందన్నారు. డాక్టర్లు లేకుండానే ఆసుపత్రిని ప్రారం భించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో చెత్త ట్రాక్టర్లకు డీజిల్ ఇవ్వలేని పరిస్థితి ఉంద న్నారు. విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నారే కానీ నియోజకవర్గ అభివృద్ధిపై లేదన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకుల చేత ప్రతిపక్షాలపై బూతులు తిట్టించడం, ఆ బూతు పురాణాలను ఎమ్మెల్యే స్వయంగా తన ఫేస్ బుక్ ద్వారా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో నర్సీపట్నం అల్లర్లు సృష్టించేందుకు ఎమ్మెల్యే ఇటువంటి చేష్టలకు పూనుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ నెల రోజులుగా అంధకారం నెలకొందన్నారు. 2014లో స్ట్రీట్ లైట్ల కోసం ఇఇఎస్ఎల్ కంపెనీతో ఏడు సంవత్సరాలు అగ్రిమెంట్లు జరిగిందని, ఆ అగ్రిమెంట్ ఇప్పుడు. పూర్తయిందన్నారు. అగ్రిమెంట్ పూర్తయి ఎనిమిది నెలలు కావస్తున్నా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నర్సీపట్నం మున్సిపాలిటీ అంధకారంలో నెలకొందన్నారు. బలిఘట్టం పంచాయితీగా ఉన్నప్పుడు నలుగురు ఎలక్ట్రియన్లు ఉండేవారని, ప్రస్తుతం మున్సిపాలిటీలో కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు. అధికారులు ముందస్తు ప్రణాళిక లేదని విమర్శించారు. ఇంటింటికి కుళాయి అని చెప్పి రోడ్లను తవ్వి పైపులైన్లు వేశారని, ఒక నెల రోజులుగా ఆ పనులు, ఆ పనికి సంబంధించిన వారు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు అవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు తట్టా బుట్టా సర్దుకొని వెళ్లిపోయారన్నారు. దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ అని చెబుతున్నారని, అసమర్థత గల అధికారులకు రోడ్డు వైండింగ్ పనులు అప్పగిస్తే రానున్న రోజుల్లో నర్సీపట్నం శ్మశానం అయ్యే ప్రమాదం ఉదర ఎమ్మెల్యే ఈ విషయాలను పక్కదోవ పట్టేందుకు ప్రతిపక్షాలపై బూతులు తిట్టిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విధులు తెలియకుండా ప్రజలను మభ్య పెట్టి ప్రజలు ఛీ అనే పరిస్థితి. తెచ్చుకుంటున్నారన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీ చేశారా అని ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 2వ వార్డు ఇన్‌చార్జ్ మెండం శివ, 13వ వార్డు ఇన్‌చార్జ్ గూడెపు తాతబాబు, డాక్టర్ నారాయణరావు, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండల నాయకులు పాల్గొన్నారు.

## మహాజన సంపర్క అభియాన్ బహిరంగ సభకు తరలిన బిజెపి నాయకులు



నర్సీపట్నం, జూన్18, ప్రభాతవార్త

అనకాపల్లిలో జరిగే మహాజన సంపర్క అభియాన్ భారీ బహిరంగ సభకు నాతవరం మండల ఇన్‌చార్జి తమరాన ఎర్రన్నాయుడు, మండల అధ్యక్షుడు లాలం వెంకట రమణారావు ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గ సంయోజిక్ అడిగర్ల సతీష్ పర్యవేక్షణలో నాయకులు భారీగా తరలివెళ్లారు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి త్రినాద్, బుల్లిదొర, చింతకాయల చిట్టిబాబు, వేముల సూర్యనారాయణమూర్తి, చుక్కల రాంబాబు, గంగాధర్ కార్యకర్యలు పాల్గొన్నారు.



## గుర్తుకొస్తున్నాయి..

### డొంకరాయిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

మోతుగూడెం, జూన్18, ప్రభాతవార్త

గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్‌లో 50వ వసంతంలో ఆత్మీయకలయికలో ఆనాటి పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న చదువులమ్మ బడిలో శుక్రవారం కలిశారు. ఒకరినొకరు చూసుకుంటూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివరాల్లో కెళితే నాటి తూర్పుగోదావరి జిల్లా నేడు అల్లూరి సీతారామరాజు జిల్లాగా మారిన వై.రామవరం మండలం బొడ్డగండి గ్రామ పంచాయితీ పరిధిలో వున్న డొంకరాయి గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 1972-73లో పదవతరగతి చదివిన పాస్ అవుట్ అయిన మొట్టమొదటి బ్యాచ్ వీరే కావటం గమనార్హం! నేటికి 50వసంతాలు పూర్తిచేసుకోవటం అక్కడక్కడా వున్న నాటి బాల్యమిత్రులలో కొందరు ఈ చదువులమ్మ బడికి చేరి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ వెడుకను ఘనంగా నిర్వహించటం వారందరి మదిలో మధురస్మృతిగా మిగిల్చింది. ఈ సందర్భంగా పిల్లి.నాగప్రసాదు వైజాగ్ (స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టర్) మాట్లాడుతూ ఆనాటి డొంకరాయి నేడు ఎంతో మార్పు చెందినదని ప్రాజెక్టు నిర్మాణా ప్రారంభ దశలో ఇక్కడ కెనాలు డ్యామ్ ప్రాజెక్టు పనులతో వేలకొలది ప్రజలు కార్మికులతో కళకళ లాడుతూ వుండేదన్నారు. ఈ దట్టమైన అడవి ప్రాంతంలో పనులు జరుగుతుండేవని ఇక్కడ పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేక చాలా ఇబ్బందుల పడేవాళ్లమని ప్రైమరీ స్కూల్ చదువులు అనంతరంపై చదువులకు సీలేరు మెయిల్ బస్సులో ప్రతిరోజు 40 మంది విద్యార్థులం వెళ్లి రావడం చాల ఇబ్బందికరంగా వుండేదన్నారు. హైస్కూల్ లేకపోవడం వలన ఆరోతరగతి కొంత కాలం సీలేరు వెళ్లి చదుకుని వచ్చే వాళ్లమన్నారు. నాటి ఇంజనీర్లు మా బాధలను అర్థం చేసుకుని ఆరోవ తరగతి క్లాసులను డొంకరాయిలో ఏర్పాటు చేశారు. అలాగే ఏడు ఎనిమిది తొమ్మిది పదవతరగతి కూడా ఆ విధంగానే సీలేరు వెళ్లి సగం రోజులు చదిన తరువాత మాకు డొంకరాయిలో చదుకునేలా తరగతులను ఏర్పాటు చేశారు. మా 40 మంది బ్యాచ్‌తోనే అంచెలంచెలుగా తరగతులను పెంచుకుంటూ వచ్చారన్నారన్నారు. ఆ విధంగా మాతోనే అక్కడ సంపూర్ణంగా చదువుకునేలా జిల్లా పరిషత్ హైస్కూల్ చదువులు అందేలా ఏర్పాటు జరిగేలా శ్రీకారం చుట్టుటకు మార్గదర్శకులం అవటం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నాటి గురువులు కాలం చేశారు. ఒకరిద్దరు ఇంకా వున్నా ఎక్కడున్నారో తెలియని పరిస్థితి 40 మంది స్టూడెంట్స్‌లో ప్రస్తుతం ఎనిమిది మంది మాత్రమే వచ్చామని అందులో ప్రధానంగా బి.రవింద్రనాథ్ (సిబిఐ డిల్లి) పి.సతీష్ కుమార్ ఓ.ఎన్.జి.సి (జి.ఎం) ఎన్.శివప్రసాద్ (యూనియన్ బ్యాంక్ ఏ.జి.ఎం) ఏ.ఆర్.వి.కొండలరావు (ఎ.పి.ఇపిడిసిఎల్ జే.ఏఓ) ఎస్.కే షనాఉల్లా (చార్టెడ్ ఎకౌంటెంట్) అజ్జిత్ (ఎన్.ఆర్.ఐ) (ఎన్.ఎ.జి.ఏ.కాంట్రాక్టర్) ఇలా అందరం కలసి ప్రస్తుతం ఆ స్కూల్లో చదువులు చెప్పుచున్న గురువులకు సన్మానించుకోవటం జరిగిందని ప్రతిభగల విద్యార్థులకు తమవంతు సహాయంగా మోటివేషన్ పుస్తకాలను అందించటం జరిగిందన్నారు. కొందరు కాలం చేశారని మరికొందరు ఎక్కడెక్కడ వున్నరో వారు అడ్రసుల కోసం మా ప్రయత్నం చేస్తున్నమని వారన్నారు. నాటి చదువులు మమ్మిల్ని సిబిఐ జాయింట్ డైరెక్టర్ లీగల్ ఎడ్వజర్‌గా యూనియన్ బ్యాంక్ ఏజియంగా కాంట్రాక్టర్లగా పోలీసు అధికారులుగా ఉన్నత ఉద్యోగాలు పొంది సేవలు చేది నేడు పదవి విరమణ పొంది ఈ ఆనందక్షణాలను విక్షించామన్నారు. ఇంకా వెంకటేశ్వరరావు రాజాబాబు సత్తిబాబు వసుంధర నిస్సార్ ఫాతిమా పుష్పా శ్యామ్ సుందర్ మణి, సీతామహలక్ష్మి బృందా లలితా జార్జి విశ్వనాథ్ రెడ్డి త్రిమూర్తులు ఇంకా అనేక మంది అనాటి ఆ మిత్రులతో ఆడిపాడిన జ్ఞాపకాలెన్నో మా మదిన గుర్తుకొస్తున్నాయని తిరిగి మరలా అంతా కలిసే క్షణాలకోసం వీక్షిస్తున్నామని తెలిపారు.

## 20 నుంచి జగన్నాథ స్వామి రథోత్సవాలు



మాడుగుల, జూన్ 18, ప్రభాతవార్త

ఆషాడమాసం ప్రారంభం కావడంతో ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా మాడుగులలో శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈనెల 20 నుంచి 29వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 20వ తేదీ ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి రథయాత్ర పురవీధుల్లో నిర్వహించి ఇంద్రద్యుమనం వద్ద కొలువుంచుతారు. పది రోజులపాటు రోజుకు అవతారంతో స్వామివారు దశావతారాలతో భక్తులకు దర్శనమిస్తారు. తిరిగి 29వ తేదీ సాయంత్రం యధా ప్రకారం రథయాత్రలో గుడికి చేరుకుంటారు. కాబట్టి ప్రజలంతా స్వామివారి రథోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరుతుంది.

## చోరీ కేసులో ముద్దాయిలు అరెస్టు

చోడవరం, జూన్ 18, ప్రభాతవార్త



ఈనెల ఎనిమిదో తేదీన చోడవరం బాలాజి నగర్‌లో స్పందన స్ఫూర్తి కంపెనీలో సుమారు ఆరు లక్షల యాభై వేల రూపాయలను చోరీ చేసిన ముద్దాయిలను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. అనంతగిరి మండలం తుమ్మల వలసకి చెందిన దొండపర్తి నాని అనే వ్యక్తి సదరు కంపెనీలో పనిచేస్తూ చోరీకి ముందు రోజు ఏడో తేదీన సెలవులో వెళ్లి, అతని ప్లాన్ ప్రకారం అతని స్నేహితుడు అయిన దేవరపల్లికి చెందిన ములకలపల్లి వంశీ కృష్ణ సహాయంతో చోరీ చేసినట్టు తమ విచారణలో తేలడంతో వారిని చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు చోడవరం పోలీసులు తెలిపారు.

## లక్కవరం రేంజ్‌ను సందర్శించిన పిసిసిఎఫ్



మోతుగూడెం, జూన్ 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లక్కవరం అటవీ క్షేత్రపరిదిలో ఆదివారం అజయ్ కుమార్ నాయక్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ (రీసెర్చ్ అండ్ ఐటి) ఆంధ్రప్రదేశ్ వారు ఫిల్డ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన లక్కవరం రేంజ్ పరిదిలో వున్నా టేక్ ప్లస్ ట్రీస్ టేక్ ప్లాంటేషన్ తూలుగొండ బేస్ క్యాంఫ్ పోల్లూరు జలపాతంను సందర్శించారు. సిబ్బందికి తగుసూచనలు చేశారు. సుకుమామిడి గ్రామ సమీప అటవి ప్రాంతంలో ఇటీవలే పెద్దపులి సంచరించిన ప్రదేశాన్ని పరిశిలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటా ఎన్.శర్వానన్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రాజమహేంద్రవరం సర్కిల్ డివిజినల్ ఫారెస్ట్ అదికారిణి పుష్పసౌజన్యా, డివిజన్ రీసెర్చ్ సిబ్బంది జివి.నానాజీ ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్, లక్కవరం రేంజ్ అధికారి బిబి.కొండలరావు, జిటిడి చింతూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ బిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘం సమస్య పరిష్కరించిన డిప్యూటీ సీఎం



మాడుగుల, జూన్18, ప్రభాతవార్త

మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల చీడికాడ మండలం కోణం గ్రామంలోని మరిడి మంబా స్వయం సహాయక సంఘం వారికి సాంకేతిక కారణాల వల్ల కొంత కాలం నుండి అందవలసిన ఆసరా నగదు నిలిచిపోయింది. గడప గడపకు పర్యటనలో భాగంగా ఆ గ్రామంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి వద్దకు సదరు సంఘ సభ్యులు సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కాగా వారి సమస్య పరిష్కారమై వారికి రావల సిన నగదు రూ.5.43 లక్షల నగదు మంజూరు కావడంతో సంఘ సభ్యులు ఆదివారం తారువలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి తమ సమస్య పరిష్కరించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు రెడ్డి సత్యవతి, సభ్యులు స్థానిక నాయకులు దేముడు నాయుడు, రొంగలి వెంకటరమణ పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్సులో లక్ష్మి సూర్యకి 6వ ర్యాంక్

మాడుగుల, జూన్ 18, ప్రభాతవార్త




జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో మాడుగుల మండలం కేజే పురం గ్రామానికి చెందిన కాళ్ల లక్ష్మీ సూర్య ఓబిసి విభాగంలో జాతీయ స్థాయిలో ఆరవ ర్యాంకు, జనరల్ విభాగంలో 53 ర్యాంకు సాధించాడు. ఆదివారం విడుదలైన ఈ పరీక్ష ఫలితాల్లో లక్ష్మీ సూర్య ఫలితాలు సాధించిన పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆరో తరగతి నుంచి గుంటూరు భాష్యంలో చదివిన సూర్య బొంబాయిలో ఐఐటి చదవాలని తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థి తల్లిదండ్రులు, పెదనాన్న కాళ్ళ అప్పలనాయుడు, చిన్న అప్పల నాయుడు, తల్లి ఉదయశ్రీ మిగిలి కుటుంబ సభ్యులు అతడినీ అభినందించారు. విద్యార్థి 300కి 299 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవరపల్లిలో చోడవరం ప్రెస్ క్లబ్ సమావేశం



మాడుగుల, జూన్ 18, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లిలో ఆదివారం చోడవరం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డివిఎం నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా దేవరపల్లి జడ్పిటిసి కర్రి సత్యం, మండల వైసీపీ అధ్యక్షుడు బికింతాడ సర్పంచ్ బూరె బాబురావు హాజరయ్యారు. వారు పాత్రికేయుల సంక్షేమం కోసం సమస్యల కోసం మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందించేందుకు మంత్రి ముత్యాల నాయుడు దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ దేవరపల్లి కె.కోటపాడు మండలాల్లో గల విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కోటపాడు విలేకరి సతీష్‌కు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించాలని కోరరు. అలాగే యూనియన్ కార్యకలాపాలను వివరించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కోరాడ చంద్రరావు మాట్లాడుతూ మొదటి విడతలో అనకాపల్లి జిల్లాకు మంజూరైన అక్రిడేషన్ కార్డుల వివరాలు తెలియజేశారు. రెండు మూడు రోజుల్లో రెండో విడత కమిటీ సమావేశం జరుగుతుందని చెప్పారు, జిల్లా కలెక్టర్ విలేకరుల పట్ల ఎంతో సానుకూలతతో ఉన్నారని కావాల్సిన సహకరించేందుకు వ్యక్తం చేశారని చెబుతూ కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు రాంబాబు, కే భాస్కర్, ఎస్.రామకోటి, కోవెల శ్రీను, కే రాధాకృష్ణ తదితరులు కూడా సంఘ కార్యకలాపాలు గురించి వివరించారు. క్లబ్ అధ్యక్షుడు డివిఎం నాయుడు చోడవరం ప్రెస్ క్లబ్ కార్యకలాపాల గురించి వివరించారు. ప్రమాదంలో గాయపడ్డ కోటపాడు విలేఖరి సతీష్‌కు క్లబ్ తరపున ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో దేవరపల్లి పత్రికా విలేకరులు సన్యాసిరావు, రామరాజు, పరవాడ అప్పారావు, కే అప్పారావు, ప్రసాద్ తదితరులతో పాటు కే.కోటపాడు చోడవరం విలేకరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే నా లక్ష్యం : ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం, జూన్ 18, ప్రభాతవార్త



చోడవరం నియోజవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం చిట్టియపాలెం, చినమదిన గ్రామాలలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్లు ఆధ్వర్యంలో ప్రతి గడపకు వెళ్లి అక్కడ వాళ్లకు ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం అధికారులకు సూచించారు. అలాగే చిట్టియపాలెం గ్రామంలో తాగునీటి సమస్యపై పలువురు ఫిర్యాదు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి 90 రోజుల్లో ఈ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. చిట్టియపాలెంలో స్థానిక సర్పంచ్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చినమదిన గ్రామంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్థానిక సర్పంచు గోవిందుతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే సర్పంచ్ గోవిందు, ప్రజలు పంచాయితీ బిల్డింగ్, గ్రామానికి తారు రోడ్డు వేయాలని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అడిగారు. ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో పాటు మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

## నాటు సారాను అరికట్టండి : ఎస్సైకి వినతి



నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

మా గ్రామంలో విచ్చలవిడిగా నాటు సార తయారవుతుందని దానివల్ల చాలామంది ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తక్షణమే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామస్తులు ఆదివారం నక్కపల్లి ఎస్సై శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం సాయంత్రం ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు, మాజీ ఉపసర్పంచ్ సిరిపల్లి అప్పలరాజులతోపాటు వాసుపల్లి నూకరాజు, యేసు, బొందు శ్రీను, సూర్యారావు, పిక్కి బండిలు కలసి ఆమెను కలిశారు. ఈ నాటు సారా వల్ల చాలామంది ప్రాణాలు పోతున్నాయని తక్షణమే సారా అరికట్టేందుకు దృష్టి పెట్టాలని వారి కోరారు. స్పందించిన ఎస్ఐ ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజలు సహకరించాలని కోరారు.

## మండుతున్న ఎండలతో మరో వారం పాటు ఒంటిపూట బడులు

మాడుగుల, జూన్ 18, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీ నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలో యధావిధిగా తెరుచుకున్నాయి. అయితే ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించింది. అయితే ఈ నెల 19 నుంచి యథా ప్రకారం రెండు పూటలా నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ఇంకా ఎండలు మండిపోతుండడంతో ఈనెల 24వ తేదీ వరకు ఒంటిపూటబడులను నిర్వహించాలని ప్రభుత్వ విద్యాశాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఉదయం ఏడున్నర గంటల నుంచి 11:30గం.ల వరకు బడులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఆదివారం సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ బదులుతోపాటు ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు కూడా ఈ ఆదేశాల అమలు చేయాలని సూచించింది. ఇదే సమయంలో పిల్లలకు ఎనిమిదిన్నర గంటల నుంచి 9గం.ల లోపు రాగి జావా అందజేయాలని, 11:30 నుంచి 12గం.ల లోపు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వ ఆదేశాలు ఖాతర్ చేయకుండా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తదుపరి ఆదేశాల ప్రకారం ప్రకారం పాఠశాలలు పనిచేస్తాయని ప్రభుత్వ ఆదేశాలలో పేర్కొన్నట్టు ఎంఈఓ బి.దేవుడమ్మ తెలిపారు.

## ఏళ్ళ తరబడి వాళ్ళ ఆధీనంలోనే ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి ఏళ్ళ తరబడి ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండిపోయింది. క్రమబద్ధీ కరణ పేరిట ఏనాడో భారీ మాయాజాలమే జరిగిపోయింది. పేదల పేరిట వాణిజ్య దుకాణాలకు పట్టా లను పొంది ప్రభుత్వాన్నే మోసం చేశారు. రెవెన్యూ అధికారులు మేనేజ్ అవ్వడంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల పరమైంది. మధు రవాడలో జరిగిన భారీ భూ మాయాజాలంపై ఉన్నతాధికారులు దృష్టి సారించక పోవడం శోచనీయం. వాణిజ్య దుకాణాలకు వినియోగించిన కోట్లాది రూపాయల విలువైన స్థలాలను పేదల పేరిట స్థలాలు పొందినట్టు అప్పటి రెవెన్యూ అధికారులు గుర్తించి పట్టాలను రద్దు చేస్తామన్నారు. కానీ ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం చూస్తుంటే ప్రభుత్వ భూముల పరిరక్షణ పట్ల రెవెన్యూ అధికారులకు ఉన్న శ్రద్ధ తేటతెల్లం అవుతుంది.

### పేరు పేదోళ్ళది.. అనుభవించేది..?

మధురవాడలో కొన్నేళ్ల క్రితం జరిగిన భూ మాయాజాలం మరోసారి తెరపైకి వచ్చింది. రైతుబాజార్‌కు ఆనుకొని ఈ ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన వాణిజ్య దుకాణాల్లో కూరగాయలను విక్రయించడంతో అందరూ మరచిపోయిన భారీ మాయాజాలాన్ని గుర్తు చేసుకోక తప్పదు. కొమ్మాది రైతుబజార్ సమీపంలో సుమారు రూ.20 కోట్లు విలువజేసే భూమిని ఆక్రమించారు. ఆ తర్వాత పేదల పేరిట క్రమబద్ధీకరణ పట్టాలను పొందారు. సర్వే నెం.29లో జారీ చేసిన ఎనిమిది పట్టాలే అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఈ వ్యవహారంలో అప్పట్లో రెవెన్యూ అధికారులకు దాదాపు 20 నుండి 30లక్షలు అందినట్టు విమర్శలు కూడా వినిపించాయి. పేదల పేరిట విలువైన ప్రభుత్వ భూమిని దర్జాగా సొంతం చేసుకొని వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేసుకొని నెల నెలా అద్దెల రూపంలో లక్షలు ఆర్జిస్తోంది మాత్రం ఓ వ్యక్తికి చెందిన వారసులే..

### రెవెన్యూ అధికారులను తప్పదోవ పట్టించి..

విశాఖ రూరల్ మండలం, సర్వే నెంబర్ 29/1లో 2.33 ఎకరాలు, సర్వే నెంబర్ 29/2లో 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇది ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా(22/ఏ)లో కూడా పొందుపరిచారు. మధురవాడలో ఉన్న అత్యంత కోట్లాది రూపాయల విలువజేసే విలువైన స్థలాన్ని కొందరు సొంతం చేసుకోవడానికి వ్యూహం పన్నారు. రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి పేదల పేరిట క్రమబద్ధీకరణ పట్టాలను పొంది తమ ఆధీనంలోకి తీసుకొన్నారు. అలా ప్రభుత్వాన్ని మోసం చేసి పొందిన స్థలంలో వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేయరు. ప్రస్తుతం వాటిలో భారీ షా మిల్లు, కూరగాయల వ్యాపారాలు జరుగుతున్నాయి. ఓ వ్యక్తికి చెందిన వారసుల ఆధీనంలో ఉన్న ఈ విలువైన భూముల్లో నిర్మించిన వాణిజ్య దుకాణాలకు నెలకు అద్దెల రూపంలో సుమారుగా రూ.లక్ష వస్తున్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ప్రైవేట్ వక్తులు భుజిస్తున్నా పట్టించుకొనే నాధుడే లేడాయే...

### పట్టాల రద్దు ఊసే లేదు....

కోట్లాది రూపాయల ప్రభుత్వ భూముల్లో పేదలు నివాసం ఉన్నట్టు ప్రభుత్వాన్ని నమ్మించారు. అనంతరం వ్యాపార స్థలాలుగా మార్చేశారు. రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి, ప్రలోభపరిచి క్రమబద్ధీకరణ పట్టాలను పొందారు. దీంతో ఈ వ్యవహారం అప్పటి తహశీల్దార్ నరసింహమూర్తి దృష్టికి వెళ్లడంతో విచారణ జరిపి చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే పట్టాల రద్దుకు సిఫార్సు చేస్తామని తెలిపారు. కానీ అప్పటి తహశీల్దార్‌కు భారీ ఎత్తున ముడుపులు అందడంతో మౌనం వహించినట్టు అప్పట్లో ఆరోపణలు వినిపించిన సంగతి తెలిసిందే. విలువైన ప్రభుత్వ స్థలాల రక్షణకై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పటికీ విలువైన ప్రభుత్వ స్థలాలు ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలోనే ఉన్నాయి. అప్పటి నుండి ఇప్పటి వరకూ అనేక మంది తహశీల్దారులు వచ్చారూ, వెళ్లారూ కానీ ఏ ఒక్కరూ ప్రభుత్వ భూమిని కాపాడాలని శ్రద్ధ తీసుకోలేదు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని ప్రయివేటు వ్యక్తులు అనుభవిస్తున్నారు.

### కలెక్టర్ మల్లికార్జున్ దృష్టి సారించాల్సిందే..

మధురవాడ, కొమ్మాది రైతుబజార్ సమీపంలో సర్వే నెంబర్ 29/2లో విలువైన స్థలంలో పేదలు నివాసం ఉన్నట్టు ప్రభుత్వాన్ని నమ్మించి, అధికారులను ప్రలోభపరిచి అక్రమంగా పట్టాలను పొందారు. అంతే కాకుండా ఆ విలువైన స్థలాలలో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలకు అద్దెలకు ఇచ్చారు. అదీ పక్కన రైతుల పొట్టకొట్టే విధంగా ఆ దుకాణాల్లో కూరగాయల విక్రయదారులకు అద్దెలకు ఇవ్వడం మహా దారుణం. అటు ప్రభుత్వాన్ని మోసం చేసి పట్టాలను పొందడమే కాకుండా ఇటు రైతుల నోట్లో మన్ను కొట్టే విధానంగా ప్రభుత్వ స్థలంలో వ్యాపారాలను సాగించడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విశాఖ కలెక్టర్ మల్లికార్జున్ ఈ భూ మాయాజాలంపై దృష్టి సారించి చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు. ప్రభుత్వాన్ని మోసగించి పొందిన పట్టాలను రద్దు చేసి విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని రైతులు కోరుకొంటున్నారు.

## రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్, నగర బహిష్కరణ ప్రతిపాదనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర భద్రత, స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్న రౌడీ షీటర్స్‌పై వెంటనే పి.డి యాక్ట్, నగర బహిష్కరణ ప్రతిపాదనలు చేశారు. ఆదివారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నగర ఉన్నతాధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల లా అండ్ ఆర్డర్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్లతో, స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ అధికారులతో కలిసి విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా ఉన్న రౌడీ షీటర్లు, గంజాయి పెడ్లర్స్, క్విక్ ట్రయిల్ కేసుల వివరాలు వంటి పలు విషయాలను పూర్తి స్థాయిలో విస్తృతంగా చర్చించారు. ప్రతీ రౌడీ షీటర్‌పై ఉన్న కేసుల వివరాలు స్టేషన్ల వారీగా పరిశీలించి వారిపై తీసుకొవలసిన చర్యలపై చర్చించారు. ప్రతీ రౌడీ షీటరును వ్యక్తిగతముగా ఎల్లవేళలా దృష్టి పెట్టాలని తెలిపారు. ఇటీవల జరిగిన కిడ్నాప్ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పద్మనాభం స్టేషన్ పీ.సీ-3448, ఎం.శ్రీను, పద్మనాభం స్టేషన్ హెచ్.జి-476,వి. సాయిబాబాలకు సిపీ త్రివిక్రమ వర్మలను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

## మహిళలకు రక్షణ కల్పించండి...

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆరాచక శక్తుల దాడుల నుంచి మహిళలను కాపాడుకుందా..., గంజాయి మాఫియా నుంచి యువతను రక్షించుకుందాం..భూ కబ్జా దారులనుంచి సామాన్యుల భూములను రక్షించుకుందాం... అనే నినాదంతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావు, అనకాపల్లి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పీవీజీఆర్ నాయుడు గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, దక్షిణ నియోజవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జి, పీల గోవింద సత్యనారాయణ, నియోజవర్గం ఇన్‌చార్జిలు కోరాడ రాజబాబు, పీవీ జి.కుమార్, ప్రగాఢ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్యబాబు, చిక్కల విజయ్‌బాబు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ నాయకులు బండారు అప్పలనాయుడు, బొండా జగన్, లోడగల కృష్ణ, గంట నూకరాజు, పుచ్చ విజయ్ కుమార్, కార్పొరేటర్లు గొలగని వీరారావు, గంధం శ్రీనివాసరావు, పళ్ళ శ్రీనివాస్ రావు, పీవీ నరసింహ,ప్రసాదుల శ్రీనివాసరావు, మొల్లి లక్షణ, పిల్లా వెంకటరావు, గొలగాని పోల రావు, పులి రమణారెడ్డి, మహమ్మద్ రఫీ, వాంద్రరాసి అప్పలరాజు, జోగి నాయుడు,మల్ల సురేంద్ర, ఆడారి మంజు, సర్వసిద్ధి అనంతలక్ష్మి, వలిశెట్టి తాతాజీ, తమ్మిన విజయ్ కుమార్, ఊకూటి డేవిడ్, నక్క లక్ష్మణరావు, బుదుమూరి గోవిందు, గనగళ్ళ సత్య, నరవ అనూష, తదితరులు పాల్గొన్నారు.

## 24 వరకు ఒంటిపూట బడులు పొడిగింపు...

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

రాష్ట్రమంతా వేసవితాపం దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడకూడదని మరోవారం రోజుల పాటు ఒంటిపూట బడులు కొనసాగించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్. సురేష్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలు యథాతథంగా పాఠశాల బోధనా సమయం ఉదయం 7:30 నుండి 11:30వరకు ఉంటుందని రాగి జావ ఉదయం 8:30 నుండి 9:00 వరకు, మధ్యాహ్న భోజనం 11:30 నుండి 12:00 వరకు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ ఆదేశించారు.

## తీర ప్రాంతాలకు ఉప్పు నీటితో ముప్పు

విశాఖపట్నం, ప్రభాతవార్త

సాగర నగరంగా, స్మార్టుసిటీగా పిలవబడే విశాఖకు అదే సాగరం(సముద్రం)తో ముప్పు తప్పేటట్టులేదని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. తాగునీరు లభ్యంకాని పరిస్థితేనని వీరు వివరిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రత్యక్షంగా ప్రకృతే కారణమైనా, పరోక్షంగా ప్రజలేనని, వీరు చేసే మానవ తప్పిదాలే ఎక్కువగా ఈ పరిస్థితికి దారితీస్తుందని వీరు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు చేసే పనులు, అవిచేసే చట్టాలను తమ చుట్టాలుగా చేసుకుని అ క్రమణలకు, అత్యుత్సాహాలకు పోయి నాయకగణం చేసే పనులు ప్రజలకు త్రాగునీరు లేకుండా, ఉప్పునీరే దొరికేలా చేస్తున్నాయని వీరు అక్షేపిస్తున్నారు. ఈ ప్రమాద పరిస్థితికి గల మూలకారణాలను ఒక్కసారి పరిశీలిద్దాం. ప్రకృతిసిద్దంగా ఎండ,గాలి,వర్షం,నేల ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే. వీటికి కొన్ని సమయాలలో ప్రకృతి సిద్దంగాను, ఎక్కువశాతం మానవచర్యలవలన ఏర్పడే ముప్పు చేరడంతో పంచభూతాలుగా మారిన విషయం తెలిసిందే. ఇవన్నీ ఒక చక్రీయ పద్ధతిలో తిరుగుతూ, మన జీవనానికి ఉపయోగపడుతున్నాయి. నేలపై ఉన్న తేమ ఎండవేడిమికి అవిరిగా మారుతుంది.అవి మేఘాలుగా ఏర్పడి, వాటిపై గాలిప్రభావం పడడంతో వర్షపు చినుకులుగా కురుస్తుంది. అచినుకులుతో, నేల తడిసి ప్రకృతి సిద్దంగా చెట్లు మొలసి మనకు చల్లదనాన్ని, పచ్చదనాన్ని పంచుతున్నాయి. అవి నేల కోతకు గురికాకుండా కాపాడుతున్నాయి. వర్షపు నీరు పల్లపు ప్రాంతాలలోకి చేరి అవి వాగులుగా, చెరువులుగా మారి, అనీరు భూమిపొరలలోకి ఇంకి, అవసరమైన సమయంలో మనకు దాహాన్ని తీరుస్తున్నాయి. అయితే ఈ ప్రకృతి సంపద జనాలు పెరిగి, వారు స్వార్ధాలు మరిగి ప్రకృతిని నాశనం చేసేపరిస్థితిని కల్పిస్తున్నాయి. భూగర్భ పొరలలో మంచినీరు ఎందుకు లభ్యంకావడంలేదు.: పది సంవత్సరాల క్రితంవరకు విశాఖ నగరంలోకూడా అక్కడక్కడా చిన్నచిన్న చెరువులు, కొండవాగులు ఉండేవి. దీనితో ఏమాత్రం వారకురిసినా ఎంతోకొంత నీరు వాటిలోకి చేరి, భూగర్భపొరలలోకి ఇంకేది.

# ఆంధ్రప్రదేశ్‌కు 4 జాతీయ అవార్డులు

7వ పేజీ తరువాయి

బోధనకు తెరలేపిందని అన్నారు. ఈమేరకు నాడు నేడు తొలి విడత స్కూళ్లలో ఏర్పాటు చేసిందని ఉపాధ్యాయులకు జెన్టియా ప్రొఫెసర్లతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

### నేషనల్ వాటర్ అవార్డుల్లో ఏపీకి మూడో ర్యాంకు

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన నేషనల్ వాటర్ అవార్డ్సుకి సంబంధించి ఉత్తమ రాష్ట్రాల కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ కు దేశంలో మూడో స్థానంలో నిలిచిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వినూత్న రీతిలో చేపట్టి జలయజ్ఞం ప్రాజెక్టు ఉత్తమ ఫలితాలు సాధించడంతో కేంద్ర అవార్డుకు ఎంపిక చేసిందని అన్నారు. నిర్వహణలో ఉన్న 45 ఎస్‌టీపీ (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లు ఇన్నోవేటివ్ డిజిటల్ ఇంటర్వెన్షన్స్ మొదలగు వాటిని పరిగణనలోకి తీసుకున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి వచ్చే సంవత్సరం నేషనల్ వాటర్ అవార్డులో మొదటి ర్యాంకు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### రాష్ట్రంలో 5జీ సామర్థ్యంతో 2849 జియో టవర్లు:

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం 5జీ సేవలు విస్తృతం చేయాలని తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విద్య వ్యాపారం బలోపేతం చేయాలని శ్రమిస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఇటీవల సీఎం జగన్మోహన్‌రెడ్డి 100రిలయన్స్ జియో టవర్లు ప్రారంభించడం ద్వారా 219 గ్రామీణ ప్రాంతాలకు 4జీ సేవలు విస్తరించాయని అన్నారు 5జీ సామర్థ్యంతో 2849 టవర్లు ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కుప్పంలో తాగునీరు సాగునీరు సౌకర్యం కల్పించలేకపోవడం తన 14 ఏళ్లపాలనా వైఫల్యం అని ఒప్పుకోరు గానీ పులివెందలలో కాలువలు పారించింది తానే అని అబద్దాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లించడం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ పొంతనలేని మాటలు మాట్లాడడమే బాబు రాజకీయమని అన్నారు.

### సీఫుడ్స్ ఎగుమతిలో ఇండియా రికార్డ్

2022-23లో భారతదేశం రూ. 65680 కోట్ల సీఫుడ్స్ ఎగుమతి చేసి రికార్డు సృష్టించిందని విజయసాయిరెడ్డి అన్నారు. అలాగే రూ. 44900 కోట్ల ఫ్రోజెన్ రొయ్యలు ఎగుమతి చేసిందని అన్నారు. అమెరికా చైనా వంటి దేశాలు భారతదేశం నుంచి ఫ్రోజెన్ రొయ్యిలు దిగుమతి చేసుకుంటున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం రొయ్యిలు సాగుచేస్తున్న రైతులకు ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందించాలని తద్వారా నిరుద్యోగులకు చక్కటి జీవనాధారం లభిస్తుందని అన్నారు. అలాగే ఇండియాలో లభించే లాబ్ స్టర్ కు విదేశాలల్లో మంచి గిరాకీ ఉందని వీటిని ఉత్తత్తి చేయడం ద్వారా మంచి ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు.

# లక్షలాది మందికి ఉపాధినిచ్చే నిర్మాణ రంగాన్ని కాపాడుకోవాలి

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

లక్షలాది మందికి ఉపాధిని ఇచ్చే నిర్మాణరంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. ది బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంవిపి కోలని అప్పుఘర్ గాదిరాజ్ ప్యాలెస్‌లో గత మూడు రోజుల నంచి నిర్వహిస్తున్న కాంటెక్ ఎక్స్పో-2023లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిందని దీన్ని సమర్థవంతంగా అందిపుచ్చుకొని నిర్మాణ రంగ వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలన్నారు. తాను సమారు 30 సంవత్సరాలు క్రితమే ఈ రంగంలోకి వచ్చి అంచె లంచెలుగా ఎదిగి ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానన్నారు. ఎంతోమందికి ఇది ఉపాధిని ఆసరాను ఇస్తోందన్నారు. మూడు సంవత్సరాల క్రితం ప్రపంచాన్ని చుట్టుముట్టిన కరోనా వల్ల నిర్మాణ రంగం కుదేలయిందన్నారు. మరల ఇప్పుడిప్పుడే ఈ రంగం గాడిన పడుతోందన్నారు. నిర్దిష్టమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు నిర్ణీత సమయానికి నిర్మాణాలను అందిస్తే వారివద్ద మంచి పేరు రావడమే కాకుండా వ్యాపారాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ ప్రెసిడెంట్ సిహెచ్ రామకోటయ్య మాట్లాడుతూ విశాఖ దేశంలోనే సుందర నగరమిని ప్రముఖ క్రికెటర్ టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కొనియాడారన్నారు. ఈ మంచి పేరును నిలబెట్టుకోవడానికి నిర్మాణ రంగం ప్రముఖులంతా కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ ఎక్స్పో జరిగిన మూడు రోజులూ నిర్మాణ రంగ ప్రముఖులంతా ఒక చోట చేరి తమ సాధక బాధకాలపై చర్చించామన్నారు. తమ సమస్యలు చెల్లింపులు గురించి ప్రభుత్వానికి విన్నవించు కుంటున్నామన్నారు. ఆధునిక యంత్ర పరికరాలు అద్భుత వుత్పత్తులను ప్రదర్శించారన్నారు. టాటా ఐరన్ స్టీల్స్ ఆస్ట్రల్స్ లిమిటెట్ వైబ్రంట్ కన్ స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ మహా మాయా ఇండస్ట్రీస్ బికె స్టీల్స్ ఎస్ఈ కాంక్రీట్ మిక్సర్లు, అల్ట్రా టెక్, బికె టర్బో టిఎంటి ప్రెసిషన్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ సెయింట్‌తో గో బాయిన్ గ్రాస్ ఆఫ్ ఇండియా, గ్రానిటో బెంచ్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశ్వాక చాప్టర్ చైర్మన్ కె వెంకటేశ్వర్లు అసోసియేషన్ సభ్యులు కుమార్‌రాజా ఎ.కాశీ విశ్వేశ్వరరావు, రవిరాజు, ఎంఎన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు. చిన్న వయసులోనే నిర్మాణ రంగంలో డాక్టరేట్ సాధించిన శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరించారు.

## పేదల శ్రేయస్సు కోరే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

మిగతా రోజుల్లో ఉద్యోగులు అందుబాటులో లేకపోతున్నాం మాకోసం ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాలని కోరడంతో ఆదివారం కూడా ప్రజలు శ్రేయస్సు విషయంలో వెనుకడుగు వేయని ముత్తంశెట్టి శ్రీనివాసరావు మండే ఎండల్లో కూడా ప్రజలు వద్దకు వెళ్ళి వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. పర్యటనలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎన్.జి.జి. కాలనీ 1 సచివాలయం పరిధిలో గల మిధిలాపురి వుడా కాలనీ ఎన్.జి.జి. కాలనీలో రెండు వ రోజు (7వ్వరోజు) 600ఇళ్లు గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ నాలుగు ఏళ్లలో వైఎస్సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వం అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు లబ్దిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు మంచి చెస్తామని హామీలు మరిచి తమ పదవులు కాపాడుకోవడమే ధ్యేయంగా ఉంటే వైఎస్సీపీ ప్రభుత్వం గెలిచాక పేద మధ్యతరగతి బడుగు బలహీనుల వర్గాల వారికి విద్య చూపని పాలనకు శ్రీకారం చుట్టి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పని చేశారని పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయస్సు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అతి యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఉందని ఇప్పుడు పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతుందని ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన అంతిమ విజయం పాలనపై సంపూర్ణ నమ్మకంతో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్.జి.జి. కాలనీ మిధిలాపురం వుడా కాలనీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడుగగా ముత్తంశెట్టి దృష్టికి తీసుకువచ్చారు. ఎన్.జి.జి. కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని మిధిలాపురి వుడా కాలనీలో ఎన్.జి.జి డ్రైనేజ్ వ్యవస్థ మరమ్మత్తులు చేపట్టాలని ఎంవి ఓజోన్ అపార్ట్మెంట్ వాసులు సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వైఎస్సీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి హద్దులు లేవు

## - సత్వరమే మౌలిక సదుపాయాలు కల్పన

## : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అనేక గ్రామాలు, కాలనీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని మిగిలిన ప్రాంతాలను కూడా తీర్చిదిద్దడానికి నిధుల కొరత లేదని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. సత్యనారాయణపురం సచివాలయ పరిధిలోని సుబ్రహ్మణ్యకాలనీ, డిబి కాలనీలలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ లబ్దిదారులకు లబ్ది పత్రాలు అందజేశారు. ఈ కాలనీలలో తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని స్థానికులు మంత్రిని కోరారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి కాలనీవాసుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సుబ్రహ్మణ్య కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలను కల్పించాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇళ్లపట్టాల మంజూరుకు కూడా వేగవంతం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలోని చాలావరకు ప్రాంతాలను అభివృద్ధి చేశామని, మిగిలిన సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలికసదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గడపగడపలో మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని, అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగకూడదని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. ఇదిలా ఉండగా సుమారు 25 లక్షల రూపాయలతో ఈ ప్రాంతంలో నిర్మించిన అంతర్గత రహదారులను మంత్రి ప్రారంభించారు.

# సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

విశాఖ పోర్టు ట్రస్టు పాత రికార్డులను తిరగరాస్తు సరుకు రవాణాలో శనివారం సరికొత్త రికార్డును నెలకొల్పింది విశాఖపట్నం పోర్టు ఆవిర్భవించిన తర్వాత ఒక్క రోజులో అత్యధిక సరుకు రావాణా చేసిన ఘనతను ఈనెల 17వ తేదీన సాధించింది. 4,01,875 మెట్రిక్ టన్నుల సరకును 23 సిప్పులు నుంచి వివిధ బెర్త్‌లు ద్వారా హ్యాండిల్ చేసి గతంలో ఒక్కరోజులో చేసిన అత్యధిక సరుకు రవాణా రికార్డును తరగరాసింది. ఇంతకు మునుపు మే 7వ తారీఖు పోర్టులోని వివిధ బెర్త్‌ల ద్వారా 27 షిప్‌లో నుంచి చేసిన 3,78,760 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా ఇప్పటి వరకు రవాణాగా రికార్డులలో ఉంది విశాఖ పోర్టు నూతన రికార్డులను సాధించడం పట్ల పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ మరియు సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడం ద్వారా మరిన్ని కొత్త రికార్డులను తిరగ రాయవచ్చని పోర్టు చైర్మన్ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు. పోర్టు ఈ ఘనతకు సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, కార్యదర్శి టి వేణుగోపాల్ లు ప్రశంసించారు.

# ఇఎంసిఎస్ ఉపకార వేతనాలు పంపిణీ

## వైస్‌ప్రెసిడెంట్ ఐ.హెచ్.ఫారూఖీ

జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త

ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ (ఇఎంసిఎస్) ఆధ్వర్యంలో హోటల్ దసపల్లాలో నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. సంస్థ అధ్యక్షుడు మూసా మెహదీ, వైస్ ప్రెసిడెంట్ ఐహెచ్ ఫారూఖీ, కార్యదర్శి రియాజ్‌ఖాన్, కోశాధికారి జాఫర్ హుస్సేన్ చేతుల మీదుగా ఉపకార వేతనాలను పంపిణి చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ 2015లో వైజాగ్ బెటర్‌మెంట్ నగరానికి చెందిన సారూప్య, సమాజ స్పృహ కలిగిన వ్యక్తుల సమూహం ద్వారా స్థాపించబడిందన్నారు. వెనుకబడిన, నిరుపేదలకు అన్ని విధాలుగా సహకారం ఇస్తున్నామని గుర్తుచేసారు. అర్హులైన విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లు, వారి కెరీర్ ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్ళడం అనేది తాము ఎంతో ఆనందించే ఒక సేవ అని పేర్కొన్నారు. ఈ పిల్లల ఆశలు, వారి ఆనందం మమ్మల్ని నిరంతరం ప్రోత్సహిస్తాయి. మేము స్థిరమైన వృద్ధి, పురోగతికోసం మా వంతు కృషి చేస్తున్నామన్నారు. మునుపటి సంవత్సరాల్లో వచ్చిన దరఖాస్తుల్లో, మేము ప్రతి సంవత్సరం దాదాపు 75 శాతం నిధులు సమకూర్చగలిగామన్నారు. ఇది ఒక గొప్ప విజయమన్నారు. ఈ సంవత్సరం దరఖాస్తుల సంఖ్య 15 నుంచి 250కి పెరిగిందన్నారు. మేము 120 దరఖాస్తులకు నిధులు సమకూర్చ గలుగుతున్నా మన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు, సొసైటీ తరుపున నిజమైన పేదకుటుంబాలకు రేషన్ రోజువారీ అవసరాలను పంపిణిచేసింది అని గుర్తుచేసారు. ఆ కాలంలో వారికిరోజువారీ కూలీ లేకుండా చతురస్రాకారంలో భోజనం కూడా కష్టమయ్యేది. రంజాన్ పండుగ మాసంలో దైనందిన ధాన్యాలతో పాటు నిరుపేద గృహాలకు అందించబడిందన్నారు. మధురవాడ, గాజువాక, ఇస్లాంపేట, వన్‌టౌన్‌తో పాటు, నగరవ్యాప్తంగా వెయ్యి కిట్లను పంపిణీ చేసారన్నారు. చాలామంది సభ్యులు వారి స్వంత విభిన్న వృత్తులలో నిమగ్నమై ఉన్నందువల్ల మేము మా స్వంత సహకారాలు మూలాధారాలతో గుర్తించబడిన అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. గౌరవ అతిథి గ్రేహౌండ్ గ్రూప్‌కమాండర్ అద్నాన్ నయూమ్ ఆస్మి, అర్హులైన వారికి స్కాలర్‌షిప్ చెక్కులను అందచేసారు.

# రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల ప్రజల మైత్రికి చిహ్నం

7వ పేజీ తరువాయి

ఇండియా, అమెరికా ప్రభుత్వాల మధ్య కూడా సంబంధాలు బలోపేతమయ్యాయి అన్ని రంగాల్లో రెండు పెద్ద దేశాల మధ్య స్నేహ, సహకార సంబంధాలు పటిష్టమవ్వడం మొదలైందని అలా ఈ స్నేహబంధంలో వచ్చిన గొప్ప మార్పు ఈ పాతికేళ్లలో దృఢపడుతోంది పెద్ద సంఖ్యలో అవకాశాల స్వర్గం అమెరికా వెళ్లి స్థిరపడిన భారత సంతతి ప్రజలు ఈ మిత్ర సంబంధాలు మరింత పరిణతి చెందడానికి తమవంతు కృషిచేస్తున్నారు. ప్రపంచంలో నేటి అత్యంత క్లిష్ట సమయంలో ఇండియాకున్న భౌగోళిక రాజకీయ ప్రాధాన్యమే అమెరికాకు కొత్త అతి సన్నిహిత మిత్ర దేశంగా భారత్ అవతరించాడానికి అతిపెద్ద కారణమని ప్రపంచ ప్రఖ్యాత ఇంగ్లీషు పత్రిక ది ఇకనామిస్ట్ వ్యక్తం చేసిన అభిప్రాయం నూరు శాతం నిజమని అంతర్జాతీయ నిపుణులు అంగీకరిస్తున్నారు. గతంలో అమెరికా పూర్వపు సోవియెట్ యూనియన్ మధ్య తీవ్ర పోటీ ఉన్న సమయంలో భారత పాలకులు సోవియెట్ పక్షాన ఉన్నమాట కూడా నిజమేనని చిరిత్రకారులు చెబుతారు. ఇండియాకు సోవియెట్ యూనియన్ ఆదర్శ రాజ్యమని అప్పట్లో ప్రకటించిన కొందరు పెద్దలు మాత్రం తమ పిల్లలను పై చదువులకు అమెరికా పంపేవారు. అనారోగ్యం వస్తే అమెరికా ఆసుపత్రుల్లో చికిత్స వేయించుకోవడానికే ఇష్టపడేవారు అని ప్రసిద్ధి భారత జర్నలిస్టు తవ్లీన్ సింగ్ వ్యగ్యంతో మేళవించి చెప్పిన మాటలు ఆసక్తికరంగా కనిపిస్తున్నాయి అమెరికా కాంగ్రెస్ లో రెండోసారి ప్రధాని ప్రసంగించడం ఇండియాకు విశేష గౌరవం భాతర ప్రధాని మోధీ వచ్చే వారం తన అధికార పర్యటనలో భాగంగా ఆమెరికా చట్టసభల (కాంగ్రెస్) సంయుక్త సమావేశంలో రెండోసారి ప్రసంగించబోతున్నారు. ఇలాంటి అరుదైన గౌవరం ఇప్పటి వరకూ బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ దక్షిణాఫ్రికా నాయకుడు నెల్సన్ మండేలా వంటి కొద్ది మంది మహానేతలకే దక్కింది. అనేక రంగాలతోపాటు ఆర్థికరంగంలో పరుగులు పెడుతున్న ఇండియా కిందటేడాది బ్రిటన్‌ను దాటి ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా అవతరించింది. అచిరకాలంలో జర్మని జపాన్ దేశాలను భారత్ అధిగమించే విశ్వశక్తిగా దర్శనమిచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయిని అనేక అంతర్జాతీయ సంస్థలు అంచనావేస్తున్నాయి అందిస్తున్న అవకాశాలతో అట్లాంటిక మహాసముద్రం దాటి అమెరికా వెళ్లి స్థిరపడిన భారతీయుల సంఖ్య 45లోలు దాటిపోయింది. ఈ ప్రవాస భారతీయులు అమెరికాతో భారత్ మైత్రీబంధం మరింత బిగయడానికి చేస్తున్న కృషికి నిదర్శనంగా భారత ప్రధాని అధికార పర్యటన నిలిచిపోతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలోని కాపిటల్ హిల్ (చట్టసభలు-కాంగ్రెస్)లో భారత ప్రధాని వచ్చే వారం చేసే ప్రసంగం ప్రపంచంలో అతిపెద్ద అతిగొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బలపడుతున్న స్నేహసంబంథాలను గొప్ప మలుపు తిప్పుతుందనడంలో సందేహంలేదు.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం



చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి-అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్గ్‌ఆ రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.

# పవిత్ర పుణ్యస్థలం.... సింహాచలం

విశాఖపట్నం,ప్రభాతవార్త

పవిత్ర పుణ్యస్థలం... సింహాచలం... ఇది ఎంతో పవిత్ర స్థలం... భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం అనే గ్రామంలో విశాఖపట్నంనకు 11 కి.మీ దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపై ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రమున విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీ నృసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయము సముద్ర మట్టానికి 244మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయము. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియనాడు మే నెలలో వస్తుంది.

### స్థల పురాణం

సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్ధం వరకు కనిపిస్తుంది. కానీ భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం యొక్క పర్వతము అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడుని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాలుగా ప్రయత్నించి కూడా కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతీసారి ప్రహ్లాదుని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా.. ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించు అని స్తంభాన్ని పగులకొట్టగా శ్రీ మహావిష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొని వచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థల పురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటిగా వరాహనరసింహ స్వామి విగ్రహాన్ని ఆరాధించాడు. ఆ తరువాత కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహానరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగేటట్టు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణీ పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించబడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహము నరుడు, సింహము రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహము తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనంతో కప్పబడి లింగాకృతిలో స్వామి వారి నిత్యరూపం ఉంటుంది. ప్రతీ సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

### శాసన సమృద్ధి

క్రీ.శ.1087లో సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీ వైష్ణవ సంప్రదాయం కనబడుతోంది. క్రీ.శ.1198లో వాయు స్ఫటికామలాభవపుషి సింహాచల స్థాయినే... సింహాద్రి నాథుని స్ఫాటికామలాభ వపువుగా వర్ణించబడింది. క్రీ.శ. 1266లో గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. క్రీ.శ.1268లో ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. క్రీ.శ. 1201, 1291లో రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. క్రీ.శ.1293లో అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు దాచడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పర్యావరణాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతోంది. క్రీ.శ.1342లో స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి.క్రీ.శ. 1350లో వీర నరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం.క్రీ.శ. 1371లో సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్టు చెబుతోంది.క్రీ.శ.1394లో సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. ఈ దేవాలయము లాంగూల గజపతిచే నిర్మించబడినది. పలు శాసనములు తెలుపుచున్నవి. ఈ ఆలయము నందలి శాసనకాలము క్రీ.శ.1100 నుండి 7 శతాబ్ధముల వరకు వ్యాప్తము తూర్పు గాంగులు, రెడ్డి రాజులు, సందపురమును పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేక దానములు గావించిరి. శక సం.1438, 1441లలో కృష్ణదేవరాయులు స్వామిని సేవించినాడు. శక సం.1438లో కృష్ణదేవరాయులు చిన్నాదేవీ తిరుమల దేవి సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకారములు అర్పించెను. కైంకర్యములను అర్పించెను. అనేక గ్రామములను క్రీ.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశము వారు ఈ ప్రదేశముపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. క్రీ.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును, అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్య నైవేద్య రాగభోగములను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నముగా జరుగునిమిత్తము సరవ అనుగ్రామమును సమర్పించెను. మిధ్య యుగమున ఈ క్షేత్రము విద్యా కేంద్రమని పెక్కు శాసనములవలన అవగతమగుచున్నది. శక సం.1275లో గంగానరసింహ భోగకాలమున పురాణములు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చు నిమిత్తము ఈ భండారమున 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదము చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించెను. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదే విధముగా నారాయణా సేనాపతి నిబంధముల నిచ్చెను. కూచిమంచి తిమ్మకవి (1690-1757) కట్టమూరి కామేశ్వరకవి (1830-90) సింహాచల మహత్మ్య శ్రీ లక్ష్మీ నృసింహ చరిత్రములను పేర పేర రచించిన ప్రబంధముల సింహసైల మహాత్మ్యమును వర్ణించిరి. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసముల కావ్యముగా తెలుగులో రచియించి గౌరీ వల్లభునికి అంకితమిచ్చినాడు.

### ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు - సమర్పించిన కానుకలు

విశిష్టాద్వైతమునకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుత గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు.

క్రీ.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో ఆయన పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనముల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్ధంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్ధంలో తూర్పు గంగా సామ్రాజ్యాధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలోనున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయులు గజపతి ప్రతాప రుద్రుడుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాని న్ని రెండు సార్లు క్రీ.శ.1516, క్రీ.శ.1519లో దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేశాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణములను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారంలో ఆలయంలో ఉంది. 14-15 శతాబ్ధములలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకుని, సింహాద్రి నాథుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయుల విజయ ధ్వజము శిలా శాసనము ఉంది. ఇదే కాక, క్షేత్ర పరిసరాలలో క్రీ.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలాశాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్ధాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

### ఆలయ విశేషాలు..

### గాలి గోపురము-సింహద్వారం

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖముగా కాకుండా, పడమర వైపు ముఖమును కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారము ఐశ్వర్యమును ప్రసాదిస్తే, పడమర ముఖద్వారము విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుంచి గాలి గోపురము మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి.

### కప్ప స్తంభం

దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రంపై ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతనాం లేనివారు ఈ కప్పస్తంభమును కౌగిలిఒంచుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం, పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణ అది కప్ప స్తంభం అయింది.

### జలధారలు

సింహాచలం కొండల మధ్యలో దేవుని గుడి ఉంది. సింహగిరి జలసమృద్ధి గల ప్రాంతం. ఈ కొండలపై సహజసిద్ధమైన జలధారలు ఉన్నాయి. వీటిలో కొన్ని గంగాధార, ఆకాశధార, చక్రధార, మాధవధారలు. భక్తులు ఈ ధారలలో స్నానాలు చేసి, దైవదర్శనం చేసి తరిస్తారు. స్వామికి తలనీలాలు సమర్పించుకొన్ని భక్తులు సమీపంలో గంగాధారలో స్నానం చేసి దైవదర్శనానికి వెళతారు. ప్రధాన దేవాలయానికి ఈశాన్య భాగములో సమజసిద్ధమైన నీటి సెలయేరు ఉంది. స్వామి కళ్యాణము తరువాత ఈ ఘట్టంలో స్నానము ఆచరిస్తారు. ఈ ధారపై యాత్ర నరసింహస్వామి విగ్రహం ఉంది.

### భైరవవాక

సింహగిరికి మెట్ల మార్గంలో వస్తే కనిపించేది భైరవ వాక, అడవివరం గ్రామంలో మెట్ల వద్ద భైరవ ద్వారం ఉంది. ఇక్కడ భైరవస్వామి విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎటువంటి పూజలు పునస్కారాలు అందుకోదు. 13-16వ శతాబ్దాల మధ్య ఈ ప్రాంతం భైరవపురంగా ప్రాముఖ్యత పొందింది.

### వరాహపుష్కరిణి

వరాహ పుష్కరిణి సింహగిరికి కొండ క్రింద అడవివరం గ్రామంలో ఉంది. ఉత్సవమూర్తులను సంవత్సరానికి ఒకమారు తెప్పోత్సవంనాడు ఇక్కడికి తీసుకొని వచ్చి నౌకావిహారం చేయిస్తారు. ఈ పుష్కరిణికి మధ్యలో ఒక మండపం ఉంది.

### మాధవధార

మాధవస్వామి దేవాలయం ఉంది. గిరిప్రదక్షిణం సమయంలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు.

### పండుగలు

పెళ్లికొడుకును చేయడం, ముహూర్తపురాట, కళ్యాణ మహోత్సవాలు, చందనోత్తరణం, చందనోత్సవం, వైశాఖ పూర్ణిమ, జ్యేష్ట పూర్ణిమ, శయనోత్సవం, ఆషాఢ పూర్ణిమ, గిరిప్రదక్షిణ, కరాళ చందనం, పవిత్రోత్సవం, శరన్నవరాత్రులు, విజయదశమి, శమీపూజ, క్షీరాబ్ధి ద్వాదశి, గోదా కళ్యాణం, మకరివేట, తెప్పోత్సవం, డోలోత్సవం, నరసింహ జయంతి తదితర పండుగలను సంవత్సరం పొడవునా చేస్తారు.

### గిరిప్రదక్షిణ

ఆషాఢ శుద్ధ చతుర్ధశి నాటి రాత్రి సింహగిరి మెట్ల వద్ద ప్రారంభించి, కాలి నడకన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి, కొండపైన స్వామిని దర్శించడం. ఆషాఢ పౌర్ణమి నాడు గిరి పౌర్ణమిని సింహాద్రి అప్పన్న ఉత్సవంగా చేస్తారు. కొండ దిగువన వున్న తొలిపావంచా దగ్గర నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ మొదలు పెడతారు. 32కి.మీ వైశాల్యం కలిగిన అప్పన్న కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన భక్తులు మరునాడు ఆలయంలో అప్పన్నను దర్శించుకుంటారు. కొండచుట్టూ తిరగలేని భక్తులు ఆలయంలోనే ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన రోజున భక్తులకు ఆ గిరి ప్రదక్షిణం జరిగే బాటలో ఉన్న గ్రామాల వారు, స్వచ్ఛంద సంస్థల వారు భక్తులకు, నీరు, మజ్జిగ, పులిహోర పొట్లాలు అందించి భక్తులకు సేవ చేస్తారు. సింహాచలం అప్పన్న గిరిప్రదక్షిణ సందర్భంగా ఎన్ఎడి, గోపాలపట్నం, పరిసరాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తారు.

## ప్రకృతి సేద్యానికి నవధాన్యాలు తొలిమెట్టు



**పాచిపెంట, జూన్18 (ప్రభాత వార్త) :** ప్రకృతి సేద్యానికి నవధాన్యాల తొలి మెట్టు అని, అదేవిధంగా రెండవ మెట్టు ఘనజీవామృతం అని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతి రావు అన్నారు. మండలంలో ఆదివారం కేసలి గ్రామం రైతు భరోసా కేంద్రం పరిధిలో గల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రకృతి సేద్య సిబ్బంది తప్పనిసరిగా కనీసం ఐదు నుండి పది మంది రైతులతో పూర్తిస్థాయి ప్రకృతి సేద్యాన్ని చేయించాలని మోడల్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయించాలని రైతులకు సూచించారు. ఈ క్షేత్రాలలో అంతర పంటలు, ఎరపంటలు, కంచె పంటలు, లింగాకర్షక బుట్టలు, పసుపు పళ్లేలు ఏర్పాటు చేయించాలన్నారు. విధిగా ఆయా క్షేత్రాలలో నవధాన్యాల సాగు చేపట్టి గ్రామస్థాయిలో రైతులందరికీ తెలియజేయాలన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ప్రకృతి సేద్య ప్రణాళిక అమలులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి సేద్యానికి తొలిమెట్టు నవధాన్య పచ్చి రొట్ట విత్తనాల సాగు రెండవ మెట్టు ఘన జీవామృతం తయారీ అని అన్నారు. ప్రతి ఒక్కరు సామూహిక ఘన జీవామృతం తయారీ చేపట్టాలని కేసలి గ్రామంలో 3000 కిలోల ఘనజీవామృతం సిఆర్‌పి కర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతు మీసాల మోహన్ రావు తయారు చేశారన్నారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మోడల్ క్షేత్రాలకు సరిపడా ఘనజీవామృతం తయారు చేయించాలని తెలిపారు. ఘనజీవామృతంలో టైప్ వన్, టైప్ టు రకాలలో ఏదైనా ఒక పద్ధతి తప్పనిసరిగా చేయించాలని, పశువుల పెంటలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ద్రవ జీవామృతాన్ని పశువుల పెంటకు కలిపి టైప్ టు ఘనజీవామృతం తయారు చేయడం చాలా సులువైన పద్ధతి అన్నారు. వరి పంట ప్రదర్శన క్షేత్రానికి కావాల్సిన అజోల్లను ఇప్పటి నుంచే సేకరించుకోవాలి సూచించారు. గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి ప్రకృతి సేద్యంపై, చిరుధాన్యాలపై అవగాహన పెంచాలని సూచించారు.

**పీఎం కిసాన్ ఈకేవైసీ పరిశీలన :**

గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ పీఎం కిసాన్ ఈకేవైసీ ఇప్పటిదాకా చేయించుకోని రైతులకు ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాందేడ్‌వలస రైతు భరోసా కేంద్రంలో ఈకేవైసీ పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా గ్రామస్థాయి రెవిన్యూ సిబ్బందితో సమన్వయం చేసుకొని సాగు హక్కు పత్రాలను త్వరితగతిన రైతులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహంలో సేవా కార్యక్రమం



**పార్వతీపురం, జూన్ 18 (ప్రభాత వార్త) :** జిల్లా కేంద్రంలో గల పార్వతీపురం పురపాలక సంఘంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో పార్వతీపురం పట్టణ కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా వైకాపా సీనియర్ నాయకులు కళింగవైశ్య స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ తనకు రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ఇస్తున్న గౌరవ జీతంతో పాటు తన సొంత డబ్బులను కొంత మొత్తంలో వెచ్చించి బెలగాం ప్రాంతం రైతు బజారుకు ఎదురుగా గల నిరాశ్రయులు వసతి గృహంలో తల దాచుకున్నటువంటి నిర్భాగ్యులకు 32 మందికి కుషాన్ మడత మంచాలు, 64 దుప్పట్లు, 32 దిండ్లు, బెడ్ షీట్లు, గలేబీలను సమకూర్చి పంపిణీ చేయడం కొరకు ఉంచడంతో పాటుగా కళింగ వైశ్య సంఘం సభ్యులందరూ కలిసి వారి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబానికి 1,06,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంను సహితం ఈ కార్యక్రమంలో అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే జోగారావుని ఆదర్శంగా తీసుకొని ఈ సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. తనకు తోచిన సహాయంను నిరుపేదలకు అందించడం జరుగుతుందని ఇంతటి గొప్ప కార్యక్రమానికి నాంది పలికింది మాత్రం తమ ఎమ్మెల్యేనని, ఆయన సహాయంతో తాను రెండో సారి కూడా స్టేట్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నానన్నారు. భవిష్యత్తులో ఆయన సేవలను మనమంతా మరింత సద్వినియోగంగా చేసుకొని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలి పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ జయబాబు మాట్లాడుతూ నిజంగా ఈ రోజు సేవా కార్యక్రమాలు తలపెట్టిన స్టేట్ డైరెక్టర్, కళింగ వైశ్య సంఘం సభ్యులందరినీ తాను అభినందించకుండా ఉండలేక పోతున్నానని ఎందుకంటే ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలంటే అందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా దృక్పథం కలిగి ఉంటేనే ఇవి సాధ్యమవుతాయన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లా డుతూ ఈనాటి గొప్ప సేవా కార్యక్రమంలో తనను భాగస్వాములు చేసుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. నిజంగా మన వైసీపీ స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ చెప్పినట్లు ఆయన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆశయ సాధనకు అనుగుణంగా అతనికి వచ్చిన జీతంలో నుంచి ఒక్క రూపాయి కూడా తన సొంత అవస రాలకు ఖర్చు పెట్టకుండా ఆ డబ్బులతో పాటు ఆయన సొంత డబ్బులను కలుపుకొని పట్టణంలో గల నిరుపేదలు, నిర్భాగ్యులకు ఖర్చు చేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ఇదేవిధంగా గతంలో తాను సూచించినట్లుగా కళింగ వైశ్య సంఘం సబ్యులు అందరూ కూడా తలో కొంత మొత్తంగా విరాళం ఎత్తుకొని తమ కులంలోనే ఆర్థికంగా వెలుగుబడి చిదిగిపోయిన కుటుంబాన్ని గుర్తించి వారికి ఆర్థికంగా నేడు అండగా నిలవడం కూడా మరో గొప్ప విషయం అని కొనియాడారు. ఎంతో గొప్ప సేవాగుణం, తాతృత హృదయంతో ముందుకు సాగుతున్న కళింగ వైశ్య సంఘం అంతా కూడా ఒక కుటుంబంలా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శంఖ ఈశ్వరరావు, అధ్యక్షులు గుడ్ల ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పట్నాన కిరణ్, ఆలయ చైర్మన్ యు.బుజ్జి, సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పసలమ్మ గ్రామ దేవత పండగ



**వేపాడ,జూన్ 18 (ప్రభాత వార్త) :** వేపాడ మండలం నీలకంఠరాజ పురం గ్రామంలో ఆదివారం పసలమ్మ గ్రామ దేవత (పశువులు) పండగ ఘనంగా జరిగింది. ముఖ్యంగా గ్రామస్తులందరూ అమ్మవారు గుడి వద్దకు పసుపు కుంకాలతో బయలు దేరి వెళ్లి ప్రత్యేక పూజలు జరపడమే కాకుండా, పశుసంపదనంతా అక్కడికి చేర్చి మండుటెండల్లో కూడా పండగ పూర్తయ్యే వరకు వేచి ఉండడం విశేషం. ఈ ఏడాదంతా తమ పశు సంపదకు ఎటువంటి అనారోగ్యం కలగకుండా చూడాలని, పశు సంపద ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వ్యవసాయ పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకుంటూ వారి మొక్కులను తీర్చుకున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో పిల్లలు, పెద్దలు అందరూ సంప్రదాయ బద్ధంగా ఈ పండగను జరుపుకోవడంతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొటివాడ దేవితో పాటు గ్రామ పెద్దలందరూ పాల్గొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడంతో పండగ ప్రశాంతంగా ముగిసింది.

## ఈ నెల 20 నుంచి రథయాత్ర ప్రారంభం



**వీరఘట్టం, జూన్ 18 (ప్రభాతవార్త) :** వీరఘట్టంలో శ్రీజగన్నాధస్వామి రథయాత్ర ఈ నెల 20న ప్రారంభమై 28వ తేదీతో ముగుస్తుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.రాధాకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేదీన చక్ర ప్రతిష్ట (నేత్రోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, 20వ తేదీన మొదట రథాయాత్ర జరగుతుందన్నారు. జగన్నాధస్వామి ఆలయం నుంచి రథంపై జగన్నాధస్వామి, బలభద్ర, సుభద్ర దేవతామూర్తులను మెయిన్‌రోడ్డుపై ఊరేగింపుగా తీసుకు వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న గుండిచ మందిరంలో 28వ తేదీ వరకు కొలువు దీరుతారన్నారు. 24వ తేదీన హీరాపంచమి సందర్భంగా ప్రత్యేకపూజలను ఆలయ అర్చకులు లింగరాజురథో ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మరల 28వ తేదీన మారు రథాయాత్ర సందర్భంగా గుండిచ మందిరం నుంచి ప్రధాన ఆలయం జగన్నాధస్వామి ఆలయానికి దేవతామూర్తులను రథంపై తీసుకు వెళ్లడంతో రథాయాత్ర ముగుస్తుందన్నారు.

## పెద్దపులి సంచారంపై గ్రామాల్లో అవగాహన



**మక్కువ జూన్ 18 (ప్రభాత వార్త) :** మక్కువ మండలంలో పులి సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు. ఆదివారం కోన బంగారువలస మధ్యలో ఆయిల్ పామ్ తోటలో పెద్దపులి అడుగులను చూసి రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు ఆ ముద్రలు పులివేనని నిర్ధారణ చేశారు. పులి సంచరిస్తున్న పరిసర ప్రాంతాల గ్రామాలు బంగారు వలసచ, కోన, దబ్బగడ్డ గ్రామాలలో ఫారెస్ట్ అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రాత్రి సమయాలలో ప్రజలు ఎవరు ఒంటరిగా తిరగరాదని అటవీ ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు. రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించకూడదని సూచనలు చేశారు. పులి దాడి చేసిన ఆవులు దగ్గరకు వెళ్తే పులి దాడి చేసే అవకాశం ఉందని, ఏదైనా అటవీ శాఖ సిబ్బందికి సమాచారం లేకుండా దాడి చేసిన ఆవుల దగ్గర వెళ్లకూడదని తెలిపారు. పులి మీద దాడి చేయడం చట్టరీత్యా నేరమని, అట్టి పనులు ఎవరు చేయకూడదని తెలిపారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాలి



**విజయనగరం, జూన్ 18 ప్రభాతవార్త :** సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాలని విజయనగరం జల్లా ఆల్‌ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం జిల్లా అద్యక్షుడు మువ్వల గంగాప్రసాదరావు, జిల్లా కార్యదర్శి చందక శ్రీనివాసరావు కోరారు. ఆదివారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల బట్టి నాలుగోతరగతి ఉద్యోగులను చిరు ఉద్యోగులైన మేము సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాల్సిందిగా కోరుతూ జిపిఎస్‌ను మాకొద్దు అని చెబుతూ మా ఆర్థిక ఇబ్బందులతో కుటంబాలతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. అందుకు ప్రభుత్వం మాపై దయంచి ఒరిజనల్ పెన్షన్ స్కీమ్‌ను ఇప్పించాల్సిందిగా కోరుతున్నా మన్నారు. జిల్లాలో ఉన్న నాలుగో తరగతి ఉద్యోగులు నియోజక వర్గాల వారీగా (తాలూకాలు) ఏపి ఎన్జీఓ జెఎసి సహకారంతో తాలూకాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 2007 నుంచి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు కూడా ఇవ్వకపోవడం చాలా బాధకరమన్నారు. చిరుద్యోగులమైనా పెద్ద రేట్లు కొనుగోలు చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కుటుంబ పోషణ నిమిత్తం మాత్రమే జీవనం సాగిస్తున్నామన్నారు. కాబట్టి మాకు ఇళ్ల స్థలాలను మార్కెట్ వాల్యూ ప్రకారంగా ఇప్పించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మాపై ఎందుకు కినుక వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం చలించి మాకు ఆ ఇళ్ల స్థలాలను ఇప్పించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగలును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టుల్లో కొనసాగించాలనే కోరుతూ వారు ప్రభుత్వ అధికారులతో వెళ్లేటప్పుడు టిఎ, డిఎలను ఇవ్వడం లేదని వారన్నారు. కాబట్టి పూర్తి స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా నాలుగో తరగతి ఉద్యోగులను నియమించాల్సిందిగా అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. నగదు రూపంలో రావాల్సిన ఆర్జిత శెలవులు సంవత్సరానికి ఒకసారి నగదు రూపంలో రావాల్సిన అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పని చేస్తున్న నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అందజేయాలని వారు కోరుతున్నారు. క్లాస్-4 జిపిఎఫ్ స్లిప్‌లను ఇప్పించా ల్సిందిగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. అత్యవసర పెళ్లిళ్లు, అనారోగ్యం తదితర వాటిపై కూడా చిరుద్యోగులమైన మేము ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం మా నాలుగో తరగతి ఉద్యోగుల్ని దృష్టిలో పెట్టుకుని మాకు న్యాయం సహాయం చేస్తారని కోరుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు ఎం.మంగ రాజు, పట్టణ కార్యదర్శి గంగి రమేష్, కోశాధికారి జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యం

## పేదలకు సహాయం అందించిన సభ్యులు



**లక్కవరపుకోట, జూన్ 18 ప్రభాతవార్త :** మండలంలోని రంగారాయపురం గ్రామ కేంద్రంగా పని చేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ అద్వర్యంలో ప్రతీ నెల సేవలో భాగంగా జూన్ నెలకు సంబంధించి ట్రస్ట్ సభ్యుల అద్వర్యం లో పలువురు పేదలకు నిత్యావసర సరుకులు ఆర్ధిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ ఆద్యక్షుడు ఈశ్వర రాఘవ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో నిత్యసర సరుకులు అందజేయడంతో పాటు కొత్తవలస మండలం నరపాంలో వున్నా ఇద్దరు కిడ్నీ రోగులకు ట్రస్ట్ సబ్యులు కోసూరి తాతారావు ఆంధించిన 6800లో 2000 వేలు ఎల్‌కోట మండలం రెల్లి గౌరమ్మపేటకి చెందిన క్యాన్సర్ రోగికికి ఎల్.కోట కానిస్టేబుల్ అందించిన 3000, ట్రిస్ట్ నుంచి 500 కలిపి 3500 రంగరాయపురంలో వారాధి యశోద కృష్ణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందించిన 3200 గ్రామ సర్పంచ్ రామలక్ష్మి అందించిన 1000 కలిపి పలువురు పేదలకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని పెద్దాయన 3000తో నిత్యావసర సరుకులు అందించడం జరిగిందిని రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి నెల ట్రస్ట్‌కి క్రమం తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తున్న కోసూరి తాతారావు పెద్దాయన సర్పంచ్ రామలక్ష్మి పెద్దయన తదితరుల మానవత్వానికి సేవానిరతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నట్లు అయక్షులు ఈశ్వర రాఘవ కార్యదర్శి గోవింద రావులు తెలిపారు ఈ ట్రస్ట్ ద్వారా దాతల సహాయంతో ఎన్నో కుటుంబాలకు కొద్ది పాటి సహాయం చేయగలుగుతున్నామని రాఘవ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కూలు సామాగ్రి పంపిణీ



**దత్తిరాజేరు, జూన్ 18 ప్రభాతవార్త :** అమ్మ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నేను సైతం అంటూ షికార్ గంజి.రాజుల రామచంద్రపురం ఎస్టి వలస జి మర్రివలస ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు 120 మందికి 300.రూపాయలు విలువచేసే పాఠశాల సామాగ్రి, 25 మంది పేద విద్యార్థులకు బట్టలు ఉచిత్తగా పంపిణీ చేయడం జరిగింది. నేను సైతం కవిపత్రిక సంపాదకులు దేవరపు ఈశ్వరరావు ఉపసంపాదకులు దమరసింగి రాజు ద్వారా స్వదేశీ విదేశాల్లో ఉన్న 125 మంది తెలుగు కవులు కవిత్రులు ఆర్థికంగా సహాయం చేసి ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. అమ్మ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు దేవరపు సురేష్, స్యలు నవీన్ సాయి లక్ష్మణ్, చైతన్య సతీష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**విజయనగరం, జూన్ 18 ప్రభాతవార్త :** చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ గ్రూపు, తమన్నా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అలకానంద కాలనీలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెద్దలపట్ల గౌరవంతో మెలగాలని కోరారు. ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రబంధకులు పిండి బాలాజీ, విశ్రాంత ఉపాధ్యాయులు కర్రోత్తు సత్యం, జొన్నవలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈపు విజయకుమార్, సామాజిక కార్యకర్త, రచయిత, ప్రముఖ న్యాయవాది నాలుగేస్సుల రాజు, ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు గులిపిల్లి నరసింగరావు, విన్నకోట రమేష్, అబ్దుల్ కాలం ఫౌండేషన్ అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గెద్ద చిరంజీవి, సీనియర్ ఎయిర్ వెటరన్ సాగి నారాయణ రాజు, శ్రీకాకుళం మాజీ సైనికురాలు పద్మావతి, విహాన్ అధ్యక్షులు మజ్జి పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంచాలన ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు నిర్వహించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 19 జూన్ 2023

మాజీ ఎమ్మెల్యే

## తాడి సన్యాసినాయుడు కన్నుమూత









**గజపతినగరం, జూన్18 (ప్రభాత వార్త) :** రాజకీయ కురువృద్ధులు, మాజీ ఎమ్మెల్యే తాడి సన్యాసినాయుడు (89) ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. విశాఖపట్నంలోని పినాకిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సన్యాసినాయుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో సన్యాసి నాయుడు బాధపడుతున్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన సన్యాసినాయుడు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేశారు. 1959లో కాంగ్రెస్ నుంచి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆయన, 1962లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండు సార్లు సమితి ప్రెసిడెంట్‌గా, అసెంబ్లీ ఎపేక్స్ కమిటీ చైర్మన్‌గా, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా క్యాబినెట్ హోదాలో ఆయన పని చేశారు. అలాగే ఆల్ ఇండియా యూత్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ఈయన కుమారుడు తాడి వెంకట్రావు కూడా 1998లో గజపతినగరం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సోమవారం ఉదయం 10 గంటల వరకు ప్రజలు, అభిమానుల సందర్శనార్థం గజపతినగరంలో పార్థివ దేహం ఉంచడం జరుగుతుందని, అనంతరం స్వగ్రామం మెంటాడ మండలం చల్లపేటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**పలువురు సంతాపం :** తాడి సన్యాసినాయుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు, మాజీ మంత్రి పడాల అరుణ, తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ, సన్యాసి నాయుడు మృతి పట్ల తమ సంతాపాన్ని తెలిపారు. ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బొడ్డవర సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్



**శృంగవరపుకోట,జూన్ 18 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర రైల్వే స్టేషన్ సమీపం వద్దకి రెండో నుంచి విశాఖపట్నం వైపు ఐరన్ వరుతో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో బొడ్డవర సమీపంలో ఉన్న క్రాసింగ్ వద్ద ఆరు భోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదం రెండో లైన్‌పై చోటు చేసుకోవడంతో మొదటి లైన్‌పై యధావిధిగా రైళ్ల రాకపోకలు నడిచాయి. క్రాసింగ్ వద్ద నాణ్యతా లోపం వల్ల ట్రైన్ పట్టాలు మారే సమయంలో ఇలా జరిగి ఉండవచ్చునని.. అదేవిధంగా గూడ్స్ రైలు 20 కిలోమీటర్ల స్పీడుతో రావలసింది ఇంకా అధిక వేగంతో వచ్చిన ఇలా జరుగుతుందని.. దీంతో పాటు గూడ్స్ రైల్లో వేసిన ఐరన్ బోర్ ఒక వైపు అధికంగా వేసిన ఇలా జరుగుతుందని పలువురు అంటున్నారు. ఈ విషయంపై రైల్వే శాఖ విచారణ చేపట్టింది. నేటి ఉదయం కల్లా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపింది.

## ఆటో బోల్తా... వ్యక్తి మృతి



**మక్కువ, జూన్ 18 (ప్రభాత వార్త) :** మార్కొండ పుట్టి గ్రామపంచాయతీ తెలగడవలస గ్రామానికి చెందిన ఎడ్ల పాపారావు ఆటో బోల్తా పడి మృతి చెందాడు. తెలగడవలసి నుండి మడక వాని వలస వెళుతుండగా డోకిసిల బుచ్చంపేట దగ్గర ఆటో బోల్తా పడి పాపారావు మృతి చెందాడు. పాపారావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కొండ తామరపల్లి లైబ్రరీకి బుక్స్ వితరణ



**గంట్యాడ, జూన్ 18 ప్రభాతవార్త :** మండలంలోని కొండ తామరపల్లి గ్రామంలో గల శాఖ గ్రంథాలయానికి డీఎస్సీ, గ్రూప్ 2, ఇతర కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థులకు రావాడ మంగమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రావాడ రామచంద్రరావు వారి కుమారుడు ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేటి పోటీ పరీక్షకు సిద్ధం కావాలంటే కాంపిటీటివ్ పుస్తకాలు చాలా అవసరమని ఖర్చుతో కూడుకున్న కాబట్టి చాలామంది విద్యార్థులు కొనే పరిస్థితి ఉండదు అందువల్ల విద్యార్థులకు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నించామని ఆయన తెలిపారు. విద్యార్థులంతా ఉపయోగించుకుని పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు, కోడెల శ్రీను, అనపర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి తల్లిదండ్రులను

## బయటకు గెంటేసిన ప్రబుద్ధుడు

**విజయనగరం, జూన్ 18 (ప్రభాత వార్త) :** తనను ప్రయోజకుడిని చేసేందుకు అమ్మా, నాన్న పడిన కష్టాన్ని గుర్తించని ఓ కొడుకు పితృ దినోత్సవం రోజున తల్లి దండ్రులను ఇంటి నుంచి గెంటేసిన సంఘటన నగరంలోని అలకానందకాలనీలో జరిగింది. జి.చిరంజీవిరావు, పైడిరాజు దంపతులు అలకానందకాలనీలో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు సత్యనారాయణ ఎయిర్ ఫోర్స్‌లో పని చేస్తున్నారు. వీరంతా అలకానందకాలనీలో నివాసం ఉంటున్నారు. అయితే తరచూ తల్లిదండ్రులతో ఆ వ్యక్తి గొడవలు పడుతుండేవాడని తెలిసింది. శనివారం రాత్రి తల్లిదండ్రులపై ఆ వ్యక్తి చేయి చేసుకోవడమే కాకుండా ఇంటి నుంచి బయటకు గెంటి వేశారని తెలిసింది. విషయాన్ని చుట్టు పక్కల వారి ద్వారా తెలుసుకున్న 47వ సచివాలయం మహిళా పోలీసు స్థానిక వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.

## అంబరాన్నంటిన సప్త ఋషి దంపతీ పూజలు



రేగిడి, జూన్ 18 (ప్రభాత వార్త) : మండలం ఖండ్యాం గ్రామంలో గల శ్రీశారదాపీఠంలో శారదాపీఠం వ్యవస్థాపకులు రుద్రకోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం నవగ్రహ యాగం గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. ఈ సందర్భంగా సహస్ర చండీ మహా యజ్ఞం, బాల భాస్కర రాజహంస బిరుదాంకితులు రుద్రకోటేశ్వరశర్మ అలాగే మకర కుండల సన్మానితులు రామప్రసాద్ శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ నవగ్రహ యాగం కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్య నమస్కారాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవగ్రహ విశేష హోమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా సప్తఋషులు దంపతీ సమేత ప్రత్యేక పూజా కారక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సప్త ఋషులు దంపతీ సమేత ప్రత్యేకపూజలు తిలకించేందుకు వచ్చిన భక్తులు మాట్లాడుతూ కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వశిష్ట, జమదగ్ని, ఈ సప్త ఋషుల దంపతులను సాక్షాత్తుగా కూర్చోబెట్టి పాదపూజ చేసినంత అనుభూతి సాక్షాత్తూగా పొందినట్లుగా ఉందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టినందుకు శ్రీశారదాపీఠం వ్యవస్థాపకులు అంపోలు రుద్రకోటేశ్వరశర్మకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. మహాపూర్ణాహుతితో సోమవారం కార్యక్రమం ముగించడం జరుగుతుందని తెలిపారు. ఖండ్యాం శ్రీశారదాపీఠంలో లోక కళ్యాణార్థం చేపట్టిన నవగ్రహ యాగానికి హైదరాబాద్ అలాగే విశాఖపట్నం నుంచి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఈ సప్త ఋషుల దంపతీ సమేత పాదపూజలు ఇప్పటి వరకు కనీ వినీ ఎరుగమని ఈ పూజలో పాల్గొని మా జన్మ ధన్యమైందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పూర్వజన్మ సుకృతం వల్లే ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 15 మంది ఋత్విక్కులు, వందల సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కంబరవలస గ్రామసంఘం సహాయకురాలుపై విచారణ

వీరఘట్టం, జూన్ 18 (ప్రభాత వార్త) : వీరఘట్టం మండలం కంబరవలస గ్రామ సంఘం సహాయకురాలుపై ఏపీఎం శివన్నాయుడు విచారణ చేపట్టారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేసినప్పుడు ఈమె ప్రతి ఒక్కరి వద్ద రూ.100లు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టినట్లుతెలిపారు. కొంతమంది స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు, ఇంకొందరు తమ వద్ద నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నట్లు విచారణలో తెలిపారన్నారు. ఈ నివేదికను జిల్లా అధికారులకు ఇవ్వనున్నట్లు ఏపీఎ తెలిపారు.

### జూలై 1 నుంచి జగనన్న సురక్షా

## ఇంటింటి సమస్యలు గుర్తించే కార్యక్రమం



వంగర, జూన్ 17 (ప్రభాత వార్త) : రాష్ట్రంలో జూలై 1 నుండి జగనన్న సురక్షా, ఇంటింటి సమస్యలు, పథకాలు గ్రామాల్లో ఉన్నటువంటి అన్ని ఇల్ల వారికి అమలు కానందున్న దానిపై అధికారుల బృందం గ్రామాల్లోకి వెళ్ళనున్నట్లు మండల అధికారులు వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఐజాక్ తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఐజాక్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు, 19 గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జగనన్నకు చెబుదాంకి అనుబంధంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమ నిర్వహణ జరుగుతుందని, అందరూ సిబ్బంది, సచివాలయ స్టాఫ్ ఈ సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలసిందని వారు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఉన్నటువంటి కొంతమందికి మిగిలి ఉన్న సమస్యలను గుర్తించేందుకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. మిగిలిపోయిన అర్హులు, సమస్యలను గుర్తించేందుకు ప్రతి ఇల్లూ జల్లెడ పట్టేందుకు ప్రణాళికను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, గృహ సారథుల బృందాలు వెల్ల నున్నాయన్నారు. ప్రజలకు కావల్సిన వివిధ రకాల సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి,అర్హులైన ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించ నున్నట్లు అందులో తెలిపారు. పథకాలు, మరే ఇతర సంక్షేమ పథకాలు, కార్డులు, తదితర అన్నింటి పై బృందాలు ఆరా తీయనున్నా మన్నారు..కొన్ని ఇళ్లల్లో సమస్యలేమీ లేకుంటే కుశల ప్రశ్నలతో ఆశిస్సులు తీసుకుని మరో ఇంటికి వెళ్తారన్నారు. నిర్దేశిత తేదీల్లోసచివాలయాలకుమండల,మునిసిపల్ అధికారులు ఆదేశాల సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నారని ఇరువురు అధికారులు ఆదే రోజు సర్టిఫికెట్లు మంజూరు చేయనున్నారని ఇరువురు అధికారులు వివరించారు.జగనన్న సురక్షలో అర్హులుగా గుర్తించిన వారికి ఆగస్టు ఒకటిన లబ్ధి చేకూర్చేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వంగర మండలం నకు సంబంధించిన వరకు ఎంపీడీవో వి.శ్రీనివాసరావు 15 గ్రామ పంచాయతీలలో గల 19 గ్రామాల వరకూ, తహశీల్దార్ 14 గ్రామపంచాయతీల పరిధిలో నున్నటు వంటి 19 గ్రామాల్లో ఇరువురు మండల అధికారులతో కలిసి వీరి సమక్షంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సహా బృందాలు ఇంటింటికి వెళ్లి సమస్యలు, సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి అందని వారి వివరాలుజూలై నెల మొత్తం రాష్ట్రంలో గల అన్ని మండలాలు,మున్సిపాలిటీలలో జగనన్న సురక్షా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## నేడు కొప్పర వలసలో గడప, గడపకు మన ప్రభుత్వం

వంగర, జూన్ 18 (ప్రభాత వార్త) : మండలంలో గల కొప్పర వలస సచివాలయ పరిధిలో గల బంగారు వలస, కొప్పర వలస గ్రామాల్లో సోమ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎంపీపీ సురేష్ ముఖర్జీ, ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలనుసారం సోమవారం ఈ గ్రామాల్లో కార్యక్రమం జరుపనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (చిన్నబాబు), ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వంగర మండల ఎంపిపి సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ కరణం రాధమ్మ సుదర్శన రావు, మండల పరిధిలోని ముఖ్య నాయకులతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ సర్పంచ్లు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, సంబంధిత మండల పరిధిలోని అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ పాల్గొనాలని కోరారు.

## 21న వీరఘట్టం మండల సమావేశం

వీరఘట్టం, జూన్ 18 (ప్రభాతవార్త) : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.జయంతిప్రసాద్ విలేకర్లకు తెలిపారు. ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన జరుగు ఈ సమావేశానికి జెడ్పీటీసి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ఐబీపీఎస్ పరీక్షలు



విజయనగరం కార్పొరేషన్, జూన్ 18 (ప్రభాత వార్త) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో వివిధ పోస్టులకు సంబంధించి ఆదివారం నిర్వహించిన ఐబీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఆరు మేనేజర్, 20 అసిస్టెంట్ మేనేజర్, 32 స్టాఫ్ అసిస్టెంట్ పోస్టులకు, మొత్తం 58 పోస్టులకు గాజులరేగ, పెందుర్తి లలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను డీసీసీబీ సీఈఓ కె.ఇంబారు జనార్ధన, జనరల్ మేనేజర్ కరి చంద్రరావు, డీజీఎంలు కెవివి.ఆర్.ఎస్.సత్యనారాయణ (వాసు), చిప్పాడ ఉమా మహేశ్వరరావు, అప్పెక్స్ జనరల్ మేనేజర్ జీఎస్ఎస్ రాజు, డీసీసీబీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు బి.ఎస్.ఎస్.ప్రసాద్, పి.వి.రమణ, పి.రామ్మోహన్, ఎం.రామకృష్ణ, శ్రీనివాసనాయుడు, పి.వి.ఎస్. రామారావు తదితరులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిఘటించాలి

### వామపక్ష ప్రజా సంఘాలు పిలుపు



పార్వతీపురం రూరల్, జూన్ 18 (ప్రభాతవార్త) : జగన్ ప్రభుత్వం సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిఘటించాలని వామపక్ష ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు. జూన్ 21న సబ్ స్టేషన్ వద్ద నిరసన ధర్నాలో పాల్గొనాలన్నారు. ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం పార్వతీపురం సుందరయ్య భవనంలో విద్యుత్ ఛార్జీలు పెంపును నిరసిస్తూ సిపిఎం పార్టీ మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అధ్యక్షతన జరిగింది. పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు ఇంతవరకు రెండేళ్లకో మూడేళ్లకో పెంచేవారు మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రతినెల వంటగ్యాస్ లాగే కరెంటు ఛార్జీలు పెంచుతానికి ఆదేశాలు ఇచ్చారు. కరెంటు బిల్లు కాకుండా ఫిక్స్ ఛార్జీలు కస్టమర్ ఛార్జీలు సర్చార్జీలు విద్యుత్ సుంకం గతంలో కాల్చిన విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు పేర్ల పెట్టి జగన్ ప్రభుత్వ విద్యుత్ సంస్థ జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. అసలు ఛార్జీల కంటే కొసరు ఛార్జీలు ఎక్కువయ్యాయి. ఈ నెల నుండి అన్ని బిల్లుల్లో 10 శాతం నుండి 50% వరకు సర్దుబాటు ఛార్జీలు భారం పడింది. జగన్ ప్రభుత్వం సామాన్యులు నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంపుదలను ప్రతిఘటించాలని వామపక్ష ప్రజా సంఘాలు కోరాయి. జూన్ 21వతేదీన ఛార్జీలు పెంపు కు నిరసనగా పార్వతీపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన ధర్నా నిర్వహిస్తున్నాం దీనిలో ప్రజలు అందరూ పాల్గొని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు పి. శ్రీనువాయుడు, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు బి. నర్సింగరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ న్యూడెమోక్రసీ నాయకులు రాజు గారు, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పి. రంజిత్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, ఐద్వా నాయకులు గౌరి, వెంకటమ్మ, శ్రామిక మహిళా సంఘం (సిఐటియు) నాయకులు వి.ఇందిర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమం : డిప్యూటీ మేయర్లు శ్రావణి, లయ



విజయనగరం కార్పొరేషన్ జూన్ 18 (ప్రభాత వార్త) : నగరంలోని 33వ డివిజన్ పరిధిలో ఆదివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజా స్పందనను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ నడిపేన శశి భార్గవి, జోనల్ ఇన్‌ఛార్జ్ ఎం.బాల బ్రహ్మారెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జ్ బొద్దాన అప్పారావు, స్థానిక కార్పొరేటర్ జీవీ రంగారావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేసిన

## దుండగులను కఠినంగా శిక్షించాలి

### – ఉమ్మడి జిల్లాల ఎయిమ్ కన్వీనర్ డిమాండ్



గుర్ల, జూన్ 18 (ప్రభాత వార్త) : జిల్లాలో ఎల్ కోట మండలం కొట్యాడ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కూల్చివేసిన దుండగులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయనగరం, మన్యం జిల్లా ఎయిఎమ్ కన్వీనర్ కెల్ల భీమారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు భారత దేశానికి అవమానకరం అన్నారు. ఈ ఘటన ను ప్రతి భారతీయ పౌరుడు ఖండించావాలి అన్నారు.భవిష్యత్ లో ఇటువంటి ఘటన లు పునరావృతం కాకుండా గ్రామంలో దళిత ప్రజలు ఐక్యతతో మెలిగి నేరస్థులకు శిక్ష పడేవరకు శాంతి యుతంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కలిసి నేరస్థులకు శిక్షలు పడే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు గ్రామంలో ఏదైనటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ ఘటనపై విజయనగరం, మన్యం జిల్లాల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## అరాచకాలను ఆపలేని మినిస్టర్ రాజీనామా చేయాలి



గంట్యాడ, జూన్ 18 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ఆపలేని హోమ్ మినిస్టర్ రాజీనామా చేయాలని మాజీ శాసన సభ్యులు గజపతినగరం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కె.ఎ.నాయుడు అన్నారు. మండలంలోని స్థానిక కొటారుబిల్లి కోడలు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ఆపాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలు వద్ద శుక్రవారం ఉదయం ఉప్పాడ అమర్నాథ్ ను అత్యంత దారుణంగా చంపేశారని. అభం శుభం తెలియని పిల్లవాడు చిరుప్రాయంలోనే తండ్రిని కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో కుటుంబానికి కొండంత అండగా నిలుస్తూ నాన్న లేని లోటును తీరుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారం లోకి వచ్చాక బీసీ వర్గీయులపై విచక్షణారహిత దాడులు జరుగుతున్నాయని ఉదంతం ఓ నిదర్శనమని వైకాపా పాలనలో శాంతిభద్రతలు అదుపుతప్పయని ఈ ప్రభుత్వం నేరాలను ప్రోత్సాహిస్తుందని అందుకే నానాటికి అమాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కోడలి లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రంది చిన్న రామునాయుడు, అల్లు విజయకుమార్, బూడి గాంధీ, రంగల కృష్ణ, పి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామభద్రపురంలో గడప గడపకు కార్యక్రమం

రామభద్రపురం, జూన్ 18 ప్రభాతవార్త) : మండలంలోని సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు రామభద్రపురం పంచాయతీలో గడప గడప కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరవుతారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని వైఎస్సార్ పార్టీ నాయకులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసంపై కొనసాగుతున్న విచారణ

ఎల్.కోట, జూన్18 (ప్రభాత వార్త) : మండలంలోని కొట్యాడ గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఈ విషయంపై ఇప్పటికే వేలిముద్ర నిపుణులు అంబేద్కర్ విగ్రహంపై పడిన వేలిముద్రలను సేకరించారు. వాటి ఆధారాలతో పాటు మరికొన్ని కోణాలలో నిందితులను పట్టుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నామని స్థానిక ఎస్ఐ గోవిందరావు మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా ధ్వంసం చేసిన అంబేద్కర్ స్థూపం వద్ద దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. జిల్లా నుండి ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఎక్కడ ధ్వాంసం చేసారో అక్కడే నూతన విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. దుండగుల్ని పట్టుకొని అరెస్ట్ చేయాలన్నారు. విగ్రహం ధ్వాంసం చేసిన వారిని పట్టుకొంటేటే విగ్రహాన్ని ప్రతిష్టించకుండా అడ్డుకున్న వారి సూచనల మేరకు సచివాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని దాచడం, విగ్రహం ఏర్పాటు చేసిన వారి కంటే ముందే కొట్యాడ మహేష్ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేయడం వంటి నాటకీయ పరిణామాలు చూస్తుంటే అనుమానంతో పాటు ఆశ్చర్యం కలుగుతుందని విగ్రహం ధ్వాంసం చేసింది ఎవరైనా సరే శిక్షించ వల్సిందేనని వారు డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు మేలు చేయాలనే సంకల్పంతో తన జీవితం ధారపోసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఇటు వంటి మహా నేత విగ్రహం ధ్వంసం చేయడం దేశద్రోహంతో సమానమని అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా మీడియా కన్వీనర్ పి.రాజేష్ అన్నారు.

## శివాలయం నిర్మాణానికి కమిటీ ఆమోదం



విజయనగరం కార్పొరేషన్, జూన్18 (ప్రభాత వార్త) : నగరంలో అలకానందకాలనీలో శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ఆవరణలో శివాలయం నిర్మాణానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు వింత ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 25వ ఆలయ వార్షికోత్సవం, గురు పౌర్ణమి రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శివాలయ నిర్మాణంపై చర్చించారు. శివాలయ నిర్మాణా నికి కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, కార్యదర్శి సి.హెచ్.వి.ప్రసాద్, కోశాధికారి జె.విజయకుమార్, జాయింట్ సెక్రటరీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

### – టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి డిమాండ్

### – బాపట్ల సంఘటనపై నెల్లిమర్లలో నిరసన



నెల్లిమర్ల,జూన్ 18 ప్రభాతవార్త) : రాష్ట్రంలో హత్యాకాండలను, అరాచకాలను నియంత్రించలేని వైసిపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో 15 ఏళ్ల పదో తరగతి బాలుడు అమర్నాథ్‌ను దుండగులు పెట్రోల్‌పోసి సజీవ దహనం చేసిన సంఘటనకు నిరసనగా జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి ఆధ్వర్యంలో తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు, నాయకులు స్థానిక రామతీర్థం జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులను చేతబట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వనజాక్షి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. తన అక్కాచెల్లెళ్లి వేధింపవద్దని వారించిన పాపానికి ప్రాణాన్ని పోగొట్టుకున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ట్యూషన్‌కు వెళ్తున్న బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించడం అత్యంత దారుణమైన సంఘటన అని ఆమె పేర్కొన్నారు.నిందితులను ఎన్‌కౌంటర్ చేస్తారా ? వెనుకేసుకుని వస్తారా ? అనే వేచి చూడాలని అన్నారు. బాపట్ల సంఘటనను నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని వనజాక్షి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం నియోజక వర్గ నాయకురాళ్లు చిల్ల పద్మావతి,బొంతు ఉమ, నెల్లిమర్ల నగర పంచాయతీ కమిటీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, కౌన్సిలర్ రామలక్ష్మి, యువ నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రదర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, తెలుగు యువత ప్రతినిధులు చందక ఆనంద్, పిన్నింటి కిషోర్, నల్లం శ్రీనివాసరావు, కళ్ల రాజశేఖర్,మద్దిల శ్రీను, ఎంపీటీసీ చిన్నంనాయుడు,కలిశెట్టి కన్నంనాయుడు,చందక గోవిందరావు, బయిరెడ్డి కళ్యాణ్, కలిశెట్టి శ్రీనివాసరావు, రాజుగారి వాసు,ముడిమంచి లక్ష్మణరావు, మహంతి శ్రీహరి,మజ్జికర, అప్పలరాజు, కిరణ్, పొడుగు కృష్ణవేణి, ఈపు మీనాక్షి, కళ్ల సత్యవతి, మద్దు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 24న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం



గరుగుబిల్లి, జూన్ 18 (ప్రభాత వార్త) : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 24వ తేదీ నుండి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వీలైనంత ఎక్కువ సర్వీసులు అందించాలన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకోవాలని, సమస్యలను సంబంధిత పోర్టల్లు నందు నమోదు చేయాలని, వాటిపై విచారణ నిర్వహించి, గ్రామంలో పర్యటించే మండల టీం ద్వారా సదరు సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ పెళ్లూరి సత్యలక్ష్మి కుమారి, ఈఓపీఆర్డీ లెంక గోపాలరావు, కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి భాస్కరరావు,ఉప్పల పెద కోటేశ్వరరావు, సూరు శ్రీనివాసరావు, గ్రామరెవెన్యూ అధికారులు తాతా రవికుమార్, నాగరాజు, జి.బాలబాబు, పిట్టా కామేశ్వరరావు, జోజీ, తదితరులుపాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



మక్కువ, జూన్ 18 (ప్రభాత వార్త) : మక్కువ మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న 1984–85 సంవత్సరాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనమయ్యారు. తాము చదువు కున్న పాఠశాల గురువులు రెడ్డి సూర్య నారాయణ, భూమి లక్ష్మణమూర్తి, రెడ్డి సత్యమూర్తి, ఎన్.లలిత కుమారి లకు సన్మానించారు. విద్యార్థులంతా మరలా కలిసి తాము చదువుకున్న రోజులలో మధురాను స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమలో స్వర్గస్తులైన గురువులకు, తోటి విద్యార్థులకు నివాళుల ర్పించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా మమ్మలను మర్చిపోకుండా గుర్తు చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని గురువులు అభినందించారు.

## సంక్షేమం, అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్

### – జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను



గుర్ల, జూన్ 18 (ప్రభాతవార్త) : సంక్షేమం,అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్ చిరునామా అని జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను పేర్కొన్నారు. శనివారం రాత్రి కొండగంగడైదు గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్ నిజమైన లీడర్ అని, గడప వద్దకే మంచి పాలన తీసుకువచ్చి ఆయన దేశంలోనే అత్యుత్తమ సీఎంగా చరిత్ర సృష్టించారని అన్నారు. మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేసి, హామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి నాంది పలికాయన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెవి సూర్య నారాయణ రాజు జెడ్పీటీసీ సీర అప్పల నాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కెంగువ మధు, వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు గ్రామ సర్పంచ్ గోవింద్ వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా బ్రిటన్‌ప్రధాని

## ఒక్కరోజు జరిపిన దాడుల్లోనే 105 మంది అరెస్టు, అక్రమ వీసాలపై బ్రిటన్ పిఎం రిషిసునాక్ ఉక్కుపాదం



**లండన్, జూన్ 18:** బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్ యుకె హోంశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా మారి ఒకరోజు దాడుల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్న అక్రమ వలసలను కట్టడిచేసే కార్యాచరణలో మంత్రి భాగస్వామి అయ్యారు. మొత్తం 20 దేశాలకు సంబంధించి 105 మంది విదేశీయులను అరెస్టుచేసారు. 43 ఏళ్ల రిషిసునక్ బుల్లెట్‌ప్రూఫ్ వెస్ట్‌తో బ్రెంట్, నార్త్ లండన్ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా ఒకరోజుమొత్తం వారితోకలిసి పనిచేయడంతో ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పనితీరును కూడా పరిశీలించారు. ప్రభుత్వం అక్రమ వలసలను కట్టడిచేయడం ప్రధాన లక్ష్యంగా భావిస్తోంది. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అక్రమవలసలను ముందు కట్టడిచేయాలని నిర్ణయించింది. అక్రమంగా వచ్చి పనిచేయడం అనేది ఇక్కడి వారికి ద్రోహంచేసినట్లవుతున్నదని, ఉపాధికోసం ఎదురుచూస్తున్న నిజాయితీ కార్మికులకు ద్రోహంచేస్తున్నట్లవుతున్నదన్నారు. అంతేకాకుండా వీరు ఎలాంటిపన్నులు కూడా చెల్లించడంలేదని అందువల్ల వీరు అక్రమ వలస ఉద్యోగులుగానే పరిగణిస్తామని బ్రిటన్ హోంశాఖ మంత్రి స్యుయెల్లా బ్రేవర్‌మాన్ అన్నారు. చట్టబద్ధమైన అనుమతులతో దేశంలో ఉంటే పర్వాలేదని, అంతేకానీ దేశంలో క్రిమినల్ గ్యాంకులకు స్థానం లేదని బ్రేవర్‌మాన్ ఈసందర్భంగా చెప్పారు. ఎన్నికైన సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని, అందువల్లనే దేశవ్యాప్తంగా అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు. అక్రమ వలసలు, అక్రమంగా వస్తున్న వలసజీవుల పడవలనుసైతం అరికడతామని ఆయన పేర్కొన్నారు. మా సరిహద్దులు, చట్టాలను ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలుంటాయన్నారు. బ్లాక్‌మార్కెట్ ఉపాధి అనేది వలసజీవులకు ఆకర్షణీయంగా మారుతోందని, అంతేకాకుండా బ్రిటన్ లోనికి అక్రమ ప్రసమాదకర ప్రవేశాలకు ఊతం ఇస్తోందన్నారు. ఒక్కరోజులోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 105 మందిని అరెస్టు చేసారని, మొత్తం 159 చోట్ల నిర్వహించిన దాడుల్లో అనేకమంది వీసాల్లేకుండానే పనులుచేస్తున్నట్లు తేలింది. అరెస్టుచేసినవారిలో 40 మందిని హోంశాఖ పెండింగ్‌లో ఉంచింది. వారిని యుకెనుంచి పంపించాలనే నిర్ణయించింది. మిగిలిన అనుమానితులను ఇమిగ్రేషన్ బెయిల్‌పై విడుదలచేసింది. దీనితో యుకెనుంచి అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు దోహదంచేసింది. మొత్తం 20 మంది వివిధ దేశాలవారు ఎలాంటి చట్టబద్ధమైన వీసాలు లేకుండా యుకెలో ఉంటున్నారని, వీరిని ఆదేశాలు కూడా గుర్తించడంలేదని బ్రిటన్ హోంశాఖ వెల్లడించింది. 2023 మొదటి త్రైమాసికంలోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 1303 ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులునిర్వహించాయి. గత ఏడాదికంటే 57శాతం ఈ దాడులుసోదాలు పెరిగాయి. రిషిసునక్ తన ప్రణాళికలను గత ఏడాది డిసెంబరునుంచి ప్రారంభించిన తర్వాత అక్రమ వలసలతో వస్తున్న పడవలను కూడా నిలిపివేసారు. గత ఏడాదికంటే ఈ అక్రమ వలసల అరెస్టులు కూడా రెట్టింపు అయినట్లు హోంశాఖ వెల్లడించింది. వీరంతా రెస్టారెంట్లు, కార్‌వాష్‌లు, నెయిల్ బార్లు, బార్బర్‌షాపుల్లో పనిచేస్తున్నట్లు తేలింది.

# తమిళనాట హీరో విజయ్ సొంతపార్టీ!

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ?



**చెన్నై:** తమిళనాట సినిమా హీరోలు రాజకీయ పార్టీలు పెట్టడం ఇటీవలికాలంలోపెరిగిపోయింది ఇప్పటికే తమిళనాడులో కమల్‌హసన్ పిఎన్ఎం పేరుతో ప్రత్యేక పార్టీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మరికొందరు కూడా రాజకీయ పార్టీలో ప్రముఖ స్థానాల్లో కొనసాగుతున్నారు. కోలివుడ్ స్టార్లలో దళపతి విజయ్‌జోసెఫ్ కూడా ఒకరు. తమిళనాడులోనే కాకుండా యూత్‌లో ఆతనికి మంచి క్రేజ్ ఉంది. 60కిపైగా చిత్రాలుచేసినా ఎన్నో సూపర్‌హిట్‌స ఖాతాలో వేసుకన్న విజయ్ లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు. సామాజిక రాజకీయ సందేశాలు ఇచ్చే సినిమాలు చేయడంలో ఆయన ముందుంటారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న నటుడిగాపేరుతెచ్చుకున్న విజయ్ రాజకీయాలపై అప్పుడప్పుడూ ప్రత్యక్షంగా, పరోక్షంగా స్పందిస్తుంటారు. తాజాగా పదోతరగతి, ఇంటర్‌లలో అత్యధిక మార్కులు తెచ్చుకున్నవారిని చెన్నైలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలగురించి మాట్లాడారు. నేటివిద్యార్థులే రేపటి ఓటర్లు అని విద్యార్థులంతా ఇంటికి వెళ్లాక డబ్బుతీసుకోకుండా ఓట్లువేయాలని తల్లితండ్రులకు చెప్పాలని సూచించారు. డబ్బు తీసుకుని ఓటువేసే పద్ధతిని మార్చాలని పిలుపునిచ్చారు. డబ్బుతీసుకుని ఓటువేస్తే మనవేలితో మన కంటినే పొడుచుకుంటున్నట్లవుతుందంటూ ఆయనచేసిన వ్యాఖ్యలు తమిళనాడులో చర్చనీయాంశం అయ్యాయి. రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశ్యంతోనే విజయ్ ఈ వ్యాఖ్యలు చేసారని తెలుస్తోంది. 2016లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు చూస్తున్నారు. ఇందుకోసం సొంతంగా పార్టీకూడా ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నారట. ప్రస్తుతం ఆయనచేతిలో పలు సినిమాలున్నాయి. వెంకట్‌ప్రభు దర్శకత్వంలోచేసే సినియాయే ఆయనకు చివరిసినిమా అవుతుందని తెలుస్తోంది. ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీఇవ్వబోతున్నారని తాజా వార్తలు వస్తున్నాయి.

# మత్తులో ఉన్న యువతిని ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం

## బ్రిటన్‌లోని కార్డిఫ్‌లో భారత యువకుడిపై కేసు నమోదు



**లండన్,జూన్ 18:** పబ్‌లో మద్యం తాగి అంతగా స్పృహలోలేని మహిళపై అత్యాచారంచేసిన ప్రీత్ వికాల్ అనే భారత సంతతి విద్యార్థిని యుకె పోలీసులు అరెస్టుచేసారు. మద్యం మత్తులో స్పృహతప్పి ఉన్న బాధితురాలిని ప్రీత్ తనభుజాలపై ఎత్తుకెళుతోన్న ఒక విడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ప్రీత్ వికాల్ గత ఏడాది జూన్‌లో ఈ అకృత్యానికి పాల్పడినట్లు తేలింది. కార్డిఫ్‌లోని తన ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసాడని పోలీసులు తెలిపారు. ప్రీత్, బాధితురాలు వేరువేరు స్నేహితులతో కలిసి పబ్‌కువెళ్లారు. అక్కడే వారు ఒకరినొకరు కలుసుకున్నారు. బాధితురాలు అతిగా మద్యం సేవించింది. మత్తులో ఉంది. ఆమె క్లబ్‌నుంచి బయటకు వచ్చినపుడు వికాల్ ఎదురయ్యాడు. ఇద్దరూమాటల్లో నిమ్నగమై తమతో వచ్చిన స్నేహితులనుంచి దూరంగా వెళ్లారని అప్పుడే ప్రీత్ వికల్ ఆమెను తనభుజాలపై మోస్తున్న విడియో ఆన్‌లైన్‌లో దర్శనం ఇచ్చింది. కార్డిఫ్ రోడ్లమీదుగా తన ఫ్లాట్‌కి తీసుకెళ్లడం అందులో కనిపించింది. ఇద్దరూ నడుచుకుని వస్తుండగా మత్తులో ఉన్న ఆమెప్రీత్ వికల్‌ను ఆధారంగా చేసుకుంది. సిసిటివిఫుటేజిలో ప్రీత్ వికాల్ బాధితురాలిని తన భుజాలపై తీసుకుని సిటీ సెంటర్‌నుంచి బయటకు వస్తున్నట్లు రికార్డయిందని సౌత్‌వేల్స్ పోలీసులు చెప్పారు. మత్తులో ఉన్న యువతిపై అత్యాచారం చేయడంతోపాటు ఫోటోలు తీసి తన స్నేహితులకు పంపించాడని పోలీసులు తెలిపారు. తదనంతరం ఈ మహిళ పోలీసు అధికారులకు మొత్తం వివరాలను అందించింది. సిసిటివి ఫుటేజిల్లో ఫోటోలను పరిశీలించి వికాల్‌ను పట్టించింది. అత్యాచారం సమయంలో పూర్తిగా అచేతనంగా ఉండిపోవడంతో ప్రతిఘటించలేకపోయినట్లు ఆమె తెలిపింది. సెక్యూరిటీ కెమేరా ఫుటేజితోపాటు ఆ మహిళతో పంచుకున్న ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్ పోలీసులకు ప్రీత్ వికాల్‌ను పట్టించింది.

# అనైతిక చర్యలకు పాల్పడుతున్న విదేశీయుల అరెస్టు



**బెంగళూరు, జూన్ 18:** కర్ణాటక రాజధాని నగరంలో నగర పోలీసులు ముందు రోజురాత్రి ఆకస్మిక దాడులు సోదాలు నిర్వహించారు. అత్యంత ప్రముఖ వీధులుగా ఉన్న ఎంజిరోడ్డు, బ్రిగేడ్ రోడ్డు,చర్చిస్ట్రీట్ వంటి ప్రాంతాల్లో కొందరు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంపై ఈ సోదాలు నిర్వహించారు. సెంట్రల్ డివిజన్ పోలీసులకు వచ్చిన సమాచారంతో కొంతమంది డ్రగ్స్ విక్రయాలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. విదేశీ యులను కొందరిని అదుపులోనికి తీసుకున్నారు. అంతేకాకుండా వీరంతా రోడ్లపక్కన నుంచి కస్టమర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నట్లు తేలింది. మొత్తం 25 మంది ఆఫ్రికా దేశీయులు మహిళలు, పురుషులను అదుపులోనికి తీసుకుని వారిని నార్కొటిక్స్ పరీక్షలకు పంపించారు. సెంట్రల్ డివిజన్ డిప్యూటికమిషనర్ శ్రీనివాసగౌడ అధ్వర్యంలో డిసిపి, ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు, ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, పది మంది పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది మహిళా సిబ్బంది, మరో 20 మంది పురుష ఉద్యోగులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఆరుగురిని ఈ సందర్భంగా అదుపులోనికి తీసుకుని వారంతా ఎన్‌డిపిఎస్ చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తేలిందన్నారు. ఒక మహిళను ఐపిసి సెక్షన్ 353 మంది బుక్‌చేసినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరి వీసా కూడా కాలం చెల్లిందని, మొత్తం 26 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరందరినీ ఎన్‌డిపిఎస్ చట్టంపరిధిలో డ్రగ్స్ తీసుకున్న నేరంపైనే అదుపులోకి తెచ్చామన్నారు. ఒకరు భారతయులు కాగా మిగిలిన వారంతా కూడా ఆఫ్రికా జాతీయులే ఉన్నట్లు శ్రీనివాసగౌడ చెప్పారు. కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసులు నమోదు చేసారు.

# పదివేల రుణం ఘర్షణలో ఇద్దరు మహిళల హత్య

**న్యూఢిల్లీ, జూన్ 18:** పదివేల రూపాయల రుణాల వసూలుకు సంబంధించి ఇద్దరు సోదరీలను కాల్చి హత్యచేసిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు వివరాలప్రకారం 15నుంచి 20 మంది సాయుధ దుండగులు ఆర్‌కెపురంలోని అంబేద్కర్‌బస్తీకి తెల్లవారుఝామున నాలుగు గంటలకు వచ్చారు. తలుపులు కొట్టి ఇటుకలు విసిరారు. ఎవ్వరూ తలుపులు తీయకపోవడంతో వారు ఆప్రాంతం వదిలివెళ్లారని భావించారు. విపరీతంగా రాల్లురువుతున్నా వారు మాత్రం ఆ ప్రాంతంలో గాలించారు. ఇంటి యజమాని లలిత్‌కోసం ఆగంతకులు కాపుకాచి ఉన్నారని, ఆతని ఇద్దరి సోదరీమణులతోకలిసి ఇంటి బయటకు వచ్చి ఆగంతకులకోసం ఆరాతీసినట్లు చెప్పారు. వీరంతా వెనువెంటనే అక్కడకు చేరి కాల్పులుజరిపారని అన్నారు. 30 ఏళ్ల పింకీ, 29 ఏళ్ల జ్యోతిలపై చాతిలోను, కడుపులోను కాల్పులుజరిపారు. సమీపంలోనే ఉన్న ఎస్‌జె ఆసుపత్రికి తరలించినా తీవ్రగాయాలు కావడంతో అప్పటికే చనిపోయిటన్లు వైద్యులు తెలిపారు. మరో బుల్లెట్ లలిత్‌మీదుగా దూసుకువెళ్లింది. అయితే తృటిలో తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉంటున్న దేవ్‌తో సొమ్ముల సందర్భంగా కొంతకాలంనుంచి ఘర్షణలు జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు. వాయవ్యఢిల్లీ పోలీస్ డిసిపి మనోజ్ కథనం ప్రకారం ఉదయం 4.40 గంటలకు ఆర్‌కెపురం పోలీస్ స్టేషన్‌నుంచి కాల్ వచ్చిందని, అంబేద్కర్‌బస్తీలో ఇద్దరు మహిళలను కాల్చివేసినట్లు తెలిపారన్నారు. ముగ్గురునిందితులు అర్జున్; మైఖేల్, దేవ్‌లు ముగ్గురునీ అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈసంఘటనతో ఢిల్లీలో శాంతిభద్రతలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందని సీఎం కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. ఢిల్లీప్రజల్లో పూర్తి అభద్రతా భావం పెరిగిపోయిందన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కాకుండా ఆప్ ప్రభుత్వంచేతిలో శాంతిభద్రతల విభాగం ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. బిజెపి నేత ఎంపి మనోజ్‌తివారి మాట్లాడుతూ ఈసంఘటనపై రాజకీయాలు తగదని ప్రజలకిచ్చిన హామీలు పూర్తిచేయలేనివారు మాట్లాడితే ప్రయోజనం ఏమిటని ఆయన అన్నారు.



# రోడ్డుప్రమాదంలో టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ మృతి



**పెన్సిల్వేనియా,జూన్ 18:** ప్రముఖ టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ కారుప్రమాదంలో చనిపోయినట్లు ఆమె తల్లి ప్రకటించింది. అమెరికాలోని పెన్సిల్వేనియా ప్రాంతంలోనే 35 ఏళ్ల టిక్‌టాక్‌ట్టర్ ఈస్‌వర్త్ తన స్నేహితునితో కలిసివెళుతుండగా కారుప్రమాదం సంభవించిందని ఈప్రమాదంలో తనకుమారుడు చనిపోయినట్లు ఆతని తల్లి జానెట్ వెల్లడించారు. ఆతడితోపాటు ఒక స్నేహితుడు కూడా కారులో ఉన్నారని, మరో వాహనం వచ్చి ఢీకొనడంతో ఈప్రమాదంలోచనిపోయాడని ఆమె వివరించింది. సిండర్‌కౌంటీలోని కౌంటీలైన్‌రోడ్డు రూట్11 క్రాసింగ్ ఇంటర్‌సెక్షన్‌వద్ద ఈప్రమాదం చోటుచేసుందని ఆమె తెలిపింది. 35 ఏళ్ల కంటెంట్‌క్రియేటర్‌కు ఐదు లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు. ఆతని మరణం తర్వాత టిక్‌టాక్‌లో ఆతని పోస్టును కొనసాగించేదిలేనిదీ చెప్పలేమని ఆమె తల్లి చెప్పింది. పోలీసుల నివేదికలో కార్ల్ ప్రమాద స్థలంలోనే చనిపోయాడని, తీవ్రస్థాయి గాయాలవల్లనే చనిపోయినట్లు తెలిపారు. తమ అభిమాన టిక్‌టాక్‌స్టార్ చనిపోవడంతో ఆతనికున్న ఫాలోవర్లు అందరూ సంతాప సందేశాలతో పోస్టులు పెట్టారు. అత్యంత ఆప్తమిత్రుడిని కోల్పోయామని వారు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# కాల్‌సెంటర్ సాయంతో విదేశీయుల నిలువుదోపిడీ

## అమెరికా, ఉగాండా, కెనడా పౌరులనుంచి 20 మిలియన్ డాలర్ల వసూళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 18:** కాల్‌సెంటర్‌లు ఏర్పాటు చేసుకుని వాటి సాయంతోనే అమెరికా, ఉగాండా దేశాలకు చెందిన అనేకమంది పౌరులను సుమారు 20 మిలియన్ డాలర్లవరకూ మోసం చేసిన రాకెట్‌ను పోలీసులు భగ్నంచేసారు. మొత్తం ఆరుగురు వ్యక్తులు ఈరాకెట్‌లో ఉన్నారు. ఢిల్లీ పోలీసులు ఉగాండా, కెనడాల పోలీసుల సాయంతో నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు భారతీయులు, ఉగాండా, కెనడాలనుంచి ఒక్కొక్కరుచొప్పున ఈ రాకెట్‌సభ్యులుగా ఉన్నారు. అమెరికా ఎఫ్‌బిఐ, ఇంటర్‌పోల్ సాయంతో ఈఆపరేషన్ కొనసాగించారు. గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందినవారు నలుగురున్నారు. వీరిని వట్సాల్ మెహతా, పార్థ అర్మాకర్, దీపక్ అరోరా, ప్రశాంత్‌కుమార్‌లుగా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో మెహతా ఈ రాకెట్‌కు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరిస్తున్నట్లు తేలింది. అర్మాకర్ ఉగాండా, భారత్‌లలో కాల్‌సెంటర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలర్లు అమెరికాలోని కొన్ని ఎంపికచేసిన నంబర్లకు ఫోన్‌చేసి యాంటిడ్రగ్స్ ఏజెన్సీ, డ్రగ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన అధికారులుగా ఫోజులిచ్చి వారినుంచి భారీగా సొమ్ములు గుంజినట్లు తేలింది. కొన్ని కేసుల్లో కాలర్లు కొందరికి ఫోన్‌చేసి వారి పేర్లు చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో ఉన్నాయని, తనిఖీల్లో అమెరికా మెక్సికో సరిహద్దుల్లో అభ్యంతరకరమైన చిత్రాలు లభించాయని బెదిరిస్తూ వచ్చారని, దీనితో భారీ మొత్తంజరిమానాలుగా చెల్లించాలని లేని పక్షంలో తీవ్రస్థాయి పరిస్థితులు ఎదుర్కోనాల్సి ఉంటుందని చెప్పేవారని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

# ఖుష్బు,గవర్నర్‌లను దూషించిన డిఎంకె నేత బహిష్కరణ



**చెన్నై, జూన్ 18:** తమిళనాడులోని అధికార డిఎంకె పార్టీనుంచి ఒక నాయకుడిని బహిష్కరించారు. బిజెపి నాయకురాలు ఖుష్బుసుందర్, గవర్నర్ ఆర్ఎన్‌రవిలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై పార్టీ తీవ్రంగా స్పందించింది. గత జనవరిలో రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్‌రవికి హెచ్చరికలుచేసిన శివాజీ కృష్ణమూర్తి మళ్లీ గవర్నర్‌పైనా, ఖుష్బూసుందర్‌పైనా వ్యాఖ్యలుచేసినట్లు విడియోలు హల్‌చల్‌చేసాయి. ఆసమయంలో పార్టీ ఆతడిని సస్పెండ్‌చేసింది. ఈ సారి ఖుష్బు తనపై చేసిన వ్యాఖ్యలను సీఎం స్టాలిన్‌కు ట్యాగ్‌చేస్తూ మీకుటుంబంలో ఎవరిపైనా అయినా ఈవ్యాఖ్యలుచేస్తే మీరు సహిస్తారా అని ట్వీట్‌చేసారు. ఆతడు నన్ను అవమానించడమే కాకుండా గొప్పనాయకుడయిన మీ తండ్రి, ముఖ్యమంత్రి అయిన మిమ్మల్ని కూడా అవమానించాడని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ శివాజి కృష్ణమూర్తి నిరంతర నేరగాడుగా పేర్కొంటూ తక్షణమే చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు. గత జనవరిలో కూడా ప్రభుత్వం రాసిచ్చినప్రసంగం కాదని సొంతంగా చేసిన ప్రసంగంపై శివాజీ కృష్ణమూర్తి ధ్వజమెత్తారు. గవర్నర్ తన ప్రసంగంలో అంబేడ్కర్‌ప్రస్తావనను తీసుకురాలేదని మండిపడ్డారు. ఇదే వైఖరితో ఉంటే తాను ఆయనపై ఎందుకు దాడిచేయకూడదని ప్రశ్నించారు. గవర్నర్ రవి కాశ్మీర్‌కు వెళ్లితే అక్కడకు మేం ఉగ్రవాదులను పంపిస్తామని, వారే ఆయన్ను చూసుకుంటారని చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో బిజెపి, డిఎంకెలమధ్య తీవ్ర వాగ్యుద్ధమే జరిగింది. దీనితో శివాజీని పార్టీనుంచి సస్పెండ్‌చేసింది. ఈసారి పార్టీ ఆయన్ను బహిష్కరిస్తున్నట్లుప్రకటించింది.

# పిఎస్‌యుల్లో రెండులక్షల ఉద్యోగాలు తొలగించిన మోడీ సర్కార్

## నిరుద్యోగంపై మోడీ ప్రభుత్వాన్ని దునుమాడిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోని నిరుద్యోగసమస్యతపై కేంద్రంపై తరచూ విరుచుకుపడుతున్న కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలనుంచి రెండు లక్షల ఉద్యోగాలను తొలగించడం ఏరకమైన ప్రగతి అవుతుందని ప్రశ్నించారు. ప్రగతిశీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కేవలం కొంతమంది క్యాపిటలిస్టు మిత్రుల ప్రయోజనం కోసం యువకుల ఉపాధి అంశాలపై కేంద్రం నీళ్లు చల్లుతున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలు (పిఎస్‌యులు) దేశానికి గర్వకారణమని వాటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. ప్రగతి శీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోతాయా అని అన్నారు. పిఎస్‌యులలో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉంటే 2022లో 14.6 లక్షలకు పడిపోయిందని, ఉద్యోగాలు తగ్గించడమే దేశ ప్రగతి అనుకోవాలా అని అన్నారు. బిఎస్ఎన్ఎల్‌లో 1,81,127మంది ఉద్యోగాలు కోల్పోయారని, సెయిల్‌లో 61,928, ఎంటిఎన్ఎల్‌లో 29,140, ఎఫ్‌సిఐలో 28,063, ఒఎన్‌జిసిలో 21,120 మంది ఉద్యోగాలు కోల్పోయారని ఒక ట్వీట్‌లో రాహుల్‌పేర్కొన్నారు. యువతకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ బిజెపి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రాహుల్ నిలదీశారు. ఉద్యోగాల కల్పనకు బదులు రెండులక్షలకుపైగా ఉద్యోగాలను తగ్గించిందన్నారు. అన్నింటికంటేముఖ్యంగా సంస్థల్లో కాంట్రాక్టు నియామకాలు రెట్టింపు అయ్యాయని, కాంట్రాక్టు ఉద్యోగులను పెంచడం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన రిజర్వేషన్ హక్కులను తుంగలో తొక్కడం కాదా అని ఆయన నిలదీశారు. ఈ కంపెనీలను ప్రైవేటీకరణచేసే కుట్రకాదా అని అన్నారు. పారిశ్రామికవేత్తల రుణాలు రద్దుచేయడం, పిఎస్‌యులనుంచి ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించేయడం ఎలాంటి అమృత్‌కాల్ అవుతుందని రాహుల్ విమర్శించారు. నిజంగానే ఇది అమృత్‌కాల్ అయితే ఉద్యోగాలు ఎందుకు మాయం అవుతున్నాయన్నారు. దేశంలో రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిందని, కొద్దిమంది పారిశ్రామిక మిత్రులకోసం లక్షలాదిమంది యువకుల ఆశలకు ప్రభుత్వం గండికొట్టిందని రాహుల్ ఆరోపించారు. పిఎస్‌యులకు ప్రభుత్వం అండగా నిలిచి అనువైన వాతావరణం కల్పించే ఆసంస్థలే ఆర్థికంగా బలపడి ఉద్యోగాలకల్పన జరుగుతున్నదన్నారు. పిఎస్‌యులంటే దేశం దేశప్రజల ఆస్తి అని వాటినిప్రోత్సహిస్తేనే దేశం ప్రగతిమార్గాన్ని పట్టినట్లు అవుతుందని రాహుల్ అన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-88

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, జూన్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,480 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,660 మంది కోలుకోగా 1925 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,895 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 81,69,654కి చేరగా,80,20,959మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలుకోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,858కి చేరింది.అందులో 68,33,790 మందికోలుకున్నారు.71,938మంది మరణించారు.

# రెజ్లర్ల నిరసన ప్రదర్శనను నీరుగారుస్తున్న బిజెపి నేతలు బబిత ఫొగట్, తిరథ్ రాణా

## ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షిమాలిక్



**న్యూఢిల్లీ, జూన్ 18:** బిజెపి నాయకురాలు, మాజీ కామన్‌వెల్త్ గేమ్స్ స్వర్ణపతక విజేత బబిత ఫొగట్ తమ నిరసన ప్రదర్శనను బలహీనపరచడానికి స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ రెజ్లర్లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ ఆదివారం ఆరోపించారు. తొలుత జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడానికి బబిత, మరొకరు బిజెపి నాయకుడు తీరథ్‌రాణా అనుమతి తీసుకున్నారని, ఆ తర్వాత రెజ్లర్ల ప్రదర్శనను నీరుగార్చేలా వ్యవహరిస్తూ ఈ చోటు రాజకీయ పార్టీలు, నాయకులు తమ నిరసన ప్రదర్శనలు చేయడానికి ఉద్దేశించినదని అంటూ పనికిరాని సలహాలు ఇవ్వడం మొదలుపెట్టారని ఆరోపిస్తూ సాక్షి మాలిక్, ఆమె భర్త సత్యవర్త్ కేడియన్ శనివారం ఆన్‌లైన్ విడియో పోస్టు చేశారు. రెజ్లర్లను తొలుత నిరసన ప్రదర్శన చేయడానికి బిజెపి నాయకుడు తీరథ్‌రాణా, బబిత ప్రేరేపించారని, అయితే ఆ తర్వాత వారే రెజ్లర్ల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా, వారిని బలహీన పరిచేలా వ్యవహించారు. పైగా రెజ్లర్లు దేశానికి ఎంతో గౌరవం తెచ్చారని, అలాగే క్రీడాకారులపై బిజెపికి అపారమైన గౌరవం ఉందన్నారు. తాను కూడా వారిని ఎంతో గౌరవిస్తానని, తాను సర్వదా క్రీడాకారులకు మద్దతుగా ఉంటానని ఒక విడియోలో అన్నారు. పదవీ విరమణ చేయనున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రెజ్లర్లను లైంగికంగా వేధించారని, ఆయనను అరెస్టు చేయాలని అగ్రశ్రేణి రెజ్లర్లు సాక్షిమాలిక్, వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్ పునియా డిమాండ్ చేశారు. రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయడానికి అక్కడి పోలీసుస్టేషన్ నుంచి బబిత, రాణా అనుమతి తీసుకున్నట్లు సత్యవర్త్, సాక్షి ఓ లేఖలో తెలిపారు. ఆదివారం సాక్షిమాలిక్ సామాజిక మాధ్యమాల్లో ఓ ట్వీట్ చేస్తూ.. తీరథ్ రాణా, బబిత ఫొగట్ మొదట రెజ్లర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం వారు తమ స్వార్థం కోసం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అయితే సాక్షి ఆరోపణలను రాణా తోసిపుచ్చారు.

# ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి



**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ) జూన్ 18, ప్రభా తవార్త:** సినిమా ఇండస్ట్రీలో నృత్య దర్శకునిగా ఎన్నో సినిమాలకు వ్యవహరించిన రాకేష్ మాస్టర్ ఆదివారం సికింద్రాబాద్ ప్రాంతం లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు 15వందల సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన ఆయన ఎంతో మంది జూనియర్స్‌కి సినిరంగంలో నృత్య దర్శకునిగా శిక్షణనిస్తూ వారు ఇండస్ట్రీలో నిలబడేలా కృషిచేశారు. 2002లో బోరబండలోని సైట్ 3 శివగంగానగర్‌లో ప్రభుత్వం నిర్మించిన గృహసముదాయంలో ఇంటిని కొనుగోలు చేసుకుని నివసిస్తూన్నాడు. ఇతని భార్య పేరు లక్ష్మి, కొడుకు రాజేష్, కూతురు రిషికా లతో కలిసి ఉంటున్నాడు. ఇతనికి సినీ రంగంలో ఎంతటి వారినైనా విమర్శించడం వెన్నతో పెట్టిన విద్య, ఇటీవల విశాఖ పట్నంలో ఓ ప్రవేటు యార్డ్ ఫీలిం షూటింగ్ కోసం వెళ్ళి ఆదివారం నగరానికి చేరుకోగా అప్పటికే అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నం చేసినప్ప టికి ఆరోగ్యం సహకరించక ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన పార్థవ దేహం బోరబండలోని స్వగృహానికి తరలించారు. అతని అభిమానులు బంధు మిత్రులు పార్థవ దేహం వద్ద నివాళులు అర్పించారు.

# మన్ కీ బాత్ ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రధాని మోడీ ఒక్కరే: ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూన్ 18 ప్రభాతవార్త:** 'మన్ కీ బాత్' ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రపంచంలోనే ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ పార్టీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ 102వ మన్ కీబాత్' కార్యక్రమానికి డాక్టర్ కె.లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. 9 సంవత్సరాల తన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రజలు ఏ విధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలో వివరించే ప్రయత్నంచేశారన్నారు. మన్ కీ బాత్ ద్వారా సామాజాన్ని ప్రభావితం చేసే పలు అంశాలపై ప్రజలతో పంచుకుంటూ విద్యార్థులు, యువత, మహిళలు,రైతులకు, కార్మికులు, పెద్ద కూలీలకు ప్రతిఒక్కరికి స్ఫూర్తినికలిగించేఅంశాలనుఈకార్యక్రమంద్వారావెలుగులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డా.సీదిరికి ఘనస్వాగతం

పలాస, జూన్ 18, ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 1వ వార్డులో కౌన్సిలర్ దున్న సత్యం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. మంత్రి డాక్టర్ సీదిరికి 1వ వార్డు ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మంత్రి అప్పలరాజు పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతి కుటుంబానికి వచ్చే సంక్షేమ పథకాలు వివరాలు ప్రతి గడపకు వచ్చి వివరించి ప్రతి అక్క చెల్లెమ్మను పలకరించి వెళ్లాలనే ఉద్దేశ్యంతో నేడు మీవార్డుకు వచ్చానని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల మీకు రావల్సిన సంక్షేమ పథకాలు రాలేనివారు తమ వినతులు ఈ సమావేశం అనంతరం అందిస్తే వాటిని అక్కడి కక్కడే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సొంత ఇల్లు లేనివారికి ఇల్లు రాకపోతే తక్షణమే మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు అమలు గురించి తెలుసుకుని ఏవైనా సమస్యలుంటే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం కల్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పివిసతీష్‌కుమార్, వైస్‌చైర్మన్లు మీసాల సురేష్, బోర బుజ్జి, పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ భవానీ శంకర్, పట్టణ మున్సిపల్ విప్ దుర్గా శంకర్‌పండా, జెసిపి కన్వీనర్ బడగల బల్లయ్య, స్పోక్స్ పర్సన్ శిష్టు గోపి, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్లు, ముఖ్యనాయకులు, గృహసారధులు, బూత్ కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, మున్సిపాలిటీ స్థాయి సోషల్ మీడియా సభ్యులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాశీవిశ్వేశ్వర ఆలయంలో వరుణయాగం

పలాస, జూన్ 18, ప్రభాతవార్త



వర్షాలు లేక అగ్ని కీలలు లాంటి ఎండలతో వ్యవసాయ భూములు బీటలు వారుతున్న వేళ వరుణదేవుడు కరుణించి పంటలు పండేందుకు గానూ వర్షాలు పడాలని కోరుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో వార్డు కౌన్సిలర్ సర్వాన గీతారవి ఆధ్వర్యంలో వరుణయాగం చేశారు. అనంతరం పూజారుల మంత్రోచ్చరణల నడుమ స్త్రీలు పెద్దఎత్తున పాల్గొని బిందెలతో గంగను తెచ్చి పరమ శివునికి జలాభిషేకం చేశారు. వేకువజామున ప్రారంభమైన యాగానికి వరుణుడు కటాక్షించాలని కోరుతూ రైతులు పెద్దఎత్తున శివనామస్మరణలతో తమ భక్తిని చాటుకున్నారు.

# క్షతగాత్రునికి ఆర్థిక సహాయమందించిన భగత్‌సింగ్ ఛారిటబుల్ ట్రస్ట్

కొత్తూరు, జూన్ 18, ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామానికి చెందిన పల్ల దానయ్య కుమారుడు పల్ల రాము ఇటీవల ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారు. గాయాలపాలైన పల్ల రాము నిరుపేద కుటుంబానికి చెందిన వాడు. అయినా కానీ మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. ఇదిలా ఉండగా నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని తెలుసుకున్న భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మెరుగైన వైద్యం కోసం తమ ట్రస్ట్ తరపున నిరుపేద కుటుంబానికి చెందిన పల్ల రాముకు రూ.20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ క్షతగాత్రుని తండ్రికి చెక్కును అందజేసినట్లు ట్రస్టు సభ్యులు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు క్షతగాత్రుని తండ్రి పల్ల దానయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పవన్‌కళ్యాణ్ పొలిటికల్‌గా కమెడియన్ !

## వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, జూన్ 18, ప్రభాతవార్త



పవన్‌కళ్యాణ్ సినిమా రంగంలో హీరో అని కానీ పొలిటికల్‌గా కమెడియన్ అని ఎప్పటికీ నాయకుడు కాలేడని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ 2013 నుంచి ఇప్పటి వరకు తన రాజకీయమంతా ప్యాకేజీల చుట్టూ తిరిగిందని, ప్రజల పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత లేనివాడు ఏనాడు రాజకీయంగా ఎదగలేడని రవికుమార్ అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు గంపగుత్తగా ఓట్లు వేయించి, అలాగే 2019లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవాలని జనసేన ఒంటరిగా పోటీ చేయడమే కాకుండా, సంప్రదాయకంగా వైఎస్సార్‌సీపీకి మద్దతునిచ్చే ఎస్సీ, ఎస్టీ ఓటర్లను చీల్చడానికి బిఎస్‌పితో పొత్తు పెట్టుకుని మాయావతి కాళ్లు పట్టుకున్నాడని, ఇప్పుడు 2024లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని ప్రగల్భాలు పలుకుతున్నారని ఇవన్నీ ప్యాకేజీ కోసం కాకపోతే మరెందుకు అని చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. ఇపుడు షూటింగ్ విరామంలో వారాహి యాత్ర చేస్తూ రోజుకో మాట మాట్లాడుతున్నాడని, పార్టీని ముందుకు తీసుకువెళ్లే దమ్ములేక నన్ను అసెంబ్లీలోకి రాకుండా ఎలా ఆపుతారో చూస్తానని అంటున్నాడని, అసెంబ్లీలో అడుగు పెట్టడానికి పార్టీ ఎందుకు పెట్టాలని, కెఎ పాల్ అన్నట్లు 9 పార్టీలతో ఎందుకు పొత్తు పెట్టుకోవాలని, 3 ఎన్నికల దాకా ఎందుకు ఆగాలని, రవికుమార్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పల ఈశ్వరరావు, పుచ్చ రాజారావు, గురుగుబెల్లి భాస్కరరావు, చింతాడ రాఘవేంద్ర, పేడాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జెండా దిమ్మ విరగ్గొట్టడంతో ఉద్రిక్తత

మందస, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలో బాలిగాం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మ విరగ్గొట్టిన సంఘటన అర్ధరాత్రి జరిగింది. తెల్లవారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో మాజీమంత్రి గౌతు శివాజీ సంఘటన స్థలానికి చేరుకున్నారు. యధావిధిగా జెండా దిమ్మను నిర్మించేందుకు సన్నాహాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని అడ్డుకునేందుకు శక్తియుక్తుల ప్రయత్నం చేశారు. వెనుకడుగు వేయకుండా పనులు పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ జెండాను అదే స్థలంలో పునరుద్దరించి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బావన దుర్యోధన, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య పాల్గొన్నారు.

# శ్రేయకు కళాశ్రీ జ్యోతి అవార్డు

పాతపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



పాతపట్నం హౌసింగ్ బోర్డ్‌కు చెందిన కుమారి శ్రేయమిశ్రాకు కళాశ్రీ అవార్డు ను కల్చరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వారు అందజేశారు. భువనేశ్వర్‌లోని రవీంద్ర మండపంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ సంగీత నృత్య సంబరాల కార్యక్రమంలో శ్రేయ ప్రదర్శించిన ప్లేట్‌డ్యాన్స్‌కు అభినందిస్తూ కళాశ్రీ జ్యోతి అవార్డుతో పాటు పతకాన్ని అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ ఉపేంద్ర నాయక్ శర్మ మాట్లాడుతూ ఉషోదయ కూచిపూడి కళానికేతన్ నృత్య శిక్షకులు అర్చన ఉషశ్రీని అభినందించారు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు శాస్త్రీయ నృత్య సంగీతానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి నృత్య కళాకారులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థిపై దాడి చేసి హత్యచేసిన వైసీపీ కార్యకర్తల తీరుకు ఖండన

పాతపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం బాపట్లలో టెన్త్ విద్యార్థిపై పెట్రోల్ పోసి దాడి చేసి హత్య చేసిన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యకర్తలు తీరును ఖండిస్తూ జరిగిన సంఘటనపై పాతపట్నం బస్టాండ్ కూడలిలో నిరసన తెలియజేయడం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్ పాల్గొంటారు. మండల కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ కమిటీలోఉన్న సభుయలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, బూత్ ఇన్ చార్జ్‌లు, ఏజెంట్లు, తెలుగు యువత సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు సైలాడ సతీష్ కోరారు.

# నాణ్యతలేని కల్వర్టు పనులు



ఆముదాలవలస, జూన్ 18, ప్రభాతవార్త

కాంక్రీట్ పని చేస్తే పది కాలాల పాటు మన్నిక ఉండాలి అంటారు. ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం కాంక్రీట్ పనులు చేస్తే బిల్లులు కోసమే తప్ప ప్రజల కోసం కాదని స్పష్టంగా కనిపిస్తోంది. ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం ఏబీ రోడ్డుపై జరుగుతున్న విస్తరణ పనుల్లో నాణ్యత కొరవడిందని చెప్పవచ్చును. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ చేపడుతున్న పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిమెంట్ పనుల్లో నాణ్యత కొరవడుతుంది. రెండు నియోజకవర్గాలకు ప్రధానంగా ఉండే ఈ రహదారి పనులు నాణ్యత లేకుండా జరిగితే భవిష్యత్తులో ప్రయాణీకులు, వాహనదారులకు కష్టాలు తప్పవు. మరోవైపు నాణ్యత లేని కల్వర్టు పనులు చేయడం వలన రైతులకు ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. పది కిలోమీటర్ల పరిధి విస్తరణ పనుల్లో భాగంగా 8 కల్వర్టు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ కల్వర్టు పనులు నాణ్యతా ప్రమాణాలు లేకుండా మట్టి, ఇసుకతో చేపడుతున్నారు. కాంక్రీట్ పనుల్లో వాడాల్సిన చిప్స్ కాకుండా పెద్దపెద్ద రాళ్లు వాడి కల్వర్టు నిర్మాణాలు చేస్తున్నారు. కల్వర్టు పనులు చేసే సమయంలో సంబంధిత ఆర్అండ్‌బి శాఖకు చెందిన అధికారి పర్యవేక్షలో జరగాలి. ఈ పనులు వద్ద ఒక్క ఇంజనీర్ కూడా లేకపోవడంతో కూలీలే ఇంజనీర్లుగా మారి పనులు జరిపిస్తున్నారు. రోడ్డు పనులు ప్రక్రియలో మొదటిగా జరిగే కల్వర్టు పనులే నాణ్యత లేక పర్యవేక్షణ లేకుండా చేపడితే రోడ్డు నిర్మాణాలు ఎలా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చును. నాణ్యత లేని కల్వర్టులు వలన భవిష్యత్తులో సాగునీటికి ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై ఆర్అండ్‌బి డీఈఈ విచారణ కోరగా స్పందించలేదు.

# విశాఖ వేర్‌హౌసింగ్ లావాదేవీల నివేదిక విడుదల

సరుబుజ్జిలి, జూన్ 18, ప్రభాతవార్త

నైట్ ఫ్రాంక్ ఇండియా, అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ వారి తాజా నివేదిక ఇండియా వేర్ హౌసింగ్ మార్కెట్ రిపోర్ట్ 2023లో విశాఖపట్నం ఆర్థిక సంవత్సరం 2023లో 1.22 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగుల లావాదేవీలను నమోదు చేసిందని పేర్కొంది.ఇది ఆర్థిక సంవత్సరం 2022లో నమోదైన 0.34మిలియన్ చదరపు అడుగులతో పోలిస్తే 265 శాతం వైఓవై వృద్ధి చెందింది. భారతదేశ ద్వితీయ మార్కెట్‌లో ఇదే అద్యధిక వార్షిక వృద్ధి. విశాఖపట్నంలో డ్రెడ్జింగ్, షిప్ బిల్డింగ్, థర్మల్ ఎనర్జీ, ఆయిల్, పెట్రోలియం స్టీల్ ఫ్యాబ్రికేషన్ వంటి భారీ పరిశ్రమలు గణనీయంగా ఉన్నాయి.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ పరామర్శ



బూర్జ, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని కేకే రాజపురం గ్రామానికి చెందిన విశ్రాంత విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కొరికాన లక్ష్మీనారాయణనాయుడు మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు ఆదివారం పరామర్శించారు. తెర వెనుక ఉంటూ అందరికీ మంచి రాజకీయ సలహాలు అందించేవారని, మృతుని జీవిత చరిత్ర గురించి చర్చించారు. ఆయనతో పాటు తెలుగుదేశంపార్టీ నాయకులు ఉన్నారు.

# ఎసెన్షియల్ ఎక్స్‌ప్రెషన్ ఇన్ ఇంగ్లీష్ పుస్తకావిష్కరణ




పాతపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

పాతపట్నం మండలం పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కొల్లి లక్ష్మీనారాయణ మాస్టార్ ఎసెన్షియల్ ఎక్స్ ప్రెషన్ ఇన్ ఇంగ్లీష్ అనే స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పాతపట్నంలోని కెఎస్ఎం ప్లాజాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గం నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎసెన్షియల్ ఎక్స్‌ప్రెషన్ ఇన్ ఇంగ్లీష్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ ప్రతి ఒక్కరు నేర్చుకోవడం అవసరమని అన్నారు. నా మిత్రుడు సులభతరంగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఈ పుస్తకం రచించారని తెలిపారు. మోడల్ డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండల చక్రపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి.ఎన్.దాసునాయుడు, ప్రధానోపాధ్యాయులు బి.శ్రీధర్, ఎన్.కుమారస్వామి,అడ్వకేట్ అంకడాల వేణుగోపాల్, బంధన శ్రీనివాసరావు, ఆంగ్లోపాధ్యాయులు మామిడి శ్రీధర్, ఎ.మధుబాబు, తలగాపు ధనుంజయరావు, బి.వెంకటరమణ, కె.కాంతిరాజు, ఎస్.రామారావు, ఎ.రమేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే అశోక్

కంచిలి, జూన్ 18, ప్రభాతవార్త

కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో ఎన్నో రోజులుగా నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలియజేయడంతో శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావుకు చెప్పి వెంటనే వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. బిపి కాలనీలో నీరు లేకపోవడం వలన నీటి కోసం ప్రజలు స్థానిక అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో బల్యాపుట్టుగ కాలనీలో స్థానికంగా నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు వూనా రవికుమార్ ఎమ్మెల్యే దృష్టిలో పెట్టారు. ఆయన స్పందించి మంచినీటిని పంపిణీ చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, సర్పంచ్ ప్రతినిధి లండ లోకనాథం, మురళీమోహన్‌పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25

# మత్స్యకారులకు చేయూతనిస్తున్నాం ..

## రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం, జూన్ 18, ప్రభాతవార్త

మత్స్యకారులకు చేయూతనిచ్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఇందుకు ఉదాహరణే మూలపేట పోర్టు పనులు కానీ, బుడగట్లపాలెం హార్బర్ పనులు కాని నిలుస్తాయని రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన కుందువానిపేట మత్స్యకారులు వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయ్యింది. అనేక ప్రభుత్వాలు మారాయి. 200 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న జిల్లాలో ఒక్కరూ కూడా పోర్టు కానీ, హార్బర్ కానీ ఏర్పాటు చేయలేదు. దీంతో హార్బర్స్ ఉన్న రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు మన జిల్లా మత్స్యకారులు. మొన్న వలసలకు వెళ్లి చిక్కుకున్న వారికి సిఎం జగన్ బస్‌లు ఏర్పాటు చేసి గౌరవంగా తీసుకొచ్చిన సందర్భం ఉంది. మూలపేట పోర్టు పూర్తయితే ప్రపంచంతో మనకి కనెక్టివిటీ ఏర్పడుతుంది. బుడగట్లపాలెం హార్బర్ పనులు కూడా పూర్తి అవుతుంది. వలసలు తగ్గుతాయి. మనమే వేరే వాళ్లకు ఉపాధి కల్పించవచ్చు. కేవలం వేట మీద ఆధారపడి జీవించే కుటుంబాల్లోనేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వెలుగులు నింపుతుంది. సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూత అందిస్తుంది.విపక్ష నేత చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పసుపు కుంకుమ అంటూ మోసం చేస్తే జగన్ సీఎం అవ్వగానే సంక్షేమంతో అండగా ఉన్నారు. మాకు ఓటు వేయకపోయిన సరే ఇళ్లు ఇవ్వాలి అని అందరికీ పట్టాలు ఇచ్చాము. గౌరవంగా పథకాలు మీరు ఈరోజు అందుకుంటున్నారు. టీడీపీ మాదిరిగా జన్మభూమి కమిటీ సభ్యులకు బ్రతిమలాడే పరిస్థితి లేదు. గౌరవంగా పథకాలు అమలు జరుగుతున్నాయి. మీజీవన ప్రమాణాలు పెరుగుతున్నాయి. అందుకు కారణం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని గుర్తించాలని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటిసి రుప్ప దివ్య, సర్పంచ్ సూరాడ సూర్యం, ఎంపీటీసీ నక్కశంకర్, కోనాడ నరసింహులు, గంగల్ల ముసలయ్య, బర్రినూకరాజు, బర్రి లక్ష్మణరావు, సన్యాసిరావు, భూలోకరావు, బర్రి రాములు, లక్ష్మ్య చిన్న తాతారావు, గంగళ్ల సూర ్యనారాయణ, చొడుపిల్లి శివంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా అన్నా క్యాంటీన్ ద్వారా భోజనాలు అందజేత



కోటబొమ్మాళి, జూన్ 18, ప్రభాతవార్త

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకులు కిష్టప్పపేట సర్పంచ్ గుండు శంకర్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు అవసరమైన సామాగ్రిలో భాగంగా 12వేల రూపాయలు శంకర్ అందజేశారు. ఈ మొత్తంతో పేదలకు ఆదివారం భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు భోజనం అందివ్వడం సంతోషకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ మట్ట లక్ష్మణరావు, ముద్ద రామదాసు, శిమ్మ నారాయణరావు తదితరులు ఉన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి




కోటబొమ్మాళి, జూన్ 18, ప్రభాతవార్త

ప్రజలు ఉచిత నేత్ర వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ కోరారు. మండలం నిమ్మాడ గ్రామంలో శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత నేత్ర వైద ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా వైద్యసేవలు అందివ్వడానికి ముందుకొచ్చిన శంకర్ ఫౌండేషన్‌వైద్య సిబ్బందికి ఆయన అభినందించారు. పలువురికి కంటి వైద్యపరీక్షలు వైద్యులు నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి

కోటబొమ్మాళి, జూన్ 18, ప్రభాతవార్త



మండలం జాతీయ రహదారిపైన సుబ్బారావుపేట గ్రామం వద్ద ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీకొని భార్యభర్తలు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నరసన్నపేట మండలం బాడాం గ్రామానికి చెందిన బమ్మిడి త్రిమూర్తులు (42), నాగమణి (40) శనివారం సుబ్బారావుపేట గ్రామంలో తన బంధువుల గృహంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఆదివారం తన స్వగ్రామం వెళ్లేందుకు సుబ్బారావుపేట జంక్షన్ వద్ద నిలిచి ఉండగా గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీకొనడంతో భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య నాగమణిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. వీరికి ముగ్గురు కుమారులు. కుమారుడు మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరి స్వగ్రామంతోపాటు సుబ్బారావుపేట గ్రామంలోను విషాదఛాయలు అలముకున్నాయి.

19-06Pg10exHMNWJQEBPR:Layout 1 6/19/23 12:21 AM Page 1



## ఇండోనేసియా ఓపెన్ విజేత

# సాత్విక్ చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్2023లో భారత పురుషుల బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు రికార్డుసృష్టించారు. గడచిన రెండేల్లుగ ఆసూపర్ ఫామ్‌లో ఉన్న ఈ జంట మరోప్రతిష్టాత్మక టైటిల్‌ను సొంతంచేసుకున్నారు. ఇండోనేసియా ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్ 1000లో డబుల్స్ విభాగంలో ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ టైటిల్ గెలవడంతో కొత్తచరిత్ర సృష్టించారు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఈభారత ద్వయం 21-17, 21-18తో ప్రపంచ ఛాంపియన్స్ మలేసియా జోడీ ఆరోన్ చియా, వూయ్‌ఇక్‌సోహ్‌పై వరుసెట్లలో గెలిచి టైటిల్ సొంతంచేసుకున్నారు. ఆడింది రెండు మ్యాచ్‌లే అయినా గెలుపు కోసం రెండు జట్లు కూడా తీవ్రంగాపోటీపడ్డాయి. పోటీపడి మరీ పాయింట్లు సాధించారు. కీలక సమయాల్లో స్మాష్ షాట్లు, డ్రాప్‌షాట్లతో పాటు సమర్ధవంతమైన డిఫెన్స్‌ను ప్రదర్శించిన భారత జోడీ వరుసగేమ్‌లలో విజయం అందుకుంది. ఇండోనేసియా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో భారత్‌కు ఇది తొలి టైటిల్.సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ద్వయం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం నెగ్గిన నెలరోజుల తర్వాత ఇండోనేసియా ఓపెన్ టైటిల్‌ను కూడా చేజిక్కించుకోవడం విశేషం.

కాగా సాత్విక్‌చిరాగ్‌జోడీ, క్వార్టర్‌ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌జోడీ, టాప్‌సీడ్ ఫజర్ ఆల్ఫీఇయాన్ మహ్మద్‌రియాన్ ఆర్డియాంతో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సీజన్‌లో సాత్విక్‌చిరాగ్‌జోడీ స్విస్ ఓపెన్, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి స్వర్ణపతకాలు సాధించగా మలేసియా ఓపెన్‌లో సెమీఫైనల్‌వరకూ చేరారు. గత ఏడాదిజరిగిన బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌గేమ్స్‌లో స్వర్ణం కూడా సాధించింది. థామస్‌కప్ స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకాలను చిరాగ్‌శెట్టి,సాత్విక్‌సాయిరాజ్‌లు సాధించారు. అలాగే సూపర్ 300 సయ్యద్‌మోడీ, సూపర్500 థాయిలాండ్ ఇండియా ఓపెన్, సూపర్ 750 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లుసాధించారు. ప్రస్తుతంపురుషుల డబుల్స్ విభాగంలో ఇద్దరూ అద్భుతఫామ్‌లోఉన్నారు. ఈసారి జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణమే లక్ష్యంగా కొనసాగుతున్నారు.

## కంగారూలకు కంగారు పుట్టించిన ఇంగ్లిష్ టీమ్

### మూడోరోజు ఆటముగిసే సమయానికి ఏడు పరుగులు ఆధిక్యం

**ఎడ్జ్‌బాస్టన్(లండన్):** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టుదే ఇప్పటివరకూ పైచేయిగా ఉంది. ఆస్ట్రేలియా లోయర్ ఆర్డర్ విఫలం కావడంతో ఇంగ్లండ్‌కు ఏడుపరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు ఐదు వికెట్ల నష్టానికి 311 పరుగులతో మూడోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 386 పరుగులకు ఆలౌట్ అయింది. షార్ట్‌బాల్ వ్యూహంతో కంగారూలకు ఇంగ్లీష్‌జట్టు కంగారుపుట్టించింది. ఆండర్సన్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. 52 పరుగులతో ఉన్న కేరో మరో 14 పరుగులు జోడించి 66 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఎదురుదాడితో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశాలు కనిపించాయి. అయితే ఈపరిస్థితుల్లో రాబిన్‌సన్ బౌలింగ్‌లో చెత్తషాట్ ఆడిన ఉస్మాన్‌ఖవాజా 144పరుగులుచేసి వెనుదిరిగాడు. 372 పరుగులవద్ద ఖవాజా ఔట్‌కాగానే మరో 14 పరుగులకే ఆసీస్ ఇన్నింగ్స్‌ముగిసింది. అయితే ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 62 బంతుల్లో 38 పరుగులుచేసిరాణించాడు. కమిన్స్ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లుకూడా ఉనానయి. మూడు సిక్సర్లు బాదడంద్వారా 1930నాటి ఓ రికార్డును సమంచేసాడు. యాషెస్ సిరీస్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మాజీ ఇంగ్లండ్‌కెప్టెన్ పెర్సీ చాంప్‌మన్ రికార్డును కమిన్స్ సమంచేసాడు. 1930లో లార్డ్స్‌లోజరిగిన టెస్టులో ఛాంప్‌మన్ మూడు సిక్సర్లు కొట్టాడు. ఆ రికార్డును కమ్మిన్స్ ఇపుడు సమంచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో అతిథ్య ఇంగ్లండ్‌కు ఏడుపరుగులు ఆధిక్యం లభించడంతోప్రస్తుతానికి మ్యాచ్ గెలిచేందుకు ఇరుజట్లకు సమాన అవకాశాలున్నాయి. ఆటకు మరో రెండున్నరోజులు మిగిలే ఉండటంతో తొలి ఇన్నింగ్స్ తరహాలోనే ఇప్పుడు కూడా ఇంగ్లీష్ బ్యాటర్లు దూకుడుగా ఆడతారా అనేది ఆసక్తిగా ఉంది.



## కింగ్ కోహ్లీ రూ.1000 కోట్లకు అధిపతి

**ముంబయి:** రన్‌మెషీన్, కింగ్‌కోహ్లీ ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న క్రికెటర్. ఆటోలోనే కాదు సంపాదనలో కూడా ఆతడికి ఆతడే సాటి. ఇన్‌స్టాలోనే ఆతడికి 252 మిలియన్లకుపైగా ఫాలోవర్లుఉన్నారు. ఇక ఈ ఆటగాడి నికర ఆస్తులు వెయ్యికోట్లపైనే ఉంటాయి. స్టాక్‌గ్రో అనే కంపెనీ గణాంకాలప్రకారం ఆతడి నికర ఆస్తులవిలువ 1050 కోట్లు అని తెలిపింది. అంతర్జాతీయ క్రికెటర్ల ఆదాయం పరంగాచూసుకున్నా ఇదే ఎక్కువ. కోహ్లీకి టీమిండియా ఎప్లస్ కాంట్రాక్టు ద్వారా బిసిసిఐనుంచి రూ.ఏడు కోట్లువ స్తాయి. ప్రతి టెస్టుకు రూ.15 లక్షలు,వన్డేకు రూ.ఆరులక్షలు, టి20 మ్యాచ్‌కు రూ.3 లక్షలుచొప్పున అందుతాయి. ఇక ఐపిఎల్ ద్వారా ఆర్సీబీ జట్టుకు ఆడటంద్వారా ఆతడు ఏడాదికి రూ.15 కోట్లు ఆర్జిస్తాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.